




www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

# నవభూమి

ANUKSHANAM

NAVABHOOMI TELUGU DAILY

నవతరం తెలుగు దినపత్రిక

Published from Hyderabad and Vijayawada

ఎడిటర్ : అజీద్

హైదరాబాద్ | 21 సోమవారం | జులై 2025 | పేజీలు 12 | వెల: రూ.6 | సంపుటి:2 సంచిక: 306

Navabhoomi daily fallows..

Circulated at: Hyderabad, Rangareddy, Adilabad, Karimnagar,Warangal,Khammam, Nalgonda, Mahabubnagar,Medak, Nizamabad, Krishna,Guntur,Easrt Godavari, West Godavari,Prakasam, Nellore,Srikakulam,Vizianagaram,Visakhapatanam,Kurnool,Chittoor,Kadapa,and Anantapur







## లాల్ దర్వాజా బోనాల సంబురం

- లాల్ దర్వాజాలో 117 ఏళ్ల బోనాల ఉత్సవానికి ఘన చరిత్ర
- అమ్మవారి దర్శనార్థం భక్తుల తాకిడి
- సంప్రదాయబద్ధంగా తలపై బోనంతో మహిళలు
- ఆలయం పరిసరాలు వైభవంగా అలంకరణ
- పోతురాజులు, డప్పు కళలతో వీధుల సందడి
- రాజకీయ, సినీ ప్రముఖుల మొక్కుబడులు
- ప్లేగు నుంచి మొదలైన చారిత్రక ఉత్సవం
- భద్రతకు పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు
- అన్నదానం, సేవా కార్యక్రమాల నిర్వహణ
- హైదరాబాద్ అంతటా పండుగ వాతావరణం

2




హైదరాబాద్-నవభూమి బ్యూరో

ఆషాఢ మాసం ముగింపు దశకు చేరుతుండటంతో భాగ్యనగరంలో బోనాల ఉత్సవాలు అంబరాన్నంటుతున్నాయి. ముఖ్యంగా 117 ఏళ్ల చరిత్ర కలిగిన లాల్‌దర్వాజా మహాకాళమ్మవారి ఆలయంలో ఆదివారం ఉదయం బోనాల వేడుకలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. తెల్లవారుజాము నుంచే అమ్మవారి దర్శనార్థం భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. మహిళలు సంప్రదాయ దుస్తుల్లో, తలపై బోనంతో ఆలయానికి చేరుకుంటూ భక్తిపారవశ్యంలో నిమగ్నమయ్యారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు. అమ్మవారి బోనాల కోసం

## విజయవాడ అతలాకుతలం

- బంగాళాఖాతంలో అల్పపీడనం
- ఏపీలో 3 రోజులపాటు భారీవర్షాల సూచన
- విజయవాడలో ఎడతెరిపిలేని వర్షాలు, నగరం జలమయం
- ఎన్టీఆర్ జిల్లాకు ఐఎండీ ఎల్లో అలర్ట్ జారీ
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక
- పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షపాతం
- లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు ఇళ్లలోకి చేరిన ఘటనలు
- విద్యుత్ స్తంభనతో కొన్ని ప్రాంతాల్లో ఇబ్బందులు
- విపత్తు నిర్వహణ విభాగం భద్రతా మార్గదర్శకాలు జారీ

2



అమరావతి-నవభూమి ప్రతినిధి

బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తన ప్రభావం వల్ల ఏపీలో భారీ వర్షాలు కురుస్తోన్నాయి. ఉత్తరాంధ్ర సహా, ఏపీ దక్షిణ తీర ప్రాంత జిల్లాలు, రాయలసీమలో అక్కడక్కడ పిడుగులతో కూడిన వర్షపాతం నమోదవుతోంది. ఇదే పరిస్థితి మరో మూడు రోజుల పాటు కొనసాగే అవకాశాలు ఉన్నాయి. బంగాళాఖాతం ఉత్తర ప్రాంతానికి అనుకుని ఉపరితల ఆవర్తనం ఏర్పడింది. ఇది బలపడి అల్పపీడనంగా మారే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం అంచనా వేసింది. దీని ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు పడుతున్నాయి. చెప్పుకోదగ్గ స్థాయిలో వర్షపాతం నమోదవుతోంది. "తెలంగాణాలో నాలుగురోజులు దంచికొట్టనున్న వానలు, హైదరాబాద్ కు భారీవర్షాల హెచ్చరిక!" ఉత్తరాంధ్రలోని శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, అంబేద్కర్ కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, కర్నూలు, తిరుపతి, అన్నమయ్య రాయచోటి జిల్లాల్లో అక్కడక్కడ ఓ మోస్తారు వర్షాలు కురిశాయి. తాజాగా విజయవాడలో అతి భారీ వర్షాలు పడుతున్నాయి. రాత్రంతా ఎడతెరిపి లేని వర్షం కురిసింది. ఫలితంగా లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. పలు చోట్ల ఇళ్లల్లోకి వర్షపునీరు ప్రవేశించింది. కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా స్తంభించిపోయింది. బలమైన ఈదురుగాలులు వీచాయి. నేడు కూడా విజయవాడలో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం అంచనా వేసింది. జిల్లా వ్యాప్తంగా దాదాపుగా అన్ని ప్రాంతాల్లోనూ ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురవొచ్చని, పిడుగులతో కూడిన భారీ వర్షం నమోదవుతుందని పేర్కొంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని ఎన్టీఆర్ జిల్లాకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది ఐఎండీ.

## త్వరలో యాదగిరి ఆధ్యాత్మిక మాసపత్రిక, టీవీ చానల్



- ఇకపై సత్యనారాయణస్వామి వ్రత పూజ టికెట్ ధర1000
- శ్రీవాణి ట్రస్ట్ తరహాలో 5 వేలతో గరుడ టికెట్లు: ఈవో

2

## ఎమ్మెల్సీ విజయశాంతి సంచలన వ్యాఖ్యలు



- బోరబండ బోనాల్లో పాల్గొన్న విజయశాంతి
- ఆలయ కమిటీ ఘనంగా సత్కరించింది
- దుష్టశక్తులు లోపలికి రానివ్వకూడదు
- తెలంగాణను దోచే ప్రయత్నాలు కొనసాగుతున్నాయి
- కాంగ్రెస్ ప్రజల పార్టీ అని వ్యాఖ్య

2

## లిక్కర్ ఛార్జ్‌షీట్‌లో జగన్ పేరు



- ఏపీ రాజకీయాల్లో లిక్కర్ కేసు దుమారం
- సిట్ ఛార్జ్‌షీట్‌లో జగన్ పేరు ప్రస్తావన
- కోర్టులో దాఖలైన ప్రాథమిక నివేదిక
- మిథున్ రెడ్డి అరెస్ట్ ..కీలక మలుపు
- సిట్ చెబుతోందే.. ఇంకా చాలామంది మిగిలేరు
- లిక్కర్ స్కాంలో 268 మంది వాంగ్మూలాలు
- ఎఫ్ఎస్ఎల్ నివేదికలతో కూడిన కీలక ఆధారాలు
- పాలసీ రూపకల్పన నుంచే కుట్ర ప్రారంభమైందా?
- ఆదాన్ డిస్టిలరీ, రూ.1200 కోట్ల ఆర్డర్ల గుట్టురట్టు


2

అమరావతి-నవభూమి ప్రతినిధి

ఏపీ రాజకీయాల్లో కీలక మలుపు. సంచలనంగా మారిన లిక్కర్ ఛార్జ్ షీట్ లో సిట్ పలు మార్లు మాజీ సీఎం జగన్ పేరు ప్రస్తావన చేసింది. కోర్టుకు సమర్పించిన ప్రాథమిక ఛార్జ్ షీట్ లో వైసీపీ హాయంలో మద్యం పాలసీ పైన తీసుకున్న నిర్ణయాల నుంచి ఎఫ్ఎస్ఎల్ నివేదికల వరకు పూర్తి సమాచారం పొందుపర్చింది. 268 మంది వాంగ్మూలాలు.. నిందితుల స్టేట్ మెంట్లను అందులో వివరించింది. కాగా, ఇదే కేసులో మిథున్ రెడ్డిని అరెస్ట్

## కుబేరా సినిమా తరహాలో ఏపీలో భారీ స్కాం

- నెల్లూరులో ఘరానా మోసం
- దళిత, గిరిజనుల పేర్లతో రుణాల మాయాజాలం
- యాక్సిస్ బ్యాంక్ శాఖలలోనే భారీ స్కాం
- రూ.15 నుంచి రూ.20 కోట్ల దాకా మోసాల అంచనా
- సాఫ్ట్‌వేర్ ఉద్యోగులుగా చూపి రుణాలు పొందడం
- పేదల పేర్లకు బ్యాంక్ నోటీసులు - బయటపడ్డ స్కాం
- వాసుదేవనాయుడు మాఫియాలో కీలకపాత్ర
- జర్నలిస్టు యూనియన్ పేరుతో గతంలోనూ వసూళ్లు




నెల్లూరు-నవభూమి ప్రతినిధి

బిక్షగాళ్లని విదేశాలకు తీసుకెళ్లి పెద్ద పెద్ద కంపెనీల యజామానులుగా మార్చేసి, వారి అకౌంట్ల ద్వారా లక్షల కోట్ల రూపాయలని బదిలీ చేయడం.. ఇది కుబేర సినిమాస్టోరీ ఇప్పుడు ఈ ప్రస్తావన ఎందుకు వచ్చిందంటే నెల్లూరు జిల్లాలో కూడా అటు ఇటుగా ఇలాంటి ఘరానా మోసమే జరిగింది. నెల్లూరు జిల్లాలోభారీ కుంభకోణం వెలుగు చూసింది. నెల్లూరు, ముత్తుకూరు యాక్సిక్ బ్యాంకు బ్రాంచీల్లో నిరుపేద దళితులు, గిరిజనుల పేర్లతో రుణాలు తీసుకోని ఘరానా మోసానికి పాల్పడ్డారు కొంతమంది మోసగాళ్లు. కుబేరా సినిమా తరహాలో రూ.15కోట్ల నుంచి రూ.20కోట్ల మేర టోకరా వేశారు. తమిళనాడు, ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లోనూ ఇటీవల ఈ కుంభకోణాలు వెలుగులోకి వచ్చాయి. నిరుపేదలని సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా చూపి రుణాలు తీసుకుంది ఈ మాఫియా.రుణాలు చెల్లించాల్సిందిగా బ్యాంకుల నుంచి పేదలకి నోటీసులు రావడంతో ఈ భాగోతం బయటపడింది. ఈ మాఫియాలో జాలే వాసుదేవ నాయుడు, అల్లాభక్షు, శివ, వెంకట్ కీలకంగా వ్యవహారించారు. ఈ మాఫియా కాజేసిన సొమ్ముతో సినిమాలు చిత్రీకరించారు. గతంలోనూ జర్నలిస్టు యూనియన్ పేరుతోనూ భారీ మొత్తాలు వసూలు చేశాడు జాలే వాసుదేవనాయుడు. ఏడు నెలల క్రితం నెల్లూరు పోలీసులకి ఫిర్యాదులు చేసి గోప్యంగా ఉంచారు బ్యాంకు అధికారులు. 2021 నుంచి 2024 మధ్య భారీ ఎత్తున మోసాలు జరిగినట్లు తెలుస్తోంది. సీబీఐతో విచారణ జరిపించాలని గిరిజన సంఘాల నేతల డిమాండ్ చేస్తున్నారు.

## 20 ఏళ్లుగా కోమాలో ఉన్న సౌదీ 'స్లీపింగ్ ప్రిన్స్' మృతి

2

## రాహుల్ సిప్లిగంజ్‌కు భారీ నజరానా

- బోనాల సందర్భంగా రాహుల్‌కు రూ. కోటి నజరానా
- సీఎం రేవంత్ చేతుల మీదుగా చెక్కు అందజేత
- యువతకు ఆదర్శంగా రాహుల్ సిప్లిగంజ్
- గద్దర్ అవార్డుల వేదికపై రాహుల్ ప్రస్తావన
- ఉపముఖ్యమంత్రి భట్టి సూచనపై ప్రత్యేక పురస్కారం
- 'నాటు నాటు' పాటతో ఆస్కార్ గెలిచిన గౌరవం


2



## అంబటి రాంబాబుకు పోలీసుల నోటీసులు

- అంబటికి నోటీసులు ఇచ్చిన సత్తెనపల్లి గ్రామీణ పోలీసులు
- జగన్ రెంటపాళ్ల పర్యటన సమయంలో నిబంధనలు ఉల్లంఘించారని అంబటిపై కేసు
- విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొన్న పోలీసులు

2



## సీఎం రేవంత్ రెడ్డితో హీరో దుల్కర్ సల్మాన్ భేటీ

తోడుగా దసరా, సీతారామం నిర్మాతలు



హైదరాబాద్-నవభూమి బ్యూరో

మలయాళ నటుడు దుల్కర్ సల్మాన్ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి దుల్కర్‌ను శాలువాతో సత్కరించారు. సినీ నిర్మాతలు స్వప్న దత్, చెరుకూరి సుధాకర్ కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ భేటీకి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది.తెలుగులో విపరీతమైన ఫాలోయింగ్ ఏర్పరచుకున్న మలయాళ హీరోల దుల్కర్ సల్మాన్. బ్యాక్ టూ బ్యాక్ బ్లాక్ బస్టర్ హిట్లు కొడుతూ టాలీవుడ్ స్టార్ హీరోల రేంజ్ లో మార్కెట్ క్రియేట్ చేసుకున్నారు. ప్రస్తుతం పలు తెలుగు చిత్రాల్లో నటిస్తున్న ఈ టాలెంటెడ్ హీరో, కేరళలో కంటే హైదరాబాద్ లోనే ఎక్కువగా కనిపిస్తున్నారు. తాజాగా ఆయన తెలంగాణ సీఎంతో భేటీ అవ్వడం ప్రాధాన్యం సంతరించుకుంది.ఆదివారం ఉదయం ముఖ్యమంత్రి

## తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తే ఉద్యోగుల జీతం కట్: రేవంత్



- కుటుంబ విలువల పరిరక్షణే లక్ష్యం
- వృద్ధుల హక్కులకు బలమైన మద్దతు
- ప్రజల నుండి ఉత్కంఠభరిత స్పందన
- జీతం నుంచి నేరుగా తల్లిదండ్రుల ఖాతాలోకి
- చట్టబద్ధ అమలుకు కొత్త నిబంధనలు సిద్ధం
- ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా మారే నిర్ణయం

2

హైదరాబాద్-నవభూమి బ్యూరో

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి తన విలక్షణమైన శైలితో వార్తల్లో నిలిచారు. ఈసారి ఆయన తీసుకున్న నిర్ణయం కేవలం సామాజికంగా స్ఫూర్తిదాయకంగా ఉండటమే కాకుండా ఎంతోమంది హృదయాలను హత్తుకుంది. తమ తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రకటించిన సీఎం, వారి జీతాల్లో కోత విధించేందుకు సంసిద్ధులయ్యారు. -నిర్ణయం వెనుక ఉద్దేశ్యం "తల్లిదండ్రులను పట్టించుకోని పిల్లలు ఎంతటి ఉన్నత స్థాయిలో ఉన్నా, అది క్షమించరాని తప్పు," అని రేవంత్ రెడ్డి గారు స్పష్టం చేశారు. కుటుంబ విలువలను, సామాజిక నైతికతను పరిరక్షించడంలో ప్రభుత్వమే ముందుండి నడవాలని ఆయన బలంగా విశ్వసిస్తున్నారు. ఈ దిశగా తెలంగాణ ప్రభుత్వం ఒక కీలకమైన, చరిత్రాత్మకమైన నిర్ణయం

## రాజమండ్రి సెంట్రల్ జైలుకు మిథున్

రిమాండ్ రిపోర్టులో కీలక అంశాలు..!!




అమరావతి-నవభూమి ప్రతినిధి

లిక్కర్ కేసులో అరెస్ట్ అయిన వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి ఏసీబీ కోర్టు రిమాండ్ విధించింది. వచ్చే నెల 1వ తేదీ వరకు రిమాండ్ కు ఆదేశిం చింది. మిథున్ ను రాజమండ్రి జైలుకు తరలించారు. లిక్కర్ కేసులో ఏ-4 గా ఉన్న మిథున్ ను విచారించిన సెట్ నోటీసులు ఇచ్చి అరెస్ట్ చేసింది. ఈ రోజు వైద్య పరీక్షల తరువాత కోర్టులో ప్రవేశ పెట్టారు. మిథున్ ఆరోగ్య పరిస్థితుల గురించి ఆయన తరపు న్యాయవాదులు వివరించారు. వై కేటగిరీ భద్రత ఉన్న మిథున్ ప్రత్యేక బ్యారెక్ ఇవ్వాలని కోరారు. కాగా, మిథున్ రిమాండ్ రిపోర్టులో సెట్ కీలక అంశాలను ప్రస్తావించింది. రిమాండ్ - ఆధారాలు లిక్కర్ కేసులో

2

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
2
హైదరాబాద్
సోమవారం
21 । జులై । 2025

నవ వార్త



## కొత్తగా చేరే పార్టీ, గోషామహల్ బై పోల్ పై తేల్చేసిన రాజాసింగ్..!!



హైదరాబాద్-నవభూమి బ్యూరో:బీజేపీకి రాజీనామా చేసిన రాజాసింగ్ అడుగులు ఎటు. రాజాసింగ్ రాజీనామాను బీజేపీ ఆమోదిస్తూ నిర్ణయం తీసుకుంది. దీంతో, బీజేపీ సింబల్ పైన ఎమ్మెల్యేగా గెలిచిన రాజాసింగ్ పై అనర్హత వేటు వేయాలని కోరుతూ స్పీకర్ కు లేఖ రాసేందుకు పార్టీ నిర్ణయించినట్లు తెలుస్తోంది. కాగా, ఇదే సమయంలో రాజాసింగ్ శివసేనలో చేరుతారంటూ పెద్ద ఎత్తున ప్రచారం సాగుతోంది. వీటి పైన రాజాసింగ్ స్పష్టత ఇచ్చారు. కొత్తగా చేరే పార్టీతో పాటుగా గోషామహల్ కు ఉప ఎన్నిక అంశం పైన రాజాసింగ్ తేల్చి చెప్పారు. బీజేపీ నుంచి బయటకు వచ్చిన రాజాసింగ్ రాజకీయ భవిష్యత్ ఏంటి. గోషామహల్ బాధ్యతలను రాజాసింగ్ స్థానంలో మాధవీలత కు ఇస్తారనే ప్రచారం సాగుతోంది. ఈ సమయంలో రాజాసింగ్ స్పష్టత ఇచ్చారు. తాను ఏ పార్టీలో చేరే అంశం పైన ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. తన ఎమ్మెల్యే పదవి పైన బీజేపీ నాయకత్వానిదే తుది నిర్ణయమని తేల్చి చెప్పారు. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయమని బీజేపీ సూచిస్తే.. తాను సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేసారు. తాను చివరి శ్వాస వరకు హిందూత్వం కోసం పోరాటం చేస్తానని తేల్చి చెప్పారు. బీజేపీ అధినాయకత్వం పైన తనకు ఎలాంటి వ్యతిరేక భావం లేదని చెప్పుకొచ్చారు.ఇక, సింహవాహిని మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాల్లో రాజాసింగ్ అమ్మవారిని దర్శించు కొని మొక్కులు తీర్చుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరికీ బోనాల శుభాకాంక్ష లు తెలిపారు.వేలాదిమంది సింహవాహిని అమ్మవారి దర్శనం కోసం వస్తున్నారని చెప్పుకొచ్చారు. యావత్ భారతదేశంలో ఉండే హిందువుల అందరిపై సింహవాహిని అమ్మవారి ఆశీస్సులు ఉండా లని కోరుకున్నానని అన్నారు.

## లిక్కర్ ఛార్జ్‌షీట్‌లో జగన్ పేరు

(1వపేజీ తరువాయి)చేసారు. ఇప్పుడు జగన్ పేరు ప్రస్తావనతో నెక్స్ట్ జరిగేదేంటి. ఇప్పుడు ఈ చర్చ ఆసక్తి కరంగా మారుతోంది. జగన్ పేరు ప్రస్తావన లిక్కర్ కేసులో సిట్ తొలి ఛార్జ్ షీట్ దాఖలు చేసింది. ఈ ఛార్జ్ షీట్ లో మిథున్ రెడ్డి పేరు లేదని తెలుస్తోంది. అదే విధంగా ఇప్పటికే అరెస్ట్ అయిన ధనుంజయ్ రెడ్డి,కృష్ణమోహన్ రెడ్డి,బాలాజీ గోవిందప్ప పేర్లు కనిపించ లేదు. తదుపరి చార్జిషీట్లో చేరుస్తామని సిట్ చెబుతోంది. 20 రోజుల్లో మరో ఛార్జ్ షీట్ దాఖలు చేయనున్నారు. అయితే, ఏసీబీ కోర్టులో దాఖలు చేసిన ప్రాథమిక ఛార్జ్ షీట్ లో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పేరును పలుచోట్ల ప్రస్తావించినట్లు తెలిసింది. శని వారం అరెస్టు చేసిన వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి పేరును కూడా చార్జిషీటులో సిట్ ప్రస్తావించినట్టు సమాచారం. మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి, ఐటీ సలహాదారు కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి(ఏ-1) అప్పటి ఎక్సైజ్ అధికారులు, డిస్టిలరీల యజమానులతో కలిసి మిథున్‌రెడ్డి (ఏ-4) ఈ కుంభకోణాన్ని ఎలా నడిపించారనేది కోర్టుకు సిట్ వివరించింది. కీలక ఆధారాలు కాగా, సీఎం మాజీ కార్యదర్శి, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ధనుంజయ్ రెడ్డి, జగన్ మాజీ ఓఎస్డీ కృష్ణమోహన్ రెడ్డి, భారతి సిమెంట్స్ శాశ్వత డైరెక్టర్ గోవిందప్ప బాలాజీ సహా 22మంది పాత్రని చార్జిషీట్‌లో ఎక్కడా ప్రస్తావించలేదు. అతి త్వరలో మరో చార్జిషీట్ దాఖలు చేయబోతున్నామని, అందులో మరికొందరి నిందితుల పాత్రని ఆధారాలతో సహా చూపుతామని సిట్ వర్గాలు చెబు తున్నాయి. విచారణలో భాగంగా సేకరించిన ఆధారాల గురించి వివరించారు. లిక్కర్ పాలసీ రూపకల్పన నుంచి వసూళ్ల నెట్‌వర్క్ ఏర్పాటు, ఆదాన్ డిస్టిలరీని స్వాధీనం చేసుకుని పాలసీకి భిన్నంగా రూ.1200కోట్ల మద్యం ఆర్డర్లు పొందిన వైనం, వసూలు చేసిన మొత్తాన్ని రూటింగ్ చేసిన తీరుపై వివరంగా పేర్కొన్నట్లు తెలిసింది. ఎక్సైజ్ అధికారుల తో పాటు సాక్షులు ఇచ్చిన 268 స్టేట్‌మెంట్లు చార్జిషీట్‌తో పా టు కోర్టుకు అందజేసిన సిట్ అధికారులు, లిక్కర్ స్కామ్‌కు సంబంధించిన రూ.62.85 కోట్లు జప్తు చేసినట్లు తెలిపింది.

## 20 ఏళ్లుగా కోమాలో ఉన్న సౌదీ 'స్లీపింగ్ ప్రిన్స్' మృతి

(1వపేజీ తరువాయి)అల్ వలీద్ బిన్ ఖలీద్ మరణాన్ని ధ్రువీకరించిన ఆయన కుటుంబంసౌదీ అరేబియా 'స్లీపింగ్ ప్రిన్స్' అని పిలువబడే ప్రిన్స్ అల్ వలీద్ బిన్ ఖలీద్ బిన్ తలాల్ అల్ సౌద్ మృతిచెందారు. దాదాపు రెండు దశాబ్దాలు కోమాలో ఉన్న ఆయన 36 సంవత్సరాల వయసులో మరణించారు. అల్ వలీద్ బిన్ ఖలీద్ మరణాన్ని ఆయన కుటుంబం ధ్రువీకరించింది."అల్లాహ్ ఆజ్ఞ.. తీవ్ర విచారం, దుఃఖంతో నిండిన హృదయాలతో మేము మా ప్రియమైన కుమారుడు ప్రిన్స్ అల్-వలీద్ బిన్ ఖలీద్ బిన్ తలాల్ బిన్ అబ్దులాజీజ్ అల్ సౌద్ ఈరోజు మరణించాడని తెలియజేస్తున్నాం. అతనిని అల్లాహ్ కరుణించుగాక" అని అతని తండ్రి ప్రిన్స్ ఖలీద్ బిన్ తలాల్ బిన్ అబ్దులాజీజ్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.రియాద్‌లోని ఇమామ్ తుర్కి బిన్ అబ్దుల్లా మసీదులో అసర్ ప్రార్థన తర్వాత ఆదివారం అంత్యక్రియల ప్రార్థనలు జరగనున్నాయని కుటుంబం ప్రకటించింది. కాగా, లండన్‌లో జరిగిన ఓ కారు ప్రమాదం తరువాత ప్రిన్స్ అల్-వలీద్ బిన్ ఖలీద్ 2005లో 15 సంవత్సరాల వయసులోనే కోమాలోకి వెళ్లారు. ఆయనను రియాద్‌లోని కింగ్ అబ్దులాజీజ్ మెడికల్ సిటీలో చేర్చారు. దాదాపు 20 ఏళ్లుగా వెంటిలేటర్‌పైనే ఉన్నారు.

## అంబటి రాంబాబుకు పోలీసుల నోటీసులు

(1వపేజీ తరువాయి)వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబుకు బిగ్ షాక్ తగిలింది. సత్తెనపల్లి గ్రామీణ పోలీసులు ఆయనకు నోటీసులు జారీ చేశారు. వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ గత నెల 18న పల్నాడు జిల్లా రెంటపాళ్ల పర్యటన సమయంలో అంబటి రాంబాబు నిబంధనలు ఉల్లంఘించారన్న ఆరోపణల నేపథ్యంలో ఆయనపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ క్రమంలోనే ఈ నెల 21న విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో తెలిపారు. ఇక, గతంలో కూడా సత్తెనపల్లి పట్టణ పీఎస్‌లో అంబటిపై కేసు నమోదైన విషయం తెలిసిందే. ఇప్పుడు తాజాగా సత్తెనపల్లి గ్రామీణ పోలీస్ స్టేషన్‌లో మరో కేసు ఫైల్ అయింది. ఈ కేసులో మాజీ మంత్రి విడదల రజనీతో పాటు మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలతో సహా జిల్లా నేతలు ఉన్నారు. ఇలా మొత్తం 118 మందిపై పోలీసులు కేసులు నమోదు చేయగా.. ఇప్పటికే పలువురిని విచారించారు.

## రాజమండ్రి సెంట్రల్ జైలుకు మిథున్

(1వపేజీ తరువాయి)అరెస్ట్ అయిన మిథున్ రెడ్డికి ఏసీబీ కోర్టు రిమాండ్ విధించింది. ఆగస్టు1వ తేదీ వరకు రిమాండ్ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కేసులో మిథున్ ఏ-4గా ఉన్నారు. కాగా, మిథున్ ను రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించాలని న్యాయస్థానం ఆదేశించింది. కాసేపట్లో విజయవాడ నుంచి రాజమండ్రికి అధికారులు తరలించనున్నారు. ఇక, మిథున్ రిమాండ్ రిపోర్టు లో సెట్ పలు కీలక అంశాలను ప్రస్తావించినట్లు తెలుస్తోంది. రీజన్స్ ఫర్ అరెస్ట్ రిపోర్టు దాఖలు చేసిన సెట్.. మిథున్ కు ఈ కేసులో ప్రమేయం గురించి పూర్తి ఆధారాలు సమర్పించినట్లు సమా చారం. మనీ ట్రయల్‌తో పాటు కుట్రదారుడుగా మిథున్‌రెడ్డిని పేర్కొన్నారు. లోతైన కుట్ర మద్యం విధానం మార్పు, అమలు, ఇతర నిందితులతో కలిపి డిస్టిలరీలు, సప్లయర్ల నుంచి నగదు తీసుకున్నట్లు నిర్ధారించారు. ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ సత్యప్రసాద్‌కు ఐఏఎస్‌గా పదో న్నతి కల్పిస్తామని ఆశ చూపించి స్పెషల్ ఆఫీసర్‌గా నియమించారని సిట్ అధికారులు వివరించారు. లిక్కర్ స్కాంలో లోతైన కుట్ర దాగి ఉందని వివరించారు. ఈ కుట్ర ఛేదించేందుకు భవి ష్యత్‌లోనూ దర్యాప్తు అవసరమని స్పష్టం చేశారు. ముడుపుల ద్వారా నిందితులు, ప్రైవేట్ వ్యక్తు లు, ఉన్నతాధికారులు రాజకీయ నేతలు, గత ప్రభుత్వంలో ఉన్నవారు లబ్ధి పొందారని చెప్పుకు చ్చారు. ఇప్పటివరకు అరెస్ట్ అయిన వారితో పాటు పరారీలో ఉన్నవారిని కూడా.. అదుపులోకి తీసు కుని విచారించాల్సి ఉందని రిపోర్టులో సిట్ అధికారులు పేర్కొన్నారు. ఆదాయానికి గండి మిథున్ తన ప్రణాళికలను అమలు చేయానికి సత్యప్రసాద్‌ను ఉపయోగించారని తెలిపారు. బెవరేజెస్ కార్పొరేషన్ అధికారులతో సమావేశమై డిస్టిలరీల నుంచి ముడుపులు సేకరించి రాష్ట్ర ఆదాయానికి గండి కొట్టారని సిట్ అధికారులు వెల్లడించారు. మద్యం ముడుపులను 2024 ఎన్నికల్లో పోటీ చేసిన అప్పటి అధికార పార్టీ అభ్యర్థులకు పంపిణీ చేశారని పేర్కొన్నారు. నిందితులకు రాజకీయ పలుకుబడి ఉండటంతో.. సాక్షులను ప్రభావితం చేసే ప్రమాదం ఉందని సిట్ అధికారులు తెలిపారు. మరింత దర్యాప్తు కోసం మిథున్‌రెడ్డికి రిమాండ్ విధించాలని కోరారు.

## బంపర్ ఆఫర్.. రూ.35లకే చీర..

### క్యూ కట్టిన మహిళలు..




గద్వాల-నవభూమి: మనిషి కోరికలు విచిత్రంగా ఉంటాయి. కొనుగోలు చేయడానికి డబ్బులు ఉన్నప్పటికీ.. ఉచితంగా ఏదైనా వస్తువు లభిస్తుందంటే లేదా ఆఫర్లలో వస్తుంటే వాటి పట్ల అపరిమిత ఆసక్తి చూపుతారు. అవసరం లేకున్నా తీసుకోవడానికి ఆరాటపడతారు. ఇది మానవ సహజ స్వభావం. వ్యాపారులు ఈ మనస్తత్వాన్నే తమ వ్యాపారానికి అస్త్రంగా వాడుకుంటున్నారు. ఇటీవల హైదరాబాద్‌లోనూ.. ఇతర ప్రాంతాల్లోనూ ఇటువంటి సంఘటనలు అనేకం జరిగాయి.తాజాగా.. జోగులాంబ గద్వాల జిల్లాలో ప్రజల ఆసక్తికి అద్దం పట్టే సంఘటన జరిగింది. అక్కడి కాసం షాపింగ్ మాల్‌లో కేవలం రూ.35కే చీర ఆఫర్ ప్రకటించడంతో స్థానిక మహిళలు భారీ సంఖ్యలో పోటెత్తారు. ఉదయం షాపింగ్ మాల్ తెరవకముందే వందలాది మంది మహిళలు బారులు తీరారు. ఇంట్లో పనులను కూడా పక్కనపెట్టి మరీ, షాపింగ్ మాల్ దగ్గర క్యూలైన్‌లో నిలబడ్డారు. షాపు తెరవకముందే ఇంతమంది మహిళలు గుమిగూడటం చూసి ఆ మార్గంలో వెళ్లేవారు ఆశ్చర్యపోయారు. గతంలో హైదరాబాద్‌లో కూడా కిరాణా షాపుల ప్రారంభోత్సవాల్లో ఉచితంగా కూరగాయలు పంపిణీ చేయగా, వాటి కోసం జనం ఎగబడటం గమనార్హం. ఇలాంటి సంఘటనలు తరచుగా జరుగుతుంటాయి.

వ్యాపారులు ఆఫర్లను ప్రకటించడానికి అనేక కారణాలు ఉన్నాయి. ప్రధానంగా.. ఇది వినియోగదారులను ఆకర్షించడానికి ఒక ప్రభావవంతమైన మార్గం. తక్కువ ధరకు వస్తువులు లభిస్తున్నాయనే ఆలోచన ప్రజలను షాపులకు రప్పిస్తుంది. దీనివల్ల.. అమ్మకాలు పెరుగుతాయి. ఆఫర్ల ద్వారా ఎక్కువమంది వినియోగదారులు వస్తువులను కొనుగోలు చేస్తారు, తద్వారా మొత్తం అమ్మకాలు పెరుగుతాయి. అంతే కాకుండా.. ఆఫర్లు కొత్త వినియోగదారులను షాపులోకి రప్పిస్తాయి. వారు భవిష్యత్తులో కూడా ఆ షాపులో కొనుగోళ్లు చేయడానికి అలవాటు పడవచ్చు.తక్కువ అమ్ముడైన వస్తువులు లేదా పాత స్టాక్‌ను క్లియర్ చేయడానికి ఆఫర్లు సహాయపడతాయి. ఆఫర్లు, డిస్కౌంట్లు తరచుగా ఇచ్చే షాపులు వినియోగదారుల దృష్టిలో "తక్కువ ధరలకు మంచి వస్తువులు" అందించేవిగా గుర్తింపు పొందుతాయి. మార్కెట్‌లో ఉన్న పోటీని తట్టుకోవడానికి, తమ వినియోగదారులను నిలుపుకోవడానికి ఆఫర్లు అవసరంగా వారు భావిస్తారు. ఈ విధంగా ఆఫర్లు వ్యాపారులకు అమ్మకాలను పెంచడానికి, కస్టమర్ బేస్‌ను విస్తరించడానికి, బ్రాండ్‌ను బలోపేతం చేయడానికి ఒక కీలకమైన సాధనంగా పనిచేస్తాయి.

## లాల్ దర్వాజా బోనాల సంబురం

(1వపేజీ తరువాయి)పోలీసులు భారీ భద్రత నిర్వహిస్తున్నారు. సుమారు 2500 మంది పోలీసులతో ప్రభుత్వం పటిష్ట భద్రత ఏర్పాటు చేసింది. బోనాలు జరుగుతున్న తీరును సమీక్షించేందుకు ఎక్కడికక్కడ సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. అమ్మవారి బోనాల భద్రతా విధుల్లో సిటీ పోలీసులతోపాటు జిల్లా పోలీసులు కూడా పాల్గొన్నారు. జేబు దొంగతనాలు, చైన్ స్నాచింగ్‌లు జరగకుండా క్రైమ్ పార్టీలు ఆ ప్రాంతాల్లో మోహరించాయి. బోనాల్లో పోకిరిల ఆట కట్టించేందుకు మఫ్టీల్లో షీ టీమ్స్ తిరుగుతున్నాయి. సున్నితమైన ప్రాంతాల్లో రాపిడ్ యాక్షన్ ఫోర్స్‌ను మోహరించారు. ఇప్పటికే బోనాల సందర్భంగా వైన్ షాప్‌లని ప్రభుత్వం మూసివేసింది. బోనాలు జరుగుతున్న ప్రాంతాల్లో పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు.బోనాలు సమర్పించేందుకు వచ్చిన భక్తుల రాకతో ఆలయం పరిసరాలు కిటకిటలాడాయి. పండుగ వాతావరణం మధ్య ఆలయాన్ని రంగురంగుల మలకాలతో, విద్యుద్దీపాలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. సాంప్రదాయ నృత్యాలు, పోతురాజుల ప్రదర్శనలు, డప్పుల మేళాలతో వీధులన్నీ శోభాయమానంగా మారాయి. రాజకీయ, సినీ ప్రముఖులు అమ్మవారికి మొక్కుబడులు తీర్చేందుకు వచ్చారు. వారి రాకతో భద్రతా చర్యలు మరింత కట్టుదిట్టంగా అమలయ్యాయి. లాల్ దర్వాజా బోనాల ఉత్సవానికి 1908లో ప్లేగు వ్యాధి సమయంలో ఆరంభమైన చారిత్రక నేపథ్యం ఉంది. అప్పటి నుంచి ఈ ఉత్సవం ఏడాది వారం వారం భక్తులను ఆకర్షిస్తూ, తెలంగాణ సంప్రదాయాన్ని నిలబెట్టుకుంటూ వస్తోంది. అమ్మవారికి సమర్పించే బోనాలు భక్తుల మొక్కుబడుల ప్రతిరూపంగా నిలుస్తూ, కుటుంబ భద్రత, ఆరోగ్యం, శాంతి కోసం ప్రార్థనలు చేయడానికి ప్రధాన వేదికగా మారాయి.ఈసారి ఉత్సవంలో భక్తుల రద్దీకి అనుగుణంగా ట్రాఫిక్ డైవర్షన్లు, పోలీసు బందోబస్తు, వైద్య సహాయం, అన్నదానం వంటి ఏర్పాట్లు నిర్వహించారు. ఉత్సవ ప్రాంతాన్ని పూర్తిగా సీసీ టీవీలతో ముట్టడి చేసి, డ్రోన్ల ద్వారా నిఘా కొనసాగిస్తున్నారు. మహిళల భద్రత కోసం ప్రత్యేక బృందాలు పనిచేస్తున్నాయి.లాల్ దర్వాజాతో పాటు గోల్కొండ, ఉజ్జయినీ మహంకాళి, బాలాపూర్ తదితర ప్రాంతాల్లోనూ బోనాల ఉత్సవాలు ఉత్సాహభరితంగా కొనసాగుతున్నాయి. ఆషాఢ మాసం ముగింపు వరకు రాష్ట్రవ్యాప్తంగా బోనాల పర్వదినాలు నిర్వహించబడతాయి. భక్తులు స్వచ్ఛమైన భక్తితో, సంప్రదాయ నిబద్ధతతో అమ్మవారికి మొక్కుబడులు చెల్లించడమే ఈ ఉత్సవం ముఖ్యసారాంశం.

**ప్రముఖుల రాకతో ఆలయం సందడిగా**

ఉత్సవాల ప్రారంభానికి ముందే తెలుగు రాష్ట్రాల రాజకీయ ప్రముఖులు, సినీ తారలు అమ్మవారికి బోనం సమర్పించేందుకు ఆలయానికి తరలివచ్చారు. దేవాదాయ శాఖ మంత్రి, స్థానిక ఎమ్మెల్యేలు, పారిశ్రామికవేత్తలు, సినీనటులు ఆలయ అర్చకుల చేతుల మీదుగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారి భద్రత కోసం పోలీస్ శాఖ విస్తృత ఏర్పాట్లు చేసింది.

**చారిత్రక నేపథ్యం -1908 నాటికే ప్రారంభం**

లాల్‌దర్వాజా బోనాల ఉత్సవానికి వందకుపైగా ఏళ్ల చరిత్ర ఉంది. 1908లో భాగ్యనగరంలో ప్లేగు వ్యాధి విస్తరించగా, జనంలో భయం నెలకొంది. అప్పుడు ప్రజలు అమ్మవారిని ప్రార్థించి, శాంతి కోసం బోనాల ప్రక్రియ మొదలుపెట్టారు. అప్పటి నుండి ప్రారంభమైన ఈ ఉత్సవం ఈ రోజు రాష్ట్ర స్థాయికి చేరింది. ప్రతి ఏటా లక్షలాది మంది భక్తులు ఈ ఉత్సవానికి వస్తూ తలవంచి మొక్కులు తీర్చుకుంటారు.

**ఉత్సవాల ప్రత్యేకత -సాంప్రదాయ కళల విన్యాసం**

బోనాల సందర్భంగా నిర్వహించే సంప్రదాయ నృత్యాలు, పోతురాజుల ఆటలు, డప్పు కళలు ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. ఈ సంవత్సరం కూడా వందల మంది పోతురాజులు తమ శరీరాన్ని రంగులరగాలతో అద్దుకుని, అమ్మవారి ఊరేగింపుల్లో పాల్గొన్నారు. వీధుల పొడవునా పల్లకీలతో అమ్మవారి విగ్రహాన్ని తీసుకువెళ్తూ సంగీతబృందాలు, జానపద కళాకారుల ప్రదర్శనలు భక్తులను ఆకట్టుకున్నాయి.

**భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టంగా**

భక్తుల భారీ రద్దీకి తగిన ఏర్పాట్లు చేస్తూ పోలీసులు భద్రతా పరంగా ఏ మూలా తగ్గలేదు. సీసీ టీవీలు, డ్రోన్ల ద్వారా నిఘా కొనసాగుతోంది. మహిళ భద్రత కోసం ప్రత్యేక ఫోర్స్ ఏర్పాటు చేయబడింది. ట్రాఫిక్ డైవర్షన్లు అమలులో ఉన్నాయి. అత్యవసర వైద్యసేవలు, మొబైల్ టీములు, వాలంటీర్ల సేవలు నిరంతరంగా అందుబాటులో ఉన్నాయి.

**సామాజిక సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యం**

బోనాల సందర్భంగా ఆలయం పరిసరాలలో భక్తులకు అన్నదాన కార్యక్రమాలు, వాటర్ డిస్పెన్సర్లు, మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేశారు. సొంతంగా దాతలు ముందుకొచ్చి ఉచిత భోజనం, ప్రసాదం పంపిణీ చేస్తున్నారు. ఈ ఉత్సవాన్ని విజయవంతం చేసేందుకు ప్రభుత్వంతోపాటు అనేక సేవా సంస్థలు, స్థానిక స్వచ్ఛంద సంస్థలు ముందుకొచ్చాయి.

**పునీతమైన ప్రక్రియ - అమ్మవారికి మొక్కుబడులు**

తలపై బోనం ఎత్తుకుని అమ్మవారికి మొక్కుబడి తీర్చే సంప్రదాయం ఏళ్లు గడిచినా తగ్గలేదు. వృద్ధులు, మహిళలు, యువతుల నుంచి చిన్నారుల వరకూ తలపై బోనంతో ఆలయాన్ని చేరుకుంటారు. ప్రతి బోనం ఒక మొక్కుబడి, ఒక హృదయాభిలాష. ఆకులుతో అలంకరించిన బోనంలో అన్నం, కూరలు, నెయ్యి - అన్నీ అమ్మవారి ప్రసాదంగా మారుతాయి.

**నగరవ్యాప్తంగా ఉత్సాహ వాతావరణం**

లాల్ దర్వాజాతో పాటు, గోల్కొండ, ఉజ్జయినీ మహంకాళి, సీఆర్పీఎఫ్ కాలనీ, బాలాపూర్, చిలుకలగూడ తదితర ప్రాంతాలలోనూ బోనాల సంబురాలు శ్రద్ధా భక్తులతో నిండిపోతున్నాయి. ప్రత్యేకంగా అలంకరించిన వీధులు, బోనాల జాతరను తిలకించేందుకు దేశవిదేశాల నుంచి భక్తులు తరలివస్తున్నారు.

## తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తే ఉద్యోగుల జీతం కట్: రేవంత్

(1వపేజీ తరువాయి)తీసుకుంది. జీతం నుంచి నేరుగా తల్లిదండ్రుల ఖాతాలోకి.. ఈ విప్లవాత్మక నిర్ణయం ప్రకారం.. తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసిన ప్రభుత్వ ఉద్యోగుల జీతం నుంచి నిర్దిష్ట శాతాన్ని నేరుగా వారి తల్లిదండ్రుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్నారు. తల్లిదండ్రుల నుండి అందిన ఫిర్యాదుల ఆధారంగా సమగ్ర విచారణ చేపట్టి, ఆరోపణలు నిజమని తేలితేనే ఈ చర్యలు తీసుకుంటారు. ఈ విధానం చట్టబద్ధంగా అమలు చేయడానికి అవసరమైన కొత్త నిబంధనలను, విధివిధానాలను రూపొందించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. వృద్ధుల హక్కులకు బలం ఈ చర్య సమాజంలో వృద్ధులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వ దృష్టిని స్పష్టంగా తెలియజేస్తుంది. ఎన్నో కుటుంబాల్లో వృద్ధ తల్లిదండ్రులు పిల్లల నిర్లక్ష్యానికి, అనాదరణకు గురవుతున్నారు. ఇటువంటి సున్నితమైన అంశంపై ప్రభుత్వమే మొదటి అడుగు వేయడం, సమాజంలో ఒక సానుకూల మార్పు తీసుకురావడానికి సంకేతంగా మారుతోంది. ఇది వృద్ధుల హక్కులను పరిరక్షించడంలో తెలంగాణ ప్రభుత్వం నిబద్ధతను చాటి చెబుతోంది. -ప్రజల నుండి అద్భుత స్పందన సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న ఈ నిర్ణయంపై సామాజిక మాధ్యమాల్లో ప్రశంసల వర్షం కురుస్తోంది. చాలామంది నెటిజన్లు ఇది ఎంతో అవసరమైన, సమయోచితమైన చర్యగా అభిప్రాయపడుతున్నారు. "ఇలాంటి నిర్ణయాలే మన కుటుంబ వ్యవస్థను, సంస్కృతిని కాపాడతాయి," అని పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న ఈ బోల్డ్ నిర్ణయం వృద్ధ తల్లిదండ్రులకు గొప్ప అండగా నిలుస్తుంది. ఇది తల్లిదండ్రుల పట్ల బాధ్యతను, గౌరవాన్ని నొక్కి చెబుతూ తెలంగాణను సామాజికంగా మరింత ప్రగతిపథంలో నడిపించే దిశగా సాగుతుంది. ఈ నిర్ణయం ఇతర రాష్ట్రాలకు కూడా ఆదర్శంగా నిలిచే అవకాశం ఉంది.

## రోగాలు నయం చేస్తానంటూ బాబా దారుణం..

ఛత్రపతి శంభాజీ నగర్-నవభూమి: శాస్త్రసాంకేతికత ఎం తో అభివృద్ధి చెందుతున్న ఈ కాలంలోనూ ప్రజల్లో మూఢ నమ్మకాలు మాత్రం చావటం లేదు. కొత్త బాబాలు పుట్టుకొస్తూనే ఉన్నారు. పూజల పేరిట అమాయక జనాల్ని హింసి స్తున్నారు. తాజాగా, మహారాష్ట్రలోని ఛత్రపతి శంభాజీ నగర్ జిల్లాలో దొంగ బాబా దారు ణాలు బయటపడ్డాయి. ఆ బాబా పూజల పేరుతో ప్రజల్ని హింసిస్తున్నాడు. తన దగ్గరకు సమస్యలతో వచ్చే వారిని కొట్టడమే కాకుండా వారితో బలవంతంగా తన మూత్రాన్ని తాగిస్తు న్నాడు.ఇందుకు సంబం ధించిన పూర్తి వివరాల్లోకి వెళితే.. సంజయ్ పగారే అనే వ్యక్తి బాబాగా అవతారం ఎత్తాడు. శియూర్ గ్రామంలోని గుడిలో తన ఆశ్రమాన్ని ఓపెన్ చేశాడు. దెయ్యాల్ని వదిలిస్తానని, పెళ్లిళ్లు కాని వారికి పెళ్లిళ్లు అయ్యేలా చేస్తానని, పిల్లలు పుట్టని వారికి సంతానం కలిగేలా చేస్తానని, రోగాలు నయం చేస్తానని ప్రచారం చేసుకున్నాడు. అతడ్ని నమ్మి వచ్చిన వారిని బాగా కొట్టేవాడు. ఆడ,మగ అన్న తేడా లేకుండా అందరితో దారుణంగా ప్రవర్తిం చేవాడు. వాళ్ల చెప్పులు, షూలను నోట్లో పెట్టుకో మని చెప్పేవాడు.కొన్ని సార్లు చెట్ల ఆకుల్ని ఇచ్చి తినమనే వాడు. అలా చేస్తే రోగాలు నయం అవుతాయని చెప్పేవాడు. అంతేకాదు.. తన దగ్గరి వచ్చే వాళ్లతో యూరిన్‌ను తాగించేవాడు.

## విజయవాడ అతలాకుతలం

(1వపేజీ తరువాయి)తెలంగాణాలో నాలుగురోజులు దంచికొట్టనున్న వానలు, హైదరాబాద్ కు భారీవర్షాల తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అనేక ప్రాంతాలలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఈ సంవత్సరం నైరుతి రుతుపవనాలు తొందరగా వచ్చినప్పటికీ ఇప్పటివరకు ఆశించిన మేరకు వర్షాలు కురవలేదు ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో రైతులు వర్షాల కోసం ఎదురు చూస్తున్నారు. వర్షాలు కురవాలని కప్పతల్లి పూజలు చేస్తున్నారు. ఈ క్రమంలో నిన్నటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. నాలుగు రోజుల పాటు తెలంగాణ రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు తెలంగాణలో ఇక విస్తారంగా వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ పేర్కొంది. నైరుతి రుతుపవనాలు తిరిగి యాక్టివ్ అయ్యాయని మరో ఉపరితల ద్రోణి ఏర్పడే అవకాశం ఉందని అదే కనుక జరిగితే భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొన్నారు. రాబోయే నాలుగు రోజుల పాటు తెలంగాణ రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురవనున్నట్టు తెలిపారు.

## త్వరలో యాదగిరి ఆధ్యాత్మిక మాసపత్రిక, టీవీ చానల్

(1వపేజీ తరువాయి) యాదగిరిగుట్ట,:యాదాద్రి భువనగిరి జిల్లాలోని యాదగిరిగుట్ట దేవస్థానం ఆధ్వర్యంలో వైటీడీ పబ్లికేషన్ సంస్థ తరఫున త్వరలోనే 'యాదగిరి' ఆధ్యాత్మిక తెలుగు మాస పత్రిక, టీవీ చానల్‌ను తీసుకురానున్నట్లు దేవాదాయ శాఖ కమిషనర్, ఆలయ ఈవో ఎస్.వెంకట్‌రావు తెలిపారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. కొండ కింద పార్కింగ్ ప్రాంతంలో వాహన పూజా కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. రూ.800 ఉన్న సత్యనారాయణస్వామి వ్రత పూజా టికెట్ ధరను రూ.1,000 చేయనున్నట్లు తెలిపారు. నాణ్యమైన విద్యుత్ సరఫరా కోసం రూ.20 కోట్ల వ్యయంతో 4 మెగావాట్ల బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ సిస్టమ్, 4మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తామని తెలిపారు. స్వామివారి శీఘ్ర దర్శనానికి తిరుమల శ్రీవాణి ట్రస్ట్ మాదిరిగా రూ. 5 వేల విలువైన గరుడ టికెట్లను తీసుకురానున్నట్లు తెలిపారు. టికెట్లు పొందిన భక్తులకు సుప్రభాత సేవ నుంచి రాత్రి శయనోత్సవ వేళ వరకు అంతరాలయ ప్రవేశం కల్పించడంతో పాటు స్వామివారి వేద ఆశీర్వచనం, కండువా, కనుము, అయిదు లడ్డూలు, కిలో పులిహోర, కొండపైకి వాహనం అనుమతించి, ఏ సమయంలోనైనా దర్శించుకునే వీలు కల్పిస్తామని పేర్కొన్నారు. ఈ ప్రతిపాదనలను ప్రభుత్వానికి నివేదించామని, అనుమతులు రాగానే అమలు చేస్తామని తెలిపారు. రూ.3.6 కోట్ల వ్యయంతో 70 అడుగుల పొడవైన ఆంజనేయ, గరుడ, ప్రహ్లాద, రామానుజ, యాదమహర్షి విగ్రహాల ఏర్పాటుకు అంచనాలు సిద్ధం చేశామని ఆలయ ఈవో తెలిపారు.

## రాహుల్ సిప్లిగంజ్‌కు భారీ నజరానా

(1వపేజీ తరువాయి)ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి
ప్రముఖ సింగర్ రాహుల్ సిప్లిగంజ్‌కు ఇచ్చిన హామీని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిలబెట్టుకున్నారు. బోనాల పండగ సందర్భంగా కోటి రూపాయల నగదు పురస్కారాన్ని రేవంత్ ప్రభుత్వం రాహుల్ సిప్లిగంజ్‌కు ప్రకటించింది.రాహుల్ సిప్లిగంజ్‌కు భారీ నజరానా ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డిహైదరాబాద్: ప్రముఖ సింగర్ రాహుల్ సిప్లిగంజ్‌కు ఇచ్చిన హామీని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ( నిలబెట్టుకున్నారు. బోనాల పండుగ సందర్భంగా కోటి రూపాయల నగదు పురస్కారాన్ని రేవంత్ ప్రభుత్వం ప్రకటించింది. పాతబస్తీ కుర్రోడిగా మొదలైన రాహుల్ ప్రస్థానం ఆర్.ఆర్.ఆర్ సినిమాలో నాటు నాటు పాట ద్వారా అంతర్జాతీయ స్థాయిలో అస్కార్ దాకా వెళ్లింది. సొంత కృషితో ఎదిగిన అతడు తెలంగాణ యువతకు మార్గదర్శకుడని ముఖ్యమంత్రి ప్రశంసించారు.గత ఎన్నికలకు ముందు జరిగిన ఓ కార్యక్రమంలో కూడా అప్పటి టీపీసీసీ అధ్యక్షుడి హోదాలో రేవంత్‌రెడ్డి రాహుల్ సిప్లిగంజ్‌కు రూ.10 లక్షల ఆర్థిక సాయం ప్రకటించారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కోటి రూపాయల నగదు పురస్కారం ఇస్తామని రేవంత్‌రెడ్డి చెప్పారు. ఇటీవల గద్దర్ అవార్డుల సందర్భంగా కూడా ప్రత్యేకంగా రాహుల్ సిప్లిగంజ్‌ను ప్రస్తావిస్తూ త్వరలోనే ప్రభుత్వ ప్రకటన ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. ఆ మేరకు ఇవాళ(ఆదివారం, జులై20) పాతబస్తీ బోనాల పండగ సందర్భంగా రాహుల్‌కు భారీ నజరానాను సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా రేవంత్ ప్రభుత్వానికి రాహుల్ సిప్లిగంజ్ ధన్యవాదాలు తెలిపారు.

## ఎమ్మెల్సీ విజయశాంతి సంచలన వ్యాఖ్యలు


(1వపేజీ తరువాయి)హైదరాబాద్: బోరబండ పోచమ్మ బోనాల ఉత్సవాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి ఇవాళ(ఆదివారం) పాల్గొన్నారు. అమ్మవారికి బోనాలను విజయశాంతి సమర్పించారు. అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు విజయశాంతిని ఘనంగా సత్కరించారు. ఈ వేడుకల్లో విజయశాంతి సంచలన వ్యాఖ్యలు చేశారు. పోరాటాలు చేసి తీసుకువచ్చిన ప్రత్యేక రాష్ట్రం తెలంగాణ అని అభివర్ణించారు. కొన్ని దుష్టశక్తులు తెలంగాణ లోపలికి రావడానికి ప్రయత్నిస్తున్నాయని షాకింగ్ కామెంట్స్ చేశారు విజయశాంతి.తెలంగాణ అనేది అక్షయపాత్ర అని ఉద్ఘాటించారు. తెలంగాణని దోచుకోడానికి మళ్లీ ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆక్షేపించారు. ప్రతి ఒక్కరూ ధర్మం వైపు నడవాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రజల పార్టీ అని.. దుష్ట శక్తులు మాట్లాడేవి పట్టించుకోవద్దని చెప్పుకొచ్చారు. ప్రజల గుండెల్లో తెలంగాణ ఉందని నొక్కిచెప్పారు. ఎవరిని రాష్ట్రంలోకి రానివద్దని ఎమ్మెల్సీ విజయశాంతి కోరారు.

## సీఎం రేవంత్ రెడ్డితో హీరో దుల్కర్ సల్మాన్ భేటీ

(1వపేజీ తరువాయి)రేవంత్ రెడ్డిని దుల్కర్ సల్మాన్ కలిశారు. జూబ్లీహిల్స్ నివాసంలో మర్యాదపూర్వకంగా సీఎంని కలిసి కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా దుల్కర్ ను రేవంత్ శాలువాతో సత్కరించారు. ఆయనతో పాటుగా సినీ నిర్మాతలు స్వప్న దత్, చెరుకూరి సుధాకర్ కూడా సీఎంని మీట్ అయ్యారు. దుల్కర్, ఆయనతో సినిమాలు చేస్తున్న నిర్మాతలు ఇప్పుడు తెలంగాణ ముఖ్యమంత్రిని ఎందుకు కలిశారనేది ఫిలిం సర్కిల్స్ లో చర్చనీయాంశంగా మారింది.ఇటీవల తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన గద్దర్ ఫిలిం అవార్డ్స్ లో దుల్కర్ సల్మాన్ నటించిన 'లక్కీ భాస్కర్', 'సీతారామం' సినిమాలు పలు విభాగాల్లో పురస్కారాలు గెలుచుకున్నాయి. 'లక్కీ భాస్కర్' చిత్రానికి దుల్కర్ స్పెషల్ జ్యూరీ అవార్డుకు ఎంపికయ్యారు. అయితే ఆయన ఆ సమయంలో బిజీగా ఉండటంతో అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమానికి హాజరుకా లేకపోయారు. అందుకే ఇప్పుడు నేరుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలియజేసినట్లుగా వార్తలు వినిపిస్తున్నాయి. సీఎంతో దుల్కర్ భేటీకి

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
3 హైదరాబాద్ సోమవారం 21 । జులై । 2025

## భారీ వర్షాలు, వరదలకు రోడ్డుపైకి కొట్టుకొచ్చిన చేపలు.. తర్వాత ఏం జరిగిందంటే?





**జైపూర్-నవభూమి:** భారీ వర్షాలు, వరదలకు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. కాలువలు, చెరువులు పొంగిపొర్లాయి. దీంతో చెరువుల్లోని చేపలు రోడ్లపైకి కొట్టుకువచ్చాయి. ఈ నేపథ్యంలో చేపలను పట్టుకునేందుకు కొందరు వ్యక్తులు ప్రయత్నించారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. గత రెండు రోజులుగా రాజస్థాన్‌లో కుండపోతగా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో రాజధాని జైపూర్‌తోపాటు పలు జిల్లాల్లోని ప్రాంతాలు, గ్రామాలు జలమయమయ్యాయి. నదులు, డ్రైనేజీలు, ఆనకట్టలు పొంగిపొర్లడంతో అనేక గ్రామాలకు సంబంధాలు తెగిపోయాయి. శనివారం కురిసిన భారీ వర్షం కారణంగా జోధ్‌పూర్-జైపూర్ హైవేలోని బనాద్ రోడ్డు మునిగిపోయింది. దీంతో వందలాది వాహనదారులు రహదారిలో చిక్కుకుపోయారు.

## మరోసారి విదేశీ పర్యటనకు నరేంద్ర మోదీ.. బ్రిటన్, మాల్దీవుల్లో ప్రధాని టూర్



**న్యూఢిల్లీ-నవభూమి:** ప్రధాని నరేంద్ర మోదీ జులై 23-24 తేదీల్లో బ్రిటన్‌లో పర్యటించనున్నారు. ఇది మోదీకి నాల్గో అధికారిక పర్యటన కానున్నది. అనంతరం ప్రధాని మోదీ జులై 25-26 తేదీల్లో మాల్దీవుల్లో పర్యటించనున్నారు. ఆ దేశ అధ్యక్షుడు డాక్టర్ మొహమ్మద్ మోయిజు ఆహ్వానం మేరకు ప్రధానమంత్రి మోదీ మాల్దీవుల పర్యటనకు వెళ్లబోతున్నారు. ఇది ఆయనకు మూడో మల్దీవుల పర్యటన. అధ్యక్షుడు మోయిజు మాల్దీవుల్లో అధికారం చేపట్టిన తర్వాత ప్రధాని మోదీ మాల్దీవుల పర్యటన ఒక విదేశీ దేశాధినేత తొలి పర్యటన కానున్నది. యూకే పర్యటన సందర్భంగా ప్రధాని మోదీ ప్రధానమంత్రి కీర్ స్టార్మర్‌తో వివిధ అంశాలపై చర్చించనున్నారు. ప్రాంతీయ, ప్రపంచ సమస్యలపై ఇద్దరు నాయకుల మధ్య చర్చలు జరుగనున్నాయి.ప్రధానమంత్రి మోదీ తన యూకే పర్యటన సందర్భంగా కింగ్ చార్లెస్-3ను సైతం కలిసే అవకాశం ఉన్నది. రెండు దేశాలు సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం, పురోగతిపై చర్చించనున్నాయి. వాణిజ్యం, ఆర్థిక వ్యవస్థ, సాంకేతికత, ఆవిష్కరణ, భద్రత, వాతావరణ మార్పులు, ఆరోగ్యం, విద్య, ప్రజల మధ్య సంబంధాలను మెరుగుపరచడం తదితర అంశాలపై చర్చలుంటాయి. జూలై 26న జరిగే మాల్దీవుల 60వ స్వాతంత్ర్య దినోత్సవానికి ప్రధానమంత్రి మోదీ ముఖ్య అతిథిగా హాజరవుతారు. వివిధ అంశాలపై మాల్దీవుల అధ్యక్షుడు మొహమ్మద్ మొయిజుతో ప్రధాని మోదీ ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. భారత్-మాల్దీవులు ఉమ్మడి ఆర్థిక, సముద్ర భద్రతా ఒప్పందంపై పురోగతిని ఇద్దరు నాయకులు సమీక్షిస్తారు. 2024 అక్టోబర్‌లో మొహమ్మద్ మొయిజు భారతదేశాన్ని సందర్శించినప్పుడు రెండు దేశాల మధ్య ఈ ఒప్పందం కుదిరిన విషయం తెలిసిందే.

## ఆసుపత్రిని తనిఖీ చేసి, రీల్ చేసిన మంత్రి కుమారుడు.. వైరల్ వీడియోపై వివాదం



**రాంచీ-నవభూమి:** ఆరోగ్య మంత్రి కుమారుడు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి తనిఖీ చేశాడు. సమస్యల గురించి రోగులను అడిగి తెలుసుకున్నాడు. రికార్డ్ చేసిన ఈ రీల్ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో ఇది రాజకీయ వివాదానికి దారి తీసింది. జార?ండ్ రాజధాని రాంచీలో ఈ సంఘటన జరిగింది. ఆ రాష్ట్ర ఆరోగ్య మంత్రి, కాంగ్రెస్ నేత ఇర్ఫాన్ అన్సారీ కుమారుడైన 19 ఏళ్ల క్రిష్ అన్సారీ ఉత్తరాఖండ్‌లో ఇంజినీరింగ్ చదువుతున్నాడు. సెలవు నిమిత్తం జార?ండ్‌లోని సొంత ఇంటికి వచ్చాడు. శనివారం తన స్నేహితులతో కలిసి రాంచీలోని రాజేంద్ర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (రిమ్స్)ను సందర్శించాడు. ఒక వార్డును తనిఖీ చేశాడు. ఏదైనా అసౌకర్యం ఎదుర్కొంటున్నారా అని అక్కడి రోగులను అడిగాడు. ఈ సందర్భంగా రీల్ రికార్డ్ చేశాడు. పంజాబీ సాంగ్‌తో కూడిన ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.కాగా, జార?ండ్ బీజేపీ అధికార ప్రతినిధి అజయ్ సాహ్ దీనిపై స్పందించారు. 'జార?ండ్ రీల్ మంత్రి కుమారుడు కూడా ప్రభుత్వ ఆసుపత్రులను తనిఖీ చేయడం, రీల్స్ చేయడం ప్రారంభించాడు' అని ఎక్స్‌లో ఆరోపించారు.మరోవైపు బీజేపీ ఆరోపణలను మంత్రి ఇర్ఫాన్ అన్సారీ ఖండించారు. టీచర్ తల్లిని హాస్పిటల్‌లో చేర్పించడం కోసం తన కుమారుడు అక్కడకు వెళ్లినట్లు తెలిపారు. నా పిల్లలకు మంచి విలువలు నేర్పించానని, వారు మానవత్వం చాటుతారని, ఇతరులకు సహాయం చేస్తారని చెప్పారు. రాజకీయంగా గొడవ ఉంటే తనతో పోరాడాలని, అంతేగాని కుటుంబం లేదా పిల్లలను వివాదంలోకి లాగవద్దని అన్నారు. ఆపరేషన్ సిందూర్‌పై పార్లమెంట్‌లో చర్చించేందుకు సిద్ధంగా ఉన్నాం : కేంద్రమంత్రి కిరణ్ రిజిజు Kiren Rijiju పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ఈ నెల 21 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ సందర్భంగా ఆదివారం కేంద్రం అఖిలపక్ష సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా ప్రతిపక్షాలు పలు అంశాలపై చర్చించాలని డిమాండ్ చేశారు.

## ఆపరేషన్ సిందూర్‌పై పార్లమెంట్‌లో చర్చించేందుకు సిద్ధంగా ఉన్నాం : కేంద్రమంత్రి కిరణ్ రిజిజు



**న్యూఢిల్లీ-నవభూమి:** పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ఈ నెల 21 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ సందర్భంగా ఆదివారం కేంద్రం అఖిలపక్ష సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా ప్రతిపక్షాలు పలు అంశాలపై చర్చించాలని డిమాండ్ చేశారు. పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్, భారత్-పాక్ కాల్పుల విరమణ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై చర్చలకు ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. అయితే, సభ సజావుగు జరిగేలా చూడాలని ప్రభుత్వం ప్రతిపక్షాలకు విజ్ఞప్తి చేసింది. సమావేశంలో ఆయా అంశాలపై నిర్మాణాత్మక చర్చకు హామీ ఇచ్చింది. సమావేశం అనంతరం విలేకరులతో మాట్లాడుతూ పార్లమెంటరీ వ్యవహారాలశాఖ మంత్రి కిరణ్ రిజిజు మాట్లాడుతూ తామ విశాల హృదయంతో చర్చకు సిద్ధంగా ఉన్నామన్నారు. రూల్స్, సంప్రదాయం మేరకు పని చేస్తామని. వీటిని చాలా విలువైనవిగా భావిస్తామని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు పేర్కొన్నారు.

# మహారాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో రమ్మీ ఆడుకున్న మంత్రి



**ముంబై-నవభూమి:** ప్రజాస్వామ్య దేవాలయమైన అసెంబ్లీలో ఓ అమాత్యుడు ఆన్‌లైన్ గేమ్‌లు ఆడుకుంటూ బాధ్యతరాహిత్యంగా వ్యవహరించిన ఘటన మహారాష్ట్రలో తీవ్ర దుమారం రేపుతోంది. ఇటీవల ఆ రాష్ట్రానికి చెందిన ఓ మంత్రి హోటల్‌లో అర్ధనగ్నంగా ఓ భారీ బ్యాగుతో ఉన్న వీడియో వైరల్ అయిన సంగతి తెలిసిందే. ఆ వీడియోపై వివాదం సద్దుమణగకముందే తాజాగా వ్యవసాయ మంత్రి మాణిక్‌రావ్ కోకాటే భారీ వివాదంలో చిక్కుకున్నారు. రాష్ట్ర శాసనసభ సమావేశాల సమయంలో ఆయన తన మొబైల్‌లో 'రమ్మీ' ఆడుతున్నట్లు కనిపించిన ఓ వీడియో వైరల్ అవుతోంది. ఎన్సీపీ (శరద్ పవార్ వర్గం) నేత రోహిత్ పవార్ సోషల్ మీడియాలో వీడియోను పోస్ట్ చేయడంతో రాజకీయ రగడ రాజుకుంది. ఎక్స్ (ట్విట్టర్)లో వీడియోను షేర్ చేసిన రోహిత్ పవార్ "రోజుకు సగటున 8 మంది రైతులు ఆత్మహత్యలు సహా పెండింగ్‌లో ఉన్న అన్నదాతల సమస్యలు ఇవేమీ మంత్రికి పట్టడం లేదు... ఆయన అసెంబ్లీలో రమ్మీ ఆడుకుంటున్నారు... అజిత్ పవార్ నేతృత్వంలో ఎన్సీపీ బీజేపీ అనుమతి లేకుండా ఏ పని చేయలేకపోతోంది" అని విమర్శించారు. అజిత్ వర్గానికి చెందిన మనిక్రావ్ కోకాటే.. గతేడాది జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో సిన్నార్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. కాగా,పప్పు బాగులేదని క్యాంటీన్ సిబ్బందిపై అధికార పార్టీకి చెందిన ఓ ఎమ్మెల్యే దాడిచేసిన వీడియో కూడా వైరల్ అయ్యింది. శరద్ పవార్ వర్గానికి చెందిన మరో నేత జితేంద్ర అవధ్ "ఇది రమ్మీ ఆడే ప్రదేశమా? శాసనసభనే రమ్మీ బోర్డు చేసుకున్నారు. వ్యవసాయ మంత్రి అయినా రైతుల సమస్యలపై ఒక్క ప్రశ్నకూ సమాధానం ఇవ్వలేదు. ఈ ఆట చాలా కుటుంబాలను నాశనం చేసింది. మరి డిప్యూటీ సీఎం అజిత్ పవార్ ఏం చేస్తారో చూడాలి" అని ధ్వజమెత్తారు.
అయితే, 'మాణిక్‌రావు కోకాటేకు ఇదే మొదటిసారి కాదు. గతంలో ఆయన అనేక సందర్భాల్లో అవమానకర వ్యాఖ్యలు చేశారు. ఇది ప్రజాస్వామ్యానికి అవమానం' ఉద్ధవ్ వర్గానికి చెందిన కిశోరి పెడ్నేకర్ మండిపడ్డారు. 'మంత్రివర్గం నుంచి తొలగించాలని అమిత్ షా భావిస్తోన్న నలుగురిలో కోకాటే ఒకరు.. ఇది ఇది యాదృచ్ఛికం కాదు' అని సంజయ్ రౌత్ (యూబీటీ) దుయ్యబట్టారు. మహారాష్ట్రలో మరాఠాయేతరులపై దాడులు కొనసాగుతున్న వేళ.. ఈ పరిణామాలు ఆందోళనకు గురిచేస్తున్నాయి.
ఈ వివాదంపై బీజేపీ నేత సుధీర్ ముంగంటివార్ మాట్లాడుతూ.. "ఇలాంటి పనులపై చర్య తీసుకునే ప్రత్యేక చట్టం లేదు. గరిష్ఠంగా హెచ్చరిక ఇవ్వొచ్చు. నేను ఎప్పుడో సీఎం ఫడ్నవీస్‌కి ప్రత్యేక చట్టం తీసుకురావాలని సూచించాను. కానీ అది కేంద్ర ప్రభుత్వ పరిధి అని అన్నారు" అని అన్నారు. అయితే, ఈ సంఘటనను 'ప్రజాస్వామ్య దేవాలయానికి అవమానం'గా విపక్షాలు అభివర్ణించాయి. కర్ణాటక అసెంబ్లీలో ఇటువంటి ఘటనలు జరిగితే సభ్యులను ఇంటికి పంపారని, కానీ, ఇక్కడ మాత్రం వారు సిగ్గులేకుండా కొనసాగుతున్నారని దుయ్యబడుతున్నాయి.

### ఒక్క సెకెనులో ఇంజిన్ ఆగిపోతుందా?

## విదేశీ మీడియా నివేదికలపై విమర్శలు



**అహ్మదాబాద్-నవభూమి:** గత నెల అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిరిండియా డ్రీమ్‌లైనర్ విమాన ప్రమాదం ఘటనకు సంబంధించి విదేశీ మీడియా చేస్తోన్న ఆరోపణలపై విమానయాన నిపుణులు తీవ్రంగా స్పందిస్తున్నారు. జూన్ 12న జరిగిన ఈ ఘోర విమాన ప్రమాదంలో 241 మంది ప్రయాణికులు సహా కనీసం 270 మంది మరణించారు. ఇటీవల విడుదలైన ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (%ూా×దీ%) ప్రాథమిక నివేదిక ప్రకారం.. ప్రమాదానికి ముందు కేవలం ఒక సెకన్ వ్యవధిలో ఇంధనం స్విచ్ఛ్‌లు ఆఫ్ అయినట్టు పేర్కొంది. అయితే, పైలట్లు ఉద్దేశపూర్వకంగానే ఇలాచేశారని పశ్చిమ మీడియా నివేదించడంపై విమాన నిపుణులు మండిపడుతున్నారు.విమాన నిపుణుడు కెప్టెన్ ఎషాన్ ఖలిద్ మాట్లాడుతూ.. "ఒక సెకన్‌లోనే విమానంలోని రెండు ఇంజిన్ల ఇంధన స్విచ్‌లు ఆఫ అవడం అంటే 500 మిల్లీసెకన్లలో రెండూ మార్చడం అన్నమాట.. కాక్‌పిట్‌లో ఎవరు ఉన్నా ఇది చేయడం అనుమానాస్పదమే.. ఒక పైలట్ వాస్తవంగా స్విచ్‌లు ఆపేశాడని అనుకుంటే, మరొక పైలట్ వెంటనే స్విచ్‌లు తిరిగి ఆన్ చేయాల్సిందే కదా? కానీ ఆయన 10 సెకన్ల తర్వాత దాన్ని తిరిగి ఆన్ చేయడమెలా సమంజసం?' అని ప్రశ్నించారు. ఖలిద్ అభిప్రాయం ప్రకారం.. అది మానవ చర్య కాదు... విమానంలోని ఎలక్ట్రికల్ సిగ్నల్ వల్లే ఇంధన సరఫరా ఆగిపోయి ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేశారు. 'స్విచ్‌లు తిరిగి ఆన్ కాలేదు.. కేవలం వాటిని రీస్టార్ట్ చేసే సమయంలో మోషన్ కనిపించింది' అని ఖాలిద్ పేర్కొన్నారు.
రన్‌వే నుంచి విమానం టేకాఫ్ అయిన 32 సెకన్లకే మెడికల్ కాలేజ్ క్యాంపస్‌లోని హాస్టల్ భవనంపై కుప్పకూలింది. గంటకు 180 నాట్స్ గరిష్ఠ వేగానికి విమానం చేరుకున్న తర్వాత, ఇంధన సరఫరా నిలిచిపోవడం ఇంజిన్లు ఆగిపోయాయని %ూా×దీ% నివేదికలో పేర్కొంది. దీని ఆధారంగా వాల్‌స్ట్రీట్ జర్నల్ కథనం ప్రచురించింది. 'ఈ కథనాలు ఇద్దరు పైలట్లు తమను తామే చంపుకోవాలనుకున్నారని అంటున్నాయా? కనీసం ఒక పైలట్ ప్రాణాలు నిలబెట్టుకోవాలనుకుంటే, అతడు తక్షణమే చర్య తీసుకోవాలి కదా? కానీ అక్కడ 4 సెకన్ల గ్యాప్ ఉంది' అని ఖలిద్ వ్యాఖ్యానించారు.
విమాన ప్రమాదం నుంచి బయటపడ్డ ఒకే ఒక్కడు.. ఏం చెప్పాడంటే..కాగా, ఈ ప్రమాదంపై తుది నివేదిక ఇంకా రావాల్సి ఉంది. కానీ అప్పటికే కొన్ని మీడియా వర్గాలు ఊహాగానాల మీద కథనాలు ప్రచురించడం పట్ల విమాన నిపుణులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. "ఇది టిండర్ డేట్ కాదు.. ఇద్దరు ప్రొఫెషనల్ పైలట్లు, ప్రాణాలతో చెలగాటమాడే పరిస్థితి కాదు' అని ఒక నిపుణుడు వ్యాఖ్యానించారు. దీనిపై పౌరవిమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు కూడా ఇది కేవలం ప్రాథమిక నివేదిక మాత్రమే అని వ్యాఖ్యానించారు.

## అప్పుల బాధతో ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు ఆత్మహత్య



**అహ్మదాబాద్-నవ భూమి:** అప్పుల బాధ భరించలేక ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు ఆత్మహత్యకు పాల్పడ్డారు. ముగ్గురు పిల్లలకు విషమిచ్చి చంపి, ఆ తర్వాత దంపతులు విషం సేవించారు. గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్ లోని బగోదర లో ఈ విషాద ఘటన చోటుచేసుకుంది. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.వివరాల్లోకి వెళ్తే.. ధోల్కా ఏరియాకు చెందిన విపుల్ వాఘేలా (32), సోనల్ వాఘేలా (26) ఇద్దరు దంపతులు. వారికి కరీనా (11), మయూర్ (8), ప్రిన్సీ (5) అనే ముగ్గురు పిల్లలు ఉన్నారు. విపుల్ ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఈ క్రమంలో అప్పులు పెరిగిపోయాయి. ఆటో కోసం తీసుకున్న లోన్‌కు కూడా ఈఎంఐ కట్టలేకపోయాడు.ఈ క్రమంలో ఆదివారం తెల్లవారుజామున ముగ్గురు పిల్లలకు, భార్యకు విషమిచ్చి తాను కూడా విషం సేవించాడు. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనా ప్రాంతానికి చేరుకున్నారు. ఐదుగురిని అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించారు. అయితే పరిశీలించిన వైద్యులు వారు అప్పటికే మరణించినట్లు ధ్రువీకరించారు.ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. విపుల్ బంధువుల ద్వారా అతడి అప్పుల విషయం తెలుసుకున్నారు. అయితే విపుల్ ఎలాంటి సూసైడ్ నోట్ కూడా రాయకపోవడంతో ఆత్మహత్యకు మరేదైనా కారణం ఉందా అనే కోణంలో కూడా దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## కర్ణాటకలో సీఎం మార్పుపై ఊహాగానాలు..

### సభలో డీకే ప్రస్తావనపై సిద్ధూ అసహనం



**బెంగుళూరు-నవభూమి:** కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పుపై గతకొద్ది రోజులుగా తీవ్ర చర్చ జరుగుతోంది. సిద్ధరామయ్యను ముఖ్యమంత్రి పదవి నుంచి తప్పించి డీకే శివకుమార్‌కు పగ్గాలు అప్పగిస్తారనే ఊహాగానాలు వెలువడుతున్నాయి.ఈ క్రమంలో మైసూరులో నిర్వహించిన ఓ కార్యక్రమంలో డీకే శివకుమార్ ప్రస్తావన తేవడంపై ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. మైసూర్‌లో శనివారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ వేడుకలో సీఎం సిద్ధరామయ్య, డీకే శివకుమార్ హాజరయ్యారు. కానీ, తరువాత అత్యవసరంగా ఆయన బెంగళూరుకు వెళ్లిపోయారు. అనంతరం సిద్ధరామయ్య వేదికపై మాట్లాడుతున్న సమయంలో, కాంగ్రెస్ నేత ఒకరు శివకుమార్ పేరు ప్రస్తావించాలని కోరారు. దీనిపై ముఖ్యమంత్రి తీవ్రంగా స్పందిస్తూ.. "డీకే శివకుమార్ ఇక్కడ లేరు కదా? మీరు వెళ్లి కూర్చోండి. మీరు గొప్ప లాయరు' అంటూ కౌంటర్ ఇచ్చారు."ఇక్కడ వేదికపై ఉన్నవారి పేర్లే ప్రస్తావించాలి. ఇంటికెళ్లిపోయినవారి పేర్లు ఎందుకు చెప్పాలి? ఇది ప్రోటోకాల్. మీరు న్యాయవాదిగా ఇది అర్థం చేసుకోవాలి" అని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. అధికార మార్పిడి కోసం సిద్ధరామయ్య - శివకుమార్ మధ్య వార్ జరుగుతోన్న నేపథ్యంలో ఇది చర్చనీయాంశంగా మారింది. బీజేపీ ఇప్పటికే ఈ అంశాన్ని ప్రచార అస్త్రంగా మార్చుకుంది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధించిన అనంతరం డీకే శివకుమార్ ముఖ్యమంత్రి పదవికి కోసం ప్రయత్నాలు చేశారు. చివరికి హైకమాండ్ ఆయన్ని డిప్యూటీ సీఎం పదవికి ఒప్పించి, రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షునిగా నియమించింది.ఒక దశలో సీఎం పదవి రొటేషన్ విధానంలో మారే అవకాశం ఉందన్న వార్తలు వినిపించాయి. కానీ అధికారికంగా ఏ నిర్ణయం ప్రకటించలేదు.కాగా, తరుచూ డీకే శివకుమార్ సీఎం పదవిపై తరుచూ తన మనసులో మాటను వ్యక్తం చేస్తూనే ఉన్నారు. అయితే, సిద్ధరామయ్య పదవిలో కొనసాగుతుండటంతో శివకుమార్ వర్గంలో అసంతృప్తి వ్యక్తమవుతున్నట్టు వర్గాలు చెబుతున్నాయి. ఇదివరకూ సిద్ధూ, డీకే మధ్య విభేదాలు కొన్ని పబ్లిక్ కార్యక్రమాల్లో స్పష్టంగా కనిపించాయి. తాజాగా, మైసూరు వేదికపై చోటుచేసుకున్న ఈ సంఘటన, మళ్లీ కాంగ్రెస్‌లో అంతర్గత కుమ్ములాటను బయటపెట్టింది.

## డీకే శివకుమార్ పేరెత్తిన కార్యకర్త.. తీవ్ర వ్యాఖ్యలు చేసిన సీఎం సిద్ధరామయ్య

**బెంగుళూరు-నవభూమి:** కర్ణాటకలో సీఎం మార్పు ఉంటుందని, సిద్ధరామయ్య ను పదవి నుంచి తప్పించి డీకే శివకుమార్ ను సీఎం చేస్తారని గత కొన్నాళ్లుగా ప్రచారం జరుగుతోంది. అయితే డీకే శివకుమార్, సిద్ధరామయ్య సహా కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకులు కూడా ఆ ప్రచారాన్ని తోసిపుచ్చుతూ వస్తున్నారు. ఈ క్రమంలో శనివారం అనూహ్య ఘటన చోటుచేసుకుంది.మైసూరులో జరిగిన ఓ కార్యక్రమంలో సీఎం సిద్ధరామయ్య ప్రసంగిస్తుండగా.. డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ పేరు ప్రస్తావించాలని ఓ కార్యకర్త డిమాండ్ చేశాడు. దాంతో సిద్ధరామయ్య ఆగ్రహానికి లోనయ్యాడు. ఇంట్లో కూర్చునే వాళ్ల గురించి ఇక్కడ ఎందుకని అసహనం వ్యక్తం చేశారు. ఆ కార్యక్రమానికి డీకే శివకుమార్, సిద్ధరామయ్య, కాంగ్రెస్ పార్టీ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో సహా పలువురు కీలక నేతలు హాజరయ్యారు.డీకే తన ప్రసంగం తర్వాత ముఖ్యమైన పనిమీద బెంగళూరుకు బయలుదేరారు. ఆ తర్వాత సీఎం సిద్ధరామయ్య ప్రసంగం మొదలైంది. సభకు విచ్చేసిన ప్రముఖుల పేర్లను ప్రస్తావించిన ఆయన డిప్యూటీ సీఎం పేరును ప్రస్తావించ లేదు. దాంతో పార్టీ కార్యకర్త ఒకరు డీకే పేరును గుర్తుచేశాడు. దాంతో సీఎం ఆయనపై మండిపడ్డారు.'శివకుమార్ ఇక్కడ లేరు కదా? దయచేసి వెళ్లి కూర్చొండి. ఆయన బెంగళూరుకు తిరిగి వెళ్లిపోయారు. వెళ్లిపోయిన వారి గురించి కాదు.. వేదికపై ఉన్న నేతల పేర్లను ప్రస్తావించాలి.

# వార్నీ.. ఈ వీడియోలు చేస్తోంది ఆడవాళ్లు కాదా!



**న్యూఢిల్లీ-నవభూమి:** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ).. ప్రస్తుతం అన్ని రంగాలకు విస్తరించింది. టెక్నాలజీలో ఏఐ ఎంతటి విప్లవాన్ని తీసుకువచ్చిందో మనం చూస్తూనే ఉన్నాం. మనిషి చేసే పనులు, చేయని పనులను కూడా శరవేగంగా చేసి పెడుతున్న ఏఐ.. పెను మార్పులకు శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే. ఇప్పుడు అదే ఏఐని ఉపయోగించి.. కొందరు అశ్లీలతను వ్యాప్తి చేస్తున్నారు. స్టాండప్ కామెడీ పేరుతో మహిళలు బూతు ప్రసంగాలు చేస్తున్నట్లు వీడియోలు రూపొందించి.. వాటిని ఇంటర్నెట్‌లో విడుదల చేస్తున్నారు. అవి నిజమైన వీడియోలా లేక ఏఐ వీడియోలా తేల్చుకోలేక నెటిజన్లు తికమకపడుతున్నారు. అసలేంటీ ఏఐ బూతు గోల. దాని సంగతేంటో చూద్దాం.
సంప్రదాయాలు, సంస్కృతికి గౌరవమిచ్చే భూమి ఇది. భారత సంస్కృతి, సంప్రదాయాలను విదేశాల్లోనూ గౌరవిస్తారు. శృంగారం, పడకగదికి సంబంధించిన వ్యవహారాలపై విచ్చలవిడిగా మాట్లాడటాన్ని సభ్య సమాజం తప్పుగా భావిస్తుంది. పురుషులనే తప్పుబడుతుంటే, కొంత కాలంగా అమ్మాయిలు కూడా వీటిపై బూతులు మాట్లాడుతున్నారు. ఈ క్రమంలో ఇటీవల సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియో మరింత సంచలనంగా మారింది. ఆ వీడియోలో అమ్మాయిలు జుగుప్సాకరంగా మాట్లాడుతున్నారు. అంతా శృంగారానికి సంబంధించిన డబుల్ మీనింగ్ కంటెంటే. ఈ వీడియోలకు సంబంధించి మరో సంచలనం వెలుగులోకి వచ్చింది.ఈ వీడియోల్లో కనిపిస్తున్న వారు నిజమైన అమ్మాయిలు కాదని, సాయంతో వీటిని రూపొందించారని తేలింది. కొంత మంది సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు ఈ అశ్లీల కంటెంట్‌తో వీడియోలు రూపొందించి వైరల్ చేస్తున్నట్లు భావిస్తున్నారు. మహిళలు బూతులు మాట్లాడుతున్నట్లు ఉన్న ఈ వీడియోలన్నీ ఏఐ టూల్స్‌తో రూపొందించినవేనని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. మహిళలను పూజించే మన దేశంలో.. కొంత మంది చేస్తున్న ఈ అసహ్యకరమైన పనులు, చేష్టలు ఇప్పుడు దేశానికే తలవంపులు తీసుకువచ్చేలా ఉన్నాయని సంప్రదాయవాదులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సోషల్ మీడియా రెండు వైపులా పదును ఉన్న కత్తిలాంటిది అనే మనం తరచూ వింటూనే ఉంటాం. ఒక్క సోషల్ మీడియానే కాదు.. టెక్నాలజీ ఏదైనా దాన్ని మంచికీ, చెడుకూ వాడుకోవచ్చు. ఇప్పుడు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కూడా ఈ కోవకు చెందిందే. ఇప్పుడు సోషల్ మీడియా, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్.. రెండూ కలిసిపోయాయి. సోషల్ మీడియాను తప్పుగా వాడటం పట్ల ఇప్పటికే తీవ్ర ఆందోళనలు వ్యక్తం అవుతుండగా.. దానికి ఏఐని కూడా జత కలిపి.. కొందరు చేస్తున్న వికృత క్రీడలు.. మరింత భయాందోళనలకు గురి చేస్తున్నాయి. ఏఐ సాయంతో తయారు చేసిన ఫేక్ వీడియోలను.. అచ్చం నిజమైన వీడియోల్లాగే సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ.. కొందరు రాక్షసానందం పొందుతున్నారు. స్టాండప్ కామెడీ అని.. బూతు పురాణాన్ని వ్యాప్తి చేస్తున్నారు. ఈ స్టాండప్ బూతు పురాణం వెనుక కొందరు టెకీలు ఉన్నట్లు తెలుస్తోంది.గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో కొన్ని వీడియోలు బాగా వైరల్ అవుతున్నాయి. స్టాండప్ కామెడీ పేరుతో అశ్లీల జోక్‌లతో కొందరు యువతులు రెచ్చిపోతున్నారు. ఇక ఈ వీడియోలను నెటిజన్లు షేర్ చేయడంలో తెగ చక్కర్లు కొడుతున్నాయి. అసలేం జరిగిందని ఆరా తీయగా అసలు విషయం వెలుగులోకి వచ్చింది. కొందరు టెకీలు.. ఏఐ సాయంతో ఈ బూతు స్టాండప్ కామెడీని సాగిస్తున్నట్లు తేలింది. చూడటానికి అచ్చంగా అమ్మాయిల్లాగే కనిపిస్తూ.. నిజమైన వీడియోలే అనేలా ఉన్న ఈ స్టాండప్ కామెడీతో డబుల్ మీనింగ్ డైలాగ్‌లు, జోక్‌లతో నెట్టింట రచ్చ చేస్తున్నారు. అత్యాధునిక టెక్నాలజీని.. ఇలాంటి గలీజ్ పనులకు ఉపయోగించడం పట్ల టెక్ నిపుణులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**స్టాండప్ కామెడీ పేరుతో పైశాచికం**

స్టాండప్ కామెడీ అంటే.. చాలా మంది ఆసక్తిగా చూస్తారు. మన దేశంలో ఎంతోమంది స్టాండప్ కమెడియన్లు బాగా పాపులర్ అయ్యారు. వాళ్లు ఈవెంట్లు నిర్వహిస్తున్నారంటే.. చాలామంది ఫ్యాన్స్ అక్కడికి పరిగెత్తుతుంటారు. చిన్న చిన్న జోక్‌లతో.. ప్రస్తుతం మన చుట్టూ జరిగే సంఘటనలను ఆధారంగా చేసుకుని.. వాళ్లు చేసే కామెడీ.. కడుపుబ్బా నవ్విస్తుంటుంది. అయితే ఇప్పుడు అదే స్టాండప్ కామెడీ పేరుతో కొందరు తమ వికృత రూపాన్ని బయటపెట్టుకుంటున్నారు. మహిళలను, పురుషులను కించపరిచే విధంగా.. భార్యాభర్తలు, ప్రేమికుల మధ్య సంబంధాలను అవమానించేలా.. డబుల్ మీనింగ్ డైలాగ్‌లు, సెటైర్లతో సోషల్ మీడియాను గబ్బు పట్టిస్తున్నారు.

**అశ్లీల జోక్‌లు, అసభ్యకరమైన ముచ్చట్లు**

కొందరు వ్యక్తులు ఏఐని దుర్వినియోగం చేస్తూ సమాజంలో వికృత ధోరణులకు తెరలేపుతున్నారు. కొందరు టెకీలు ఏఐని ఉపయోగించుకుని.. కొందరు మహిళలు స్టాండప్ కామెడీ చేస్తున్నట్లుగా వీడియోలు, ఆడియోలు సృష్టించి.. వాటిని నెట్టింట పోస్ట్ చేస్తున్నారు. ఇక ఆ వీడియోలో అశ్లీల జోక్‌లు, అసభ్యకరమైన మాటలు, డబుల్ మీనింగ్ ముచ్చట్లతో జుగుప్సాకరంగా చేస్తున్నారు. ఇక ఆ వీడియోల్లో కనిపించే మహిళలు కూడా అర్ధ నగ్నంగా, అసభ్యకరమైన డ్రెస్‌లు వేసుకోవడం గమనార్హం. అయితే ఈ వీడియోలను రూపొందిస్తోంది మగవాళ్లేనని అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

## ఐసీఎంఆర్ చొరవ..! త్వరలోనే మలేరియా అధునాతన వ్యాక్సిన్ ఉత్పత్తి..!



**న్యూఢిల్లీ-నవభూమి:** త్వరలోనే మలేరియా నివారణకు సంబంధించిన అధునాతన వ్యాక్సిన్ ఉత్పత్తి మొదలుకానున్నది. ఈ వ్యాక్సిన్‌ను తయారు చేసేందుకు ఇండియన్ కౌన్సిల్ చొరవ తీసుకుంది. అడ్వాల్సివాక్స్ పేరు గల వ్యాక్సిన్ వాణిజ్య ఉత్పత్తి కోసం కంపెనీలు, వ్యాక్సిన్ తయారీదారుల నుంచి ఆసక్తి వ్యక్తీకరణ కోసం దరఖాస్తులను ఆహ్వానించింది. ఐసీఎంఆర్ చొరవతో భారత్‌లో డెంగ్యూ కంటే ముందే మలేరియాను నిర్మూలించవచ్చని నిపుణులు పేర్కొంటున్నారు. భారత శాస్త్రవేత్తలు మలేరియాకు వ్యతిరేకంగా తొలి స్వదేశీ వ్యాక్సిన్‌ను తయారు చేశారు. ఇది మలేరియా వ్యాప్తిని పూర్తిగా నివారించనున్నది. అదే సమయంలో ఇతరులకు వ్యాప్తి చెందకుండా నిరోధించగలిగే సత్తా ఈ వ్యాక్సిన్‌కు ఉంది. మలేరియా వ్యాక్సిన్‌పై పరిశోధనలు పూర్తి చేసినట్లు ఐసీఎంఆర్ పేర్కొంది. ప్రస్తుతానికి ఈ వ్యాక్సిన్‌కు Adfalcivax పేరు పెట్టారు. ఇది మలేరియా పరాన్నజీవి ప్లాస్మోడియం ఫాల్సిపరంపై పూర్తిగా ప్రభావవంతంగా ఉన్నట్లు గుర్తించారు. ఐసీఎంఆర్, భువనేశ్వర్ ప్రాంతీయ వైద్య పరిశోధన కేంద్రం పరిశోధకులు సంయుక్తంగా ఈ స్వదేశీ వ్యాక్సిన్‌ను తయారు చేశారు



## విద్యార్థులపై నెపం మోపే మూల్యాంకనాలు

విద్యను సర్వసాధారణ హక్కుగా గుర్తించి, విద్యా హక్కు చట్టం రూపుదిద్దుకున్నదానికి దాదాపు పాతికేళ్లయినా, దాని అసలు ఉద్దేశ్యం ఎంతవరకు నిజం అవుతున్నదన్న ప్రశ్న ఇప్పటికీ సమాధానం కోసం ఎదురు చూస్తోంది. దేశవ్యాప్తంగా ప్రతి సంవత్సరం పలు సర్వేలు, అధ్యయనాలు, విద్యా క్షేత్ర విశ్లేషణలు, విద్యార్థుల సామర్థ్యాలపై వెలువడే నివేదికలు ఒకే మాట చెబుతుంటాయి“పిల్లలు చదవలేరు, రాయలేరు, గణితం చేయలేరు.” ఇది నిజమైతే ఇది ఎవరి దోషం? చదవలేని విద్యార్థులదా? లేక బోధించని వ్యవస్థదా? ఇదే ప్రధాన ప్రశ్న.ప్రతి సంవత్సరం కేంద్రం లేదా రాష్ట్ర ప్రభుత్వం పర్యవేక్షణలో నిర్వహించే విద్యా మూల్యాంకన సర్వేలు విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షిస్తూ, ప్రధానంగా గ్రామీణ మరియు ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలు వెనుకబడి ఉన్నారనే విషయాన్ని మాత్రమే హైలైట్ చేస్తుంటాయి. తొమ్మిదవ తరగతి విద్యార్థులకు శాతాలు చేయడం తెలియదని, ఆరవ తరగతి విద్యార్థులకు కూడికలు, తీసివేతలు రాదని చెప్పడం ద్వారా ఈ పిల్లలపై సమాజం ఒక తక్కువ అంచనాను ఏర్పరుస్తోంది. కానీ దీని వెనక ఉన్న అసలు సమస్యలను అన్వేషించకుండా, సమస్యలపై మరుగున పెట్టే ప్రయత్నమే జరుగుతోంది.ఏ మూల్యాంకనమైనా, అది జరిగే పరిసరాలను, వనరులను, బోధనను, పిల్లల సామాజిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకోకుండా నేరుగా వారి ఫలితాల ఆధారంగా తీర్పు ఇవ్వడం అన్యాయమే కాక అసమానతలకు బలమైన ఉదాహరణ. ఒకవైపు ప్రైవేట్ పాఠశాలలు, మరోవైపు ప్రభుత్వ పాఠశాలలువీటి మధ్య వనరులలో, టీచర్ల ప్రామాణికతలో, వసతుల్లో, బోధన నాణ్యతలో భిన్నతలు స్పష్టంగా ఉన్నా, మూల్యాంకన మాత్రం ఒకే మాపులో జరుగుతుంది. ఇది రాజ్యాంగంలోని సమన్యాయ సూత్రాలను ఉల్లంఘించే వ్యవహారమే.తెలంగాణ రాష్ట్రంలో 70 శాతం పాఠశాలలు మూడు కంటే తక్కువ గదులతో నడుస్తున్నాయి. దాదాపు 6,000 పాఠశాలలు ఏకోపాధ్యాయ స్కూళ్లుగా ఉండటం, వాటిలో దాదాపు 90 వేల విద్యార్థులు చదవడం అనేది మనం ఎదుర్కొంటున్న సంక్షోభాన్ని చాటుతోంది. ఒకే టీచర్ ఉన్న పాఠశాలలో, మూడు లేదా అంతకంటే ఎక్కువ తరగతుల పిల్లలకు బోధన అందించాల్సిన బాధ్యత వస్తుంది. ఆ టీచర్ సెలవుపై వెళ్తే, అక్కడ విద్య ఆగిపోతుంది. అలాంటి వాతావరణంలో విద్యార్థులు ఎలా రాణించగలరు?ఇంతే కాదుబహుళ పాఠశాలల్లో మూత్రశాలలు లేవు, తాగునీటి సదుపాయం లేదు, ఆట స్థలాలు లేవు, పుస్తకాల లభ్యత లేదు. పాఠశాల ప్రాంగణానికి అవసరమైన భద్రత, శుభ్రత, మౌలిక వసతులు లేకుండా చదువు చెప్పడం సాహసమే! అలాంటి నేపథ్యంతో చదివే పిల్లలపై ‘సామర్థ్యం లేదు’ అనే ఆరోపణ వేయడం అబద్ధపు సమాజబద్ధత.ఈ నివేదికల ఆధారంగా చూస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల విద్యార్థుల సాధారణ సామర్థ్యం 40 శాతానికి పరిమితమవుతుండటం ఆందోళన కలిగించే అంశమే. ఈ వర్గాలు నివసించే ప్రాంతాల్లోని పాఠశాలలు కూడా అదే స్థాయిలో వెనుకబడిన వసతులతో ఉండటం విశేషం కాదు. అంటే ఇది వ్యక్తిగత వైఫల్యం కాదు. ఇది వ్యవస్థాపరమైన అవమానకర నిర్లక్ష్యం ఫలితంగా చూస్తే తప్పు కాదు.ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత ప్రధాన సమస్య. నియమిత బోధనా సిబ్బంది లేకపోవడం, నియమించబడిన ఉపాధ్యాయులకు మరిన్ని పనులు అప్పగించటం, ముఖ్యంగా ఎన్నికల విధులు, జనగణన, సంక్షేమ పథకాల సమాచార సేకరణ వంటి నాన్-అకడమిక్ పని భారం ఎక్కువగా ఉండటంతో విద్యపై దృష్టి లేకుండా పోతుంది. రాష్ట్రంలోని వేలాది పాఠశాలల్లో ప్రధాన సబ్జెక్టుల (గణితం, విజ్ఞానం, ఇంగ్లీష్) టీచర్లే లేరు. ఇది చిన్న విషయం కాదు. ఇది పిల్లల భవిష్యత్తును నిర్వాకంలోకి నెట్టే బలమైన వ్యవస్థా లోపం.విద్యపై గంభీరమైన రాజకీయ చర్చ జరగకపోవడం ఎంతో విచారకరం. ఎన్నిసార్లు విద్యా సమస్యలపై మాట్లాడినా, దానిని ఓ రాజకీయ అజెండాగా తీసుకుని వ్యవస్థను బలోపేతం చేయాలన్న చిత్తశుద్ధి నాయకుల్లో కనిపించడం లేదు. నూతనంగా ఏర్పడే ప్రభుత్వాలు “గురుకులాలు, రెసిడెన్షియల్ స్కూళ్లు, కొత్త వసతులు” అంటూ ఓ ప్రకటన ఇస్తాయే కానీ, అన్నిటికన్నా మౌలికమైన బోధన మరియు టీచర్ల సమస్యపై గట్టి చర్యలు తీసుకోవడం జరగడం లేదు. విద్యారంగం గణనీయంగా నష్టపోతూ ఉంది.ప్రభుత్వ పాఠశాలల వనరుల తగ్గుదల, నాణ్యత లోపాల కారణంగా మధ్యతరగతి ప్రజలు ప్రైవేట్ విద్యాసంస్థల వైపు మొగ్గు చూపుతున్నారు. ఇది రెండు ఫలితాల దారితీస్తోంది: ఒకవైపు ప్రభుత్వ పాఠశాలలు మరింత నిర్లక్ష్యానికి గురవుతుండగా, మరోవైపు సామాన్య, పేద ప్రజలకు ఉన్న ఏకైక విద్యా అవకాశాలు తగ్గిపోతున్నాయి. దీనివల్ల విద్య ‘హక్కు’ కంటే ‘వస్తువు’గా మారిపోతోంది. ఇది న్యాయవ్యవస్థకే సమాజానికి తీరని ద్రోహం. Right to Education Act, 2009 ప్రకారం పిల్లలకు 6-14 ఏళ్ల వయస్సులో ఉచిత, విధివంచనలేని విద్య అందించాలని స్పష్టంగా పేర్కొంది. కానీ అసలు ఆ పాఠశాలలు పనిచేస్తున్న పద్ధతులు ఏమిటి? మూల్యాంకనం చేసే ముందు ఆ పాఠశాలల్లో టీచర్లు ఉన్నారా? బోధనా వసతులున్నాయా? మౌలిక వసతులున్నాయా? అన్నవిషయాలపై ప్రభుత్వాలు బాధ్యత వహించాల్సిన అవసరం ఉంది. లేకపోతే విద్యా హక్కు చట్టం అమలులోనే అర్థం రాదు.
టీచర్ల నియామకాలను వేగవంతం చేయాలి ఖాళీగా ఉన్న పదవులన్నింటికీ వెంటనే నియామకాలు చేపట్టాలి.
బోధన నాణ్యతపై దృష్టి పెట్టాలి ఉపాధ్యాయులకు నిరంతర శిక్షణ, మౌలిక సదుపాయాలు, బోధనోపకరణాలు అందించాలి.
పాఠశాల మౌలిక వసతులపై మరింత పెట్టుబడి పెట్టాలి గదులు, టాయిలెట్లు, తాగునీరు, విద్యుత్, ప్లేగ్రౌండ్లు వంటి అవసరాలు తప్పనిసరి చేయాలి.నిర్దిష్టమైన మూల్యాంకన విధానం రూపొందించాలి సామాజిక నేపథ్యాన్ని, వనరుల లభ్యతను పరిగణనలోకి తీసుకునే పద్ధతులపై కేంద్రం పనిచేయాలి.బహుళ తరగతుల బోధనను తొలగించాలి ఒక టీచర్, మూడు తరగతుల పిల్లల బోధన వంటి అసంభవ విధానాన్ని నివారించాలి.విద్యను రాజకీయ అజెండాగా మార్చాలి విద్యారంగ సమస్యలు ఎన్నికల మేనిఫెస్టోల్లో కీలక అంశంగా ఉండాలి.విద్యార్థులు వెనుకబడ్డారనే వాదనను నైతికతతోనూ, సామాజికంగా భావించాల్సిన అంశంగా మలచాలి. సమాజంలోని వనరుల పంపిణీలో అసమానతలు, విద్యాపరంగా ప్రాథమిక వసతులలో తేడాలు, టీచర్ల కొరతుఇవన్నీ కలిసే విద్యార్థులపై చూపే తక్కువ నమ్మకానికి కారణమవుతున్నాయి. పిల్లల మీద నెపం మోపే ముందు, పాఠశాలల పరిస్థితులు చూసి మాట్లాడే సంస్కృతి రాజకీయాల్లోనూ, విద్యా పాలనలోనూ రావాలి. లేకపోతే మరో తరం విద్యావిహీనంగా, అవకాశాల్లేని జీవితాలతో, సమాజానికి మరొక భారంగా మిగిలిపోతుంది. ఇది మనమంతా కలిసి చర్చించాల్సిన అత్యవసర సమస్య. ఇకనైనా విద్యార్థులపై కాదు, వ్యవస్థపైనే నుదిటి వేయాలి.

# ప్రమాదంలో కోయ భాష!

## కోయ భాషతోనే కోయ జాతికి మనుగడ..!!



ప్రపంచంలో ఎన్నో జాతులు, కోట్లాది మనుషులు, వేలాది భాషలు. ఒక్కొక్క దేశానికి ఒక దేశ భాష ఉంటే ఆ దేశంలో అనేక రాష్ట్రాలు, ప్రతి రాష్ట్రానికి ఒక రాష్ట్ర భాష, ప్రతి రాష్ట్రంలో జిల్లాలు, జోన్లు, డివిజన్లు, మండలాలు, పంచాయతీలు, గ్రామాలుగా విభజించబడి ఉన్నాయి. ప్రపంచం మొత్తం ఉన్న మానవజాతి ఒకటే అయినప్పటికీ భౌగోళిక స్వరూపం ఆధారంగా ఆయా ప్రాంతంలోని వాతావరణ పరిస్థితులు అనుగుణంగా మానవజాతి పరిణామం చెందింది. మనిషి ఆదిమ జాతిగా ఉన్నప్పుడు మొదటగా తన ఆహారం, అవసరాల కోసం ఒకచోట నుంచి మరొక చోటకి వలస పోతూ ఉండేవారు. ఈ క్రమంలో మానవ మేదస్సు పరిణామం, అభివృద్ధి చెందుతూ మనిషి వినూత్నంగా ఆలోచించడం మొదలుపెట్టాడు. ఆ క్రమంలోనే విడివిడిగా జీవించే జాతులు ఒకచోటగా గుంపులుగా నివసించే పరిస్థితికి వచ్చాయి. మొదటిలో ఆదిమానవుడు ఇతర వ్యక్తుల తోటి ఒకరికొకరు సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకోవటానికి ఒక రకమైన శబ్దాలతోటి సైగలు తోటి వారి మధ్య భావాలను పంచుకునేవారు. ఈ క్రమలోనే మనిషి స్వర పేటికలో మార్పులు రావటం ఒక గుంపులో నివసించే మానవజాతి ఒక రకమైనటువంటి శబ్దాన్ని సృష్టించటం, దానిని ఒక సమాచారానికి సంకేతంగా ఉపయోగించుకుంటూ చివరికి ఒక క్రమబద్ధమైన మాటను మాట్లాడగలిగాడు. ఇవన్నీ కూడా మానవమేధస్సులోని జరిగిన పరిణామ క్రమంలోని పురోగతులు. ఇలా ప్రపంచ నలుమూలల విస్తరించిన మానవజాతి ఒక్క గుంపుగా ఒక్కో ప్రాంతంగా చివరికి ఒక్కో దేశంగా ఏర్పడ్డాయి. ఇలా భూగ్రహం మీద కేవలం 30 శాతం భూమి ఉండే ప్రాంతంలో సుమారుగా 200 దేశాలకు పైగా ప్రస్తుతం ఏర్పడి ఉన్నాయి. దేశాల సంఖ్య తక్కువ అయినప్పటికీ మానవజాతుల యొక్క భిన్నత్వం నైసర్గిక స్వరూపం భౌగోళిక పరిస్థితులు ఆధారంగా ప్రపంచం మొత్తం పదివేలకు పైగా భాషలు ఉనికిలో వచ్చాయి. ఇలా ఏర్పడిన భాషలు ఆయా భాషలకు లిపిలు ఆయా జాతులు వారు కనిపెట్టి వాటిని ఒక క్రమబద్ధంగా మాట్లాడటం అనుసరించడం వలన ఈరోజు లిపి ఉన్న భాషలు మనుగడ కొనసాగిస్తున్నాయి. అలాగే లిపి ఉన్న భాషల్లో ఆధునిక నాగరికత నూతన అభివృద్ధి సాధ్యపడింది. అయితే లిపిలేని కొన్ని వేల భాషలు కాలగర్భంలో కలిసిపోయాయి. ఇందులో 90 శాతం పైగా భాషలు ఆదిమ సంస్కృతిని ఆదిమ నాగరికతను పాటిస్తున్న జాతులవే. ఇప్పుడు అంతరించిపోయే భాషల్లో కోయ భాష నిలిచింది. డార్విన్ పరిణామక్రమ సిద్ధాంతం ప్రకారం చూస్తే సర్వైవల్ ఆఫ్ ది ఫిట్నెస్ పుస్తకం ఆధారంగా మనుగడు కోసం పోరాడే జీవులే తర్వాత తరాలలో మిగిలి ఉంటాయి. అంటే మనుగడ కూడా భాష పై ఆధారపడి ఉంటుంది. భాష అనేటటువంటిది సంస్కృతిలో ఒక భాగం. ప్రపంచంలో అనేక రకాల భిన్న సంస్కృతులు ఉన్నాయి. అయితే భారతదేశ విషయానికొస్తే మిగిలిన ప్రపంచంతో పోలిస్తే భారతదేశంలో విభిన్న



సంస్కృతులు కాస్త ఎక్కువే. కారణం ఈ దేశంలో ఉండే ఆదివాసీలు వాళ్ళ సంస్కృతి, ఆధునిక నాగరికతలో బ్రతుకుతున్న మానవజాతులతో పోలిస్తే ఆదిమ నాగరికత జీవిస్తున్నటువంటి ఆదివాసీల జీవనశైలి విభిన్నమైనది. ఆదివాసుల సంస్కృతి ఇతర సంస్కృతలతో మిళితం కాదు. అయితే ఆదివాసి సంస్కృతి విచిన్నమైతే ఆదివాసి మనుగడ వారి ఉనికి, అస్తిత్వం ప్రమాదంలో పడుతుందని బ్రిటిష్ పాలనలోనే కనుక్కున్న బ్రిటిష్ పాలకులు ఆదివాసి ప్రాంతాల్లోకి ఇతర జాతీయులు చొరబడకుండా ఎన్నో చట్టాలు ఎన్నో హక్కులు కల్పించబడి ఉన్నారు. అయితే స్వాతంత్రం తర్వాత భారత ప్రభుత్వం ఆదివాసుల సంస్కృతి పరిరక్షణకై పెద్దగా చర్యలు తీసుకోలేదు. ఆదివాసీ స్వతంత్ర పోరాట అమరవీరుల త్యాగాల ఫలితంగా, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కృషితో ఆదివాసుల రక్షణ సంక్షేమం అభివృద్ధి కోసం భారత రాజ్యాంగంలో ఐదవ, ఆరవ షెడ్యూల్నీ రచించి ఎన్నో హక్కులు కల్పించబడి ఉన్నారు. అయితే దేవుడు వరమిచ్చిన పూజారి కరుణించనట్లు స్వతంత్రం అనంతరం భారత పాలకులు ఆదివాసీల యొక్క రక్షణ కోసం ఉన్న చట్టాలను అమలు చేయలేదు. హక్కులను దక్కేలా చేయలేదు. దీని మూలాన ఏజెన్సీ ప్రాంతాల్లోకి నాన్ ట్రైబల్స్ విపరీతంగా వలసలు వచ్చి ఆదివాసి ప్రాంతంలో ఉండే ఖనిజ సంపదను భూములను అడవి సంపదను మరియు ఇతర వనరులను దోచుకోవటం మొదలుపెట్టారు. అంతేకాక ఆదివాసి భూభాగంలోని స్థిష్ట వేసి స్థిరనివాసాలు వేసుకొని స్థిర వ్యాపారాలు క్రయవిక్రయాలు మొదలుపెట్టాడు. వీటన్నిటికీ ఐదవ షెడ్యూల్ భూభాగంలో నిషిద్ధం ఉన్నప్పటికీ పాలకులు ఏజెన్సీలోని ఖనిజ సంపదను దోచుకోవడానికి ఆదివాసీ ప్రాంతాల్లో నాన్ ట్రైబల్స్ కు సకల సౌకర్యాలు కల్పించి అన్ని రకాల మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసి ఏజెన్సీలో పెంచి పోషించారు. నేడు విద్యుత్, వైద్యం, విద్య అందని ఎన్నో ఆదివాసి గుడాలు ఉన్నాయి కానీ, ఆదివాసి ప్రాంతాల్లో ఉన్న నాన్ ట్రైబల్స్ గ్రామాల్లో ఏ ఒక్క కొరత లేదు, నాన్ ట్రైబల్స్ ఉండటానికి అన్ని రకాల వసతులు మంచినీరు విద్య వైద్యం రహదారు సౌకర్యాలు పుష్కలంగా కల్పించారు. కానీ మాతృభూమిలో మాత్రం ఆదివాసులకు మౌలిక సదుపాయాలు రాజ్యాంగ ఫలాలు అందరిని ద్రాక్షగా మిగిలిపోయాయి. ఆదివాసి భూభాగంలోకి ఎప్పుడైతే నాన్ ట్రైబల్స్ వలసలు మొదలయ్యాయో అప్పుడే ఆదివాసుల మనుగడ ప్రమాదంలో పడింది, సంస్కృతి విచ్చిన్నమైసాగింది, సంస్కృతిలో భాగమైన కోయ భాష తోపాటు ఇతర ఆదమ తెగల భాషలు అంతరించిపోయే ప్రమాదంలో పడిపోయాయి. మనిషి పరిణామక్రమం ఇంతగా మార్పు చెందడానికి ప్రధాన కారణం అతని యొక్క అస్తిపంజరం, అస్తిపంజరం కారణంగానే ఏ ఇతర జీవికి లేని తెలివితేటలు మనిషికి వచ్చాయి. అలాగే ప్రతి మానవజాతికి అస్తిపంజరం లాంటిది తన అస్తిత్వం. మనిషి అస్తిపంజరం లేకుంటే ఎలా మారిపోతాడో, మనుగడ సాగిస్తున్నటువంటి మానవజాతులకు కూడా అస్తిత్వం లేకుంటే ఆయా జాతుల పరిస్థితి కూడా అంతే. ఇక్కడ కోయ తెగకు ప్రధాన రక్షణ తన అస్తిత్వం. తన అస్తిత్వానికి ప్రధాన రక్షణ తన ఉనికి. తన ఉనికి ప్రధాన రక్షణ తన మనుగడ. తన వనగడికి ప్రధాన రక్షణ తన సంస్కృతి. ఆ సంస్కృతిలో భాగమైన భాషే కోయ భాష. కోయ జాతి కోయ భాష మాట్లాడుతుంది కాబట్టే ఆ జాతికి కోయ తెగ గా పేరు వచ్చింది. మరి కోయ భాష మాట్లాడకపోతే వారు కోయ తెగ, కోయ జాతి గా ఎలా పిలవబడతారు.? ఎలా గుర్తించ బడతారు!?. కులాలు అనేటటువంటివి మనిషి మూర?త్వంతో పెట్టుకున్న విభజన, కానీ జాతులు పుట్టుక అనేటటువంటిది వారు మాట్లాడే భాష వాళ్ళ సంస్కృతిలో భాగంగా ఏర్పడినవి. కానీ నేడు అనేక కులాలు వారు వారి జాతి అస్తిత్వం కోసం పోరాటం చేయకుండా కులం పేరు కోసం కొట్టుకుంటున్నారు. కులం పోయిన మనిషి బతకగలడు కానీ జాతుల అస్తిత్వాలు పోతే తమ జాతుల భవిష్యత్తు కాలగర్భంలో కలిసిపోవడం కాయం. నేడు ప్రధానంగా కోయ జాతిలో జరుగుతున్న ప్రమాదకరమైనటువంటి సంఘటన ఇదే. కోయ జాతి ప్రాంతాల్లోకి గిరిజనయేతురుల వలసలు పెరిగి క్రమంగా వాళ్ళ జనాభా శాతం పెరగటంతో, కోయ జాతి జనాభా తగ్గుతూ వచ్చింది. ఈ క్రమంలో గిరిజనేతరులు వారి వ్యాపార స్వలాభం కోసం వారి మనుగడ కోసం కోయ భాషను నేర్చుకుంటే, కోయ జాతి వారు మాత్రం గిరిజనేతరుల సంస్కృతి, భాష మత్తులో పడిపోయారు. కొత్త భాషలు నేర్చుకోవటంలో తప్పులేదు కానీ తన అస్తిత్వానికి మూలాధారమైనటువంటి కోయ భాషను వీడి ఇతర భాషలపై మోజు పెంచుకొని కోయ భాషను పూర్తిగా మర్చిపోయి తమ పిల్లలకు కూడా కోయ భాషను నేర్పించకుండా పరాయి భాషలపై ఆధారపడుతూ, పరాయి భాషలతోనే విద్యను అభ్యసించడం వలన కోయ జాతి వినాశనానికి కోయలే నాంది పలికారు. ఈ విషయంపై ప్రభుత్వాలు ఆలోచన చేయవలసిన అవసరం ఉంది. కోయ జాతి నివసించే ప్రాంతాలలో, కోయలకు వారి ప్రాంతాల్లో ఉండే ప్రాథమిక పాఠశాలలో కోయ భాషలో బోధన అందించటం అనివార్యం. అలాగే కోయ జాతి కూడా మేల్కొని తన మాతృభాష అయిన కోయ భాషను వారు మాట్లాడుతూనే వారికి పుట్టే భావితరాలకు కూడా కోయ భాషను కోయ సంస్కృతిని నేర్పించాల్సిన ప్రధాన బాధ్యత ఉంది. హక్కులు అడిగేవారికి బాధ్యతలు కూడా తెలియాలి. తమ జాతి ఉనికి కోసం ఆలోచించలేని వాడికి భారత రాజ్యాంగంలోని హక్కులు కావాలని అడిగే హక్కు లేదు. ప్రభుత్వాలకు కావలసింది కూడా ఇదే. ఆదివాసీలు తమ సంస్కృతిని ఎప్పుడు వదిలిపెడతారు, ఎప్పుడు పరాయి సంస్కృతిలో విలీనమై పోతారో అప్పుడు ఆదివాసులకు రాజ్యాంగం కల్పించిన చట్టాలు తొలగించబడతాయి. హక్కులు కోల్పోబడతాయి. భూమి నీరు అడివి అందులోని వనరులు కోసం ఆదివాసి పూర్వీకులు ఎంతోమంది పోరాటం చేసి వీర మరణం పొందారు. అంతేకాక ఈ దేశం పరాయి పాలకుల చేతిలో ఉన్నప్పుడు స్వరాజ్యం కోసం మొట్టమొదటిగా పోరాటం చేసింది కూడా ఆదివాసులు. ఆనాడు వారెవరు కూడా చదువుకోలేదు. చదువు లేని ఆ రోజుల్లోనే ఆదిమ నాగరికతతోనే ఆదిమ సంస్కృతి తోనే ఆదివాసులు వారి యొక్క మనుగడ కోసం, స్వతంత్రం కోసం పోరాటం చేస్తే వాటి ద్వారా వచ్చిన హక్కులను అనుభవిస్తూ నేడు ఎన్నో చదువులు చదివి ఉద్యోగాలు చేస్తూ ఆదివాసీలు వారి సంస్కృతిని వారే నాశనం చేసుకుంటున్నారు. దీని నుండి కోయ జాతిని మరియు దేశంలోని అన్ని ఆదివాసి తెగల భాషల సంరక్షణ కోసం ఆదివాసీ పెద్దలు ఐక్యం అయ్యి 2018 జూలై 21న ఢిల్లీలో జరిగిన సదస్సు నిర్వహించారు. ఆరోజునే విశ్వ కోయ( గోండి) భాషా దినోత్సవం జూలై 21ని ఏర్పాటు చేశారు. అప్పటినుండి ప్రతి సంవత్సరం జూలై 21న విశ్వ కోయ ( గోండి) భాష దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుంది. కావున కోయ జాతి వారు ఒక్క జూలై 21న రోజు మాత్రమే భాషా సంబరాలు చేసుకోకుండా ప్రతి రోజూ కూడ తమ కుటుంబీకులతో కోయ భాషలోనే మాట్లాడి, పుట్టే వారి బిడ్డలతో కూడ కోయ భాషే మాట్లాడాలి, అలాగే ప్రభుత్వాలు కూడా కోయ భాషలోనే ప్రాథమిక విద్య బోధన జరపాలి కోయ బాషా ఉపాధ్యాయులను ప్రతి పాఠశాలలో నియమించాలి. కోయ భాషతోపాటు ఇతర ఆదివాసి తెగల భాషలను 8వ షెడ్యూల్లో చేర్చి ప్రత్యేక గుర్తింపు ఇవ్వాలి. అప్పుడే కోయ భాష మరియు ఇతర ఆదివాసి భాషలు మనగడలో ఉంటాయి, రక్షించబడతాయి. మరియు కోయ జాతి అభివృద్ధి చెందుతుంది. లేకుంటే కాలగర్భంలో కలిసిపోయిన ఎన్నో జాతుల, భాషల సరసన కోయ భాష, కోయ జాతి మిగిలిపోతుంది. భవిష్యత్తులో కోయ జాతి ఉండేది అని భావితరాలు పుస్తకాలలో చదవటం కూడా మనం చూస్తామో చూడమో తెలియదు. కావున కోయ జాతి బిడ్డలు మేలుకోని జాతి మనుగడ కోసం కోయ భాషను రక్షించుకోవాలి.


-కుంజా శ్రీను
ఆదివాసి సంక్షేమ పరిషత్
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
సెల్: 7995036822


(జూలై 21 విశ్వ కోయ (గోండి) భాషా దినోత్సవం సందర్భంగా)

## చినుకులా ప్రేమగా

చినుకులా చిన్నగా మొదలైన ప్రేమా,
నువ్వు నవ్విన ప్రతిసారీ వర్షమవుతుంది.

నిశ్శబ్దంలో ముద్దుగా విరబూసిన మాట,
నీ ఎదలో తడిగా నిలవాలనుకుంటుంది.

ఒక చూపు పదాలకంటే తక్కువైనా,
ఆ చూపే నా లోకమై మిగిలిపోతుంది.

చినుకులా తడిచిన నీ పేరు,
నా హృదయ స్పందనలో పరిమళిస్తుంది.

## వాన చినుకుల జ్ఞాపకాలు

చినుకులు పడ్డాయంటే -మట్టి తడి కాదు,
మనసు తడవాలి.
గాలి కోటల్లో దాచుకున్న జ్ఞాపకాల
తలుపులు తెరుచుకోవాలి.

నీవు నన్ను చూసిన ఆ క్షణం,
వానలో తడిచిన చిరునవ్వుల రేకలపై
ఇంకా నీ స్వరమే వినిపించాలి

మాటలు మాట్లాడని మాటల మధ్య,
చేతిలో పడిన చినుకు ముత్యమై
నా హృదయంలో మెరవాలి

వాన చినుకులతో నువ్వు నేను నడిచిన క్షణాలు
మళ్ళీ నిన్ను తలచుకుంటూ నడిచే ప్రతి అడుగులో,
నీ అడుగుల సవ్వడే గుర్తుకు రావాలి

వీధుల్లో దాగిన ఆ చివరి చూపు,
ఆమె వెంట పడే చినుకులు,
చినుకుల వెనుక వచ్చే శబ్దం-
ఇవన్నీ కలిపితే - అదే నా ప్రేమ జ్ఞాపకం?


ఈ రోజు కూడా,
చినుకులు పడిన ప్రతిసారి -
నీవు కూడా జారిపోతావు నా జ్ఞాపకాల్లో

-షహనాజ్




భక్తి

## కష్టాల్లో సహనం



కష్టం వెనుక నిశ్చయంగా సుఖం ఉంటుంది. ఏ ఒక్కరి మీదా వారు భరించేగలిగేదానికన్నా ఎక్కువ భారాన్నీ, బాధ్యతను అల్లాహ్ మోపడు” అని అంతిమ దైవప్రవక్త మహమ్మద్ ఒక సందర్భంలో చెప్పారు. దానికి ఉదాహరణగా పేర్కొనే కథ ఇది. ఒక ఊరిలో ఒక బాలుడు ఉండేవాడు. అతను ఊరి చివర్లో ఉండే పాఠశాలలో చదివేవాడు. అతనికి ప్రకృతి అంటే చాలా ఇష్టం.ఒక రోజు అతని ఉస్తాద్ (గురువు) పిల్లలకు పాఠం చెబుతూ… “తను సృష్టించిన ప్రతిదానిలో అల్లాహ్ ఒక హిక్మత్ (జ్ఞానం) ఉంచాడు. దాన్ని మనం కచ్చితంగా గమనించాలి” అని బోధించారు. ఈ మాటలు ఆ బాలుడి మనస్సులో బలంగా నాటుకుపోయాయి. ఆ రోజు సాయంత్రం తన ఇంటి దగ్గర ఉన్న తోటలోకి వెళ్ళాడు. అతనికి ఒక పట్టుపురుగు కనిపించింది. ఆ పురుగు తన చుట్టూ ఒక గూడు తయారు చేసుకుంటోంది. ఆ బాలుడికి చాలా ఆశ్చర్యం కలిగింది. ‘ఈ పురుగు ఇలా ఎందుకు చేస్తోంది? ఆ తరువాత దాని నుంచి బయటకు రావడానికి ఎందుకు అన్ని కష్టాలు పడుతోంది?’ అని ఆలోచించాడు.కొద్ది రోజులకు ఆ పురుగు పెద్దదయింది. రెక్కలు రావడం కోసం శ్రమ పడుతోంది. ఈ దశను గమనించిన ఆ బాలుడి హృదయం చలించిపోయింది. దానికి సాయం చెయ్యాలనుకున్నాడు. దాని చుట్టూ ఉన్న గూడును (కోకూన్) ఒక చిన్న కత్తెరతో మెల్లగా కత్తిరించాడు. అప్పుడు ఆ పురుగు బయటకు వచ్చింది. కానీ రెక్కలు బలహీనంగా ఉండడంతో ఎగరలేకపోయింది. కొద్దిసేపటికే ప్రాణం కోల్పోయింది. ఆ బాలుడు తీవ్రమైన దుఃఖంలో మునిగిపోయాడు. మర్నాడు బడికి వెళ్ళి… తను చేసిన పనిని గురువుకు చెప్పాడు.
అప్పుడు ఆ గురువు “నాయనా! ఇలాంటి ప్రతి శ్రమలో అల్లాహ్ జ్ఞానాన్ని ఉంచాడు. ఆ పురుగు తన శరీరాన్ని ఒత్తిడి చేసి బయటకు రావడం ద్వారా దాని రెక్కలకు బలం వస్తుంది. నువ్వు చేసిన సాయం నీకు దయగా కనిపించవచ్చు. కానీ అది సాయం కాదు. అల్లాహ్ కొన్ని పరీక్షల ద్వారా మనల్ని బలోపేతం చేస్తాడు. ఆ సమయంలోమనం సహనం చూపిస్తే మనం బలంగా రూపుదిద్దుకుంటాం” అని వివరించారు. ‘ప్రతి కష్టం మనకోసం అల్లాహ్ పెట్టే ఒక పరీక్ష, ఒక బహుమానం’ అనే ‘దివ్య ఖుర్‌ఆన్’ వాక్యాలను చదివి వినిపించారు. ‘కష్టాల్లో సహనం చూపించేవారికి అల్లాహ్ మేలు చేస్తాడు’ అనే విషయం ఆ బాలుడికి అర్థమయింది. గురువుకు సలామ్ చేసి ఇంటికి బయలుదేరాడు.



నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
9
హైదరాబాద్
సోమవారం
21 । జులై । 2025

# బీపీ, షుగర్ మందుల్లో నాణ్యత కరువు!



**న్యూఢిల్లీ-నవభూమి::** మధుమేహం, బీపీ మందులు, యాంటీ బయాటిక్స్, విటమిన్ సప్లిమెంట్లు నిర్దేశిత నాణ్యతా ప్రమాణాలకు తగినట్లుగా లేవని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నియంత్రణ వ్యవస్థలు గుర్తించాయి. సుమారు 185 ఔషధాలు ప్రామాణిక నాణ్యత లేనివి (ఎన్ఎస్క్యూ) అని వెల్లడించాయి. ప్రతి నెలా కొన్ని బ్యాచ్‌ల మందుల తనిఖీల్లో భాగంగా నిర్వహించిన తనిఖీల్లో ఈ వివరాలు వెల్లడయ్యాయని తెలిపాయి.

కేంద్ర నియంత్రణ సంస్థ గుర్తించినవి: డెక్సామెథాసోన్ సోడియం ఫాస్ఫేట్ ఇంజెక్షన్ (యాంటీ బయాటిక్), అస్కోర్బిక్ యాసిడ్ ఇంజెక్షన్ (విటమిన్ సీ సప్లిమెంట్), అడ్రెనలైన్ బిటార్‌ట్రేట్ ఇంజెక్షన్, ఒండన్‌సెట్రాన్ ఇంజెక్షన్, జెంటామైసిన్ ఇంజెక్షన్ ఉన్నాయి. డైక్లోఫెనాక్ సోడియం ఇంజెక్షన్ వయల్‌లో కొన్ని లోపాలు కనిపించాయి. కొలెస్టిరమైన్, సోడియం పోలిస్టిరెన్ సల్ఫోనేట్‌లలో కూడా తేమ పరీక్షలో లోపాలు కనిపించాయి.

రబెప్రజోల్ సోడియం ఇంజెక్షన్ మూడు బ్యాచ్‌లలో పర్టిక్యులేట్ మ్యాటర్ ట్రానెక్సమిక్ యాసిడ్ ఇంజెక్షన్‌లో కూడా సమస్యలను గుర్తించారు. హై బ్లడ్ షుగర్‌కు చికిత్స కోసం వాడే గ్లిపిజైడ్, మెట్‌ఫోర్మిన్ మాత్రలలో డిస్క్రిప్షన్ ఎర్రర్ కనిపించింది. కాల్షియం అస్పర్టేట్, కాల్షియంఒరోటేట్, కాల్సిట్రియోల్ మినరల్స్, విటమిన్ ట్యాబ్లెట్స్‌లలోని రెండు బ్యాచ్‌లు మూల్యాంకనలో విఫలమైనట్లు రెగ్యులేటరీ సంస్థలు ప్రకటించాయి. మార్టిన్ అండ్ బ్రౌన్ బయోసైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ తయారు చేసిన కాల్షియం గ్లూకోనేట్ ఇంజెక్షన్‌లో పర్టిక్యులేట్ మ్యాటర్ ఉంది.

# ఒకరికి నిప్పు.. మరొకరిపై డిజిటల్ రేప్

## బీజేపీ పాలనలోని రాష్ట్రాల్లో మహిళలకు భద్రత కరువు

## ఎంపీలోని ఇండోర్‌లో బాలుడిపై టీనేజర్ల లైంగిక దాడి

**భువనేశ్వర్-నవభూమి:** బీజేపీ పాలిత ఒడిశా, మధ్యప్రదేశ్, ఉత్తర్‌ప్రదేశ్, హర్యానాలలో మహిళలకు, బాలికలకు భద్రత కరువవుతున్నది. వారిపై దాడుల ఘటనలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. తాజాగా ఒడిశాలోని పూరి జిల్లాలో శనివారం గుర్తు తెలియని కొందరు దుండగులు ఓ 15 ఏండ్ల బాలికకు నిప్పంటించారు. 70 శాతం కాలిన గాయాలతో విషమ పరిస్థితిలో ఉన్న బాధితురాలిని భువనేశ్వర్‌లోని ఎయిమ్స్‌కి తరలించినట్లు అధికారులు తెలిపారు. బలంగా పోలీసు స్టేషన్ పరిధిలోని బమాబర్ గ్రామంలో శనివారం ఉదయం 9 గంటల ప్రాంతంలో ఈ ఘటన జరిగింది. బాలిక తన స్నేహితురాలి ఇంటికి వెళుతుండగా మోటారు సైకిల్‌పై వచ్చిన ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులు ఆమెను బలవంతంగా భార్గవీ నది ఒడ్డుకు తీసుకెళ్లి ఆమెపై పెట్రోల్ వంటి ఇంధనం చల్లి నిప్పు పెట్టినట్లు పోలీసులు తెలిపారు.

బలంగా పోలీసు స్టేషన్ నుంచి 5-7 కిలోమీటర్ల దూరంలోని నువాగోపాల్‌పూర్ బస్తీలో ఆ బాలిక నివసిస్తోంది. ఆమె ఇంటికి సంఘటనా స్థలికి మధ్య 1.5 కిలోమీటర్ల దూరం ఉంటుందని అధికారులు వివరించారు. బాలికకు నిప్పు పెట్టిన తర్వాత దుండగులు అక్కడి నుంచి పరారయ్యారని వారు చెప్పారు. బాలికను కాపాడిన స్థానికులు పిపిలీ ప్రభుత్వ దవాఖానలో చేర్పించగా అక్కడి నుంచి భువనేశ్వర్ ఎయిమ్స్‌కి తరలించారు. బాధితురాలి వైద్య చికిత్స ఖర్చులను ప్రభుత్వం భరిస్తుందని ఉప ముఖ్యమంత్రి, మహిళా, శిశు సంక్షేమ శాఖ ఇన్‌చార్జ్ మంత్రి ప్వరతవీ పరీదా తెలిపారు.

**చిన్నారిపై స్కూల్ డ్రైవర్ అమానుష దాడి**

ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలో దారుణం జరిగింది. నాలుగేళ్ల చిన్నారిపై ఆమె చదువుకుంటున్న స్కూల్ వ్యాన్ డ్రైవర్ డిజిటల్ రేప్‌కు పాల్పడ్డాడు. నిందితుడు మొహమ్మద్ అరీఫ్‌పై కేసు నమోదు చేసిన పోలీసులు అతడిని అరెస్ట్ చేశారు. అలాగే, చిన్నారి చదువుతున్న కిడ్జీ స్కూల్ మేనేజర్ సందీప్ కుమార్‌పై పోక్సో, అట్రాసిటీ సహా వివిధ సెక్షన్ల కింద కేసు నమోదైంది. ప్రైవేటు భాగాల్లో నొప్పిగా ఉందని బాలిక తన తల్లితో చెప్పడంతో విషయం వెలుగులోకి వచ్చింది. వెంటనే చిన్నారిని దవాఖానకు తరలించగా పరీక్షించిన వైద్యులు ఆమె ప్రైవేటు భాగాలపై గాయాలైనట్టు గుర్తించారు. మర్మావయవంలో ఏదో చొప్పించేందుకు ప్రయత్నించినట్టు వైద్యులు నిర్ధారించారు. దీంతో వెంటనే బాలిక తల్లి స్కూల్ ప్రిన్సిపాల్‌కు ఫిర్యాదు చేశారు.

రెండు రోజులుపాటు వేచి చూసినా ఎలాంటి ఫలితం లేకపోగా, ఫిర్యాదు చేస్తే చిన్నారి జీవితం పాడవుతుందని ఆయన తమను బెదిరించారని బాలిక తల్లి పోలీసులకు చేసిన ఫిర్యాదులో పేర్కొన్నారు. అంతేకాదు, రెండు రోజుల తర్వాత మళ్లీ అదే డ్రైవర్‌ను తమ కూతురిని స్కూల్‌కు తీసుకెళ్లేందుకు పంపారని తెలిపారు. తాను అతడితో వాగ్వివాదానికి దిగితే స్కూల్‌లో అందరి ముందే తనను బెదిరించాడని తెలిపారు. స్కూల్ యాజమాన్యం కూడా పోలీసులకు ఫిర్యాదు చేయవద్దని కోరిందని పేర్కొన్నారు. మర్మావయవాల్లోకి వేళ్లు కానీ, బొమ్మలు కాని చొప్పించడాన్ని డిజిటల్ రేప్ అంటారు. 'డిజిటల్' అనే పదం చేతి వేళ్లు, లేదా కాలి వేళ్లను సూచిస్తుంది. దీనిని కూడా లైంగిక దాడిగానే పరిగణిస్తారు.

**ప్రొఫెసర్ల వేధింపులు భరించలేక వైద్య విద్యార్థిని ఆత్మహత్య**

హర్యానాలోని గ్రేటర్ నోయిడాలోని ఓ ప్రైవేట్ యూనివర్సిటీలో విషాదం చోటుచేసుకున్నది. ఢిల్లీలోని గురుగ్రామ్‌కు చెందిన జ్యోతి శర్మ అనే బీడీఎస్ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని శుక్రవారం రాత్రి ఆ యూనివర్సిటీ హాస్టల్ గదిలో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నది. ఇద్దరు ప్రొఫెసర్లతోపాటు ఆ యూనివర్సిటీ అధికారులు చాలా కాలం నుంచి తనను మానసికంగా వేధిస్తున్నారని, వారి వేధింపులు భరించలేకనే ఆహత్మహత్య చేసుకుంటున్నానని జ్యోతి శర్మ తన సూసైడ్ నోట్‌లో పేర్కొన్నట్టు తెలుస్తున్నది. యూనివర్సిటీలోని ఇద్దరు అధ్యాపకులను అరెస్టు చేశామని గ్రేటర్ నోయిడా అదనపు డీసీపీ సుధీర్ కుమార్ వెల్లడించారు. వారిని సస్పెండ్ చేసినట్టు వర్సిటీ అధికారులు తెలిపారు.

**బాలుడితో బలవంతంగా అసహజ శృంగారం**

మధ్యప్రదేశ్‌కు చెందిన ఇండోర్‌లోని ఓ పాఠశాలలో 13 ఏళ్ల బాలుడిపై ఇద్దరు టీనేజర్లు లైంగిక దాడికి పాల్పడ్డారు. 16, 17 సంవత్సరాల వయసున్న ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు శనివారం పోలీసు అధికారులు తెలిపారు. స్కూలు ప్రాంగణంలోని మైదానంలో ఆడుకుంటున్న బాలుడిపై ఇద్దరు బాలురు బలవంతంగా అసహజ శృంగారానికి పాల్పడినట్లు వారు తెలిపారు. బాధిత విద్యార్థి తల్లిదండ్రుల ఫిర్యాదుతో ఈ ఘటన వెలుగు చూసింది. నిందితులు స్థానికులేనని పోలీసులు ధ్రువీకరించారు. వారిని జువైనల్ కరెక్షన్ హోంకు తరలించారు. పోక్సో చట్టం కింద కేసు నమోదైంది. తమ కొడుక్కి వైద్య పరీక్షలు నిర్వహించడంలో తీవ్ర జాప్యం జరిగిందని బాధితుడి తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఈ సమావేశాల్లో అన్ని అంశాలపై చర్చిస్తాం: కిరణ్ రిజిజు

**న్యూఢిల్లీ-నవభూమి:** పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు సజావుగా సాగేందుకు కేంద్రం ప్రయతిస్తుందని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు వెల్లడించారు. అందులో భాగంగా ఆపరేషన్ సింధూర్‌తో సహా ప్రతిపక్షాలు లేవనెత్తే అన్ని కీలక అంశాలకు కేంద్రం సమాధానమిస్తుందని ఆయన స్పష్టం చేశారు. జస్టిస్ యశ్వంత్ వర్మపై అభిశంసన తీర్మానాన్ని సైతం ఈ సమావేశాల్లో ప్రవేశ పెడుతున్నట్లు తెలిపారు. ప్రతిపక్షాలు అడిగిన ప్రతి ప్రశ్నకు ప్రభుత్వం స్పష్టమైన సమాధానమిస్తుందన్నారు. పార్లమెంట్ సమావేశాలు సోమవారం నుంచి అంటే.. జులై 21వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో ఆదివారం న్యూఢిల్లీలో మంత్రి కిరణ్ రిజిజు అధ్యక్షతన రాజకీయ పార్టీల నేతలతో అఖిల పక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశం అనంతరం మంత్రి కిరణ్ రిజిజు విలేకర్లతో మాట్లాడుతూ.. ఈ సమావేశాలు సజావుగా సాగేందుకు సహకరించాలని ఈ సందర్భంగా ప్రతిపక్షాలకు ఆయన సూచించారు. ఆపరేషన్ సింధూర్ నిలిపివేయడానికి తానే కారణమంటూ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ పలుమార్లు స్వయంగా ప్రకటించారు. ఈ అంశంపై సైతం సభలో చర్చిస్తామని వెల్లడించారు. ఈ సమావేశాల్లో ప్రధాని నరేంద్ర మోదీ సైతం పాల్గొంటారని చెప్పారు. ఇక ఈ వర్ష కాల సమావేశాల్లో ఆమోదం కోసం 17 బిల్లులు ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. పార్లమెంట్ పద్ధతులు, విలువలు తగ్గకుండా.. ఈ సమావేశాల్లో చర్చలు నిర్వహించడానికి తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. ఈ అఖిల పక్ష సమావేశం నిర్మాణాత్మకంగా జరిగిందన్నారు. ఈ సమావేశానికి 51 రాజకీయ పార్టీలకు చెందిన 54 మంది నేతలు పాల్గొన్నారని వివరించారు. ఆ జాబితాలో ఎన్డీయే, ఇండియా బ్లాక్‌తోపాటు స్వతంత్ర ఎంపీలు సైతం హాజరయ్యారన్నారు. ఈ వర్షా కాల సమావేశాలు ఆగస్ట్

# పహల్గాం ఉగ్రవాదులు పట్టుబడకముందే పాక్‌తో ఆటలా: ప్రియాంక చతుర్వేది ఫైర్



**న్యూఢిల్లీ-నవభూమి:** జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన తీవ్రవాద దాడిని మర్చిపోకముందే.. భారత మాజీ క్రికెటర్లు పాకిస్థాన్ లెజెండ్స్‌తో క్రికెట్ మ్యాచ్‌లో పాల్గొనడానికి అనుమతించడంపై రాజకీయ వర్గాల్లో, ప్రజల్లో తీవ్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ముఖ్యంగా శివసేన యూబీటీ పార్లమెంట్ సభ్యురాలు ప్రియాంక చతుర్వేది ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం, భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ)పై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత దాయాది దేశంతో ఎలాంటి సంబంధాలు ఉండవని కేంద్ర ప్రభుత్వం చెప్పిన విషయాన్ని %దీజజ×%కి గుర్తు చేశారు. అలాగే పహల్గాంలో దాడులకు పాల్పడ్డ ఉగ్రవాదులను పట్టుకోకముందే పాక్‌తో మ్యాచ్‌లు ఆడడం సరికాదని వ్యాఖ్యానించారు.

వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ టోర్నమెంట్‌లో భారత్-పాకిస్థాన్ దిగ్గజాల జట్లు తలపడనున్నాయి. ఈ మ్యాచ్‌లను అనుమతించడం 'నైతిక దివాలాకోరుతనం' అని ప్రియాంక చతుర్వేది అభివర్ణించారు. సోషల్ మీడియా వేదికగా ఓ పోస్టు పెడుతూ మరీ.. పహల్గాం ఉగ్రవాద దాడి జరిగి మూడు నెలలు గడిచినా.. ఆ దాడికి పాల్పడిన ఉగ్రవాదులను ఇప్పటికీ పట్టుకోలేకపోయారని ప్రభుత్వంపై ఫైర్ అయ్యారు. అలాగే ఈ దాడిలో 26 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారని.. ఆమె గుర్తు చేశారు. అయితే తమ వారిని కోల్పోయిన కుటుంబాలు శోక సంద్రంలో మునిగిపోయి ఉంటే బీసీసీఐ, ఐసీసీలు తమ డబ్బు గురించి ఆలోచించడం సరికాదన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కూడా పాకిస్థాన్‌తో క్రికెట్ మ్యాచ్‌లను తిరిగి ప్రారంభించడానికి భారత్.. తీవ్రంగా ఆరాట పడుతున్నట్లు కనిపిస్తోందని విమర్శించారు. ఈ నిర్ణయం వల్ల ఉగ్రదాడి బాధితుల కుటుంబాలకు ఎలాంటి సందేశం వెళ్తుందని ఆమె కేంద్రాన్ని, బీసీసీఐని నిలదీశారు. అలాగే మ్యాచ్‌లో పాల్గొనే ఆటగాళ్లకు సంబంధించిన పోస్టరను సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఎంపీ ప్రియాంక చతుర్వేది చేసిన ఈ పోస్టుకు పెద్ద ఎత్తున కామెంట్లు వస్తున్నాయి. అనేక మంది ఈమెకు మద్దతు తెలుపుతుండగా.. మరికొందరు మాత్రం తప్పుపడుతున్నారు.

గతంలో బీసీసీఐ పాకిస్థాన్‌తో ఎలాంటిటి ద్వైపాక్షిక క్రికెట్ సంబంధాలను కొనసాగించకూడదని స్పష్టమైన వైఖరి తీసుకుంది. ఉగ్రవాదంపై రాజీలేని పోరాటం పేరుతో ఈ నిర్ణయం తీసుకున్నప్పటికీ.. ఇప్పుడు లెజెండ్స్ మ్యాచ్‌లకు అనుమతి ఇవ్వడం ఆశ్చర్యం కలిగిస్తోంది. ఈ సంఘటనల మధ్య కేంద్ర క్రీడా శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవియా బహుళ-దేశీయ క్రీడా ఈవెంట్‌లకు తమకు ఎటువంటి అభ్యంతరం లేదని ఇటీవల ప్రకటించారు. అయినప్పటికీ.. ప్రస్తుత పరిస్థితుల్లో ఈ మ్యాచ్‌లను అనుమతించడం దేశ ప్రజల మనోభావాలను దెబ్బ తీస్తుందని, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారతదేశం తీసుకున్న కఠిన వైఖరిని నీరుగార్చినట్లు అవుతుందని విమర్శకులు వాదిస్తున్నారు. యువరాజ్ సింగ్ సారథ్యంలోని భారత లెజెండ్స్ జట్టు జూలై 20వ తేదీన పాకిస్థాన్ లెజెండ్స్‌తో తలపడనుంది. ఈ %ఔజూ% అనేది ఇంగ్లాండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు (%జుజదీ%) ఆమోదం పొందిన ఒక ప్రైవేట్ లీగ్. అయితే ఒక ప్రైవేట్ టోర్నమెంట్ అయినప్పటికీ.. ఇరు దేశాల మధ్య ఉన్న సున్నితమైన రాజకీయ, భద్రతా పరిస్థితుల దృష్ట్యా ఇలాంటి మ్యాచ్‌లను నివారించాలని చాలా మంది అభిప్రాయ పడుతున్నారు. ఈ వివాదం రానున్న రోజుల్లో మరింత ముదిరే అవకాశం ఉంది.

# 'నన్ను బాంబుతో చంపడానికి కుట్ర'

## బాబాయిపై కేంద్ర మంత్రి సంచలన ఆరోపణలు



**పట్నా-నవభూమి:** మరో రెండు మూడు నెలల్లో ఎన్నికలు జరగనుండగా బిహార్ రాజకీయాలు వేడెక్కాయి. కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ సంచలన ఆరోపణలు చేశారు. తనను బాంబు దాడిలో చంపడానికి కుట్ర పన్నారని, కుల రాజకీయాలు చేస్తున్నవారే ఈ కుట్రకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. తన బాబాయి పశుపతి పరాస్, ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్‌లపై విమర్శలు గుప్పించారు. ఈ బెదిరింపులకు తాను భయపడనని చిరాగ్ స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో %బూజీ(=ఎ%) సైబర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది.

త్వరలోనే బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికల జరగనున్న నేపథ్యంలో రాజకీయాలు వేడెక్కుతున్నాయి. అధికార, ప్రతిపక్ష కూటముల మధ్య మాటలు తూటాలు పేలుతున్నాయి. ఈ క్రమంలో కేంద్ర మంత్రి, లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్) అధినేత చిరాగ్ పాశ్వాన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తనను బాంబు దాడిలో చంపడానికి కుట్ర పన్నారని చిరాగ్ ఆరోపించారు. అయితే, ఇలాంటి కుట్రలతో తనను భయపెట్టలేరని పేర్కొన్నారు. శనివారం ముంగేర్ జిల్లాలో జరిగిన ర్యాలీ పాల్గొన్న చిరాగ్ పాశ్వాన్.. ఈ సందర్భంగా బాబాయి పశుపతి పరాస్, ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్‌లపై విమర్శలు గుప్పించారు. ఇటీవల చిరాగ్ పాశ్వాన్‌కు సోషల్ మీడియాలో బాంబు బెదిరింపుకు పాల్పడిన విషయం తెలిసిందే. 'బిహార్ ఫస్ట్, బిహారీ ఫస్ట్ అనే నినాదంతో జీర్ణించుకోలేపోతున్నారు... కుల రాజకీయం చేస్తూ రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించినవాళు ఇప్పుడు కొత్త కుట్రలు చేస్తున్నారు. ముందు రాజకీయంగా నన్ను మోసం చేశారు, ఇప్పుడు బాంబుతో బెదిరిస్తున్నారు. కానీ నేను షేర్ కా బేటా (పులి పిల్ల) నన్ను భయపెట్టలేరు" అని పాశ్వాన్ పరోక్షంగా ఆర్జేడీ నేతలపై విమర్శలు గుప్పించారు.

బాబాయి పశుపతి పరాస్‌పై విరుచుకుపడిన చిరాగ్ పాశ్వాన్.. పార్టీని చీల్చి తనను ఇంటి నుంచి వెళ్లగొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. అయినా తన ప్రయాణాన్ని అడ్డుకోలేకపోయారని, ఇప్పుడు బాంబులతో చంపడానికి కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. అంతేకాదు, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన ఆర్జేడీతో కలవబోతున్నారని జోస్యం చెప్పారు. బాబాయి, అబ్బాయి మధ్య నాలుగేళ్ల కింద మొదలైన విభేధాలు దేశ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. ఎల్జీపీ పశుపతి పరాస్ చీల్చి.. చిరాగ్‌ను అధ్యక్ష పదవి నుంచి తప్పించారు. పరాస్ తానే పార్టీ అధ్యక్షుడినని కూడా ప్రకటించుకున్నారు. సోషల్ మీడియాలో వచ్చిన బెదిరింపులను చిరాగ్ పాశ్వాన్ రాజకీయంగా వాడుకుంటున్నారని ప్రత్యర్థులు ఆరోపిస్తున్నా.. మాత్రం ఆర్జేడీ మద్దతుదారులే దీని వెనుక ఉన్నారని ప్రచారం చేస్తోంది. చిరాగ్ చేసిన వ్యాఖ్యలపై ఆ పార్టీ నేతలు స్పందిస్తూ.. ఇటీవల ఆయనకు సోషల్ మీడియాలో వచ్చిన బెదిరింపుల నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు చేసి ఉండొచ్చని అంటున్నాయి. ఆ పార్టీ అధికార ప్రతినిధి రాజేష్ భట్ ఇప్పటికే సైబర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇన్‌స్టాలో చిరాగ్‌ను బాంబుతో చంపేస్తామని బెదిరించినట్టు తెలిపారు. నవంబరు-డిసెంబరులో బిహార్ అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్నాయి. నితీశ్ సారథ్యంలోని ఎన్డీయే.. ఆర్జేడీ నాయకత్వంలోని ఇండియా కూటమి ఎన్నికల్లో తలపడనున్నాయి. ఇప్పటికే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బిహార్‌లో ఎన్నికల ర్యాలీ మొదలుపెట్టారు. మరోవైపు, అధికారం నిలబెట్టుకోడానికి నితీశ్ సైతం పలు పథకాలను ప్రకటిస్తూ ఓటర్లను ప్రసన్నం చేసుకునే ప్రయత్నాలు చేస్తున్నారు.

# విదేశీ విద్య మోజు తగ్గలే!..

## ఇతర దేశాల్లో చదువులపై మన దేశ విద్యార్థుల దృష్టి



**న్యూఢిల్లీ-నవభూమి:** ఒక పక్క అగ్ర రాజ్యం అధ్యక్షుడు ట్రంప్ తమ దేశంలో విద్యనభ్యసిస్తున్న విదేశీ విద్యార్థులపై ఆంక్షలు పెడుతూ, వారిని దేశం నుంచి వెళ్లగొడతామని నిత్యం బెదిరిస్తూ భయభ్రాంతులకు గురిచేస్తుండటంతో ఆ దేశంలో చదవాలంటేనే విద్యార్థుల్లో భయం పట్టుకుంది. ఇటీవలి కాలంలో ఆ దేశ విద్యాసంస్థల్లో అడ్మిషన్ల సంఖ్య గణనీయంగా తగ్గినట్టు లెక్కలు చెబుతున్నాయి. అయితే ఇదంతా తాత్కాలికమేనని, భారతీయ విద్యార్థులకు విదేశీ చదువుపై మోజు ఎంత మాత్రం తగ్గదని, పైగా మరో ఐదేళ్ల నాటికి ప్రస్తుతం చేస్తున్న దానికన్నా రెట్టింపు వ్యయం విదేశీ విద్యపై చేస్తారని ఒక నివేదిక వెల్లడించింది.

భారతీయ కుటుంబాలు తమ పిల్లల విదేశీ విద్య కోసం 2030 నాటికి 91 బిలియన్ డాలర్లు (రూ.7.55 లక్షల కోట్లు) ఖర్చు చేయనున్నారు. 2024లో ఈ ఖర్చు 44 బిలియన్ డాలర్లు (రూ.3.65 లక్షల కోట్లు) మాత్రమే ఉందని గ్లోబల్ పేమెంట్స్ సంస్థ వైజ్ అండ్ రెడ్‌సీర్ స్ట్రాటజీ కన్సల్టెంట్ సంస్థ వెల్లడించింది. అంటే ఆరేండ్లలో వ్యయం రెట్టింపు కానుంది. ఆ సంస్థ శుక్రవారం విడుదల చేసిన నివేదిక ప్రకారం%ౌ% 2024లో విదేశీ విద్యపై చేసిన వ్యయంలో దాదాపు నాలుగోవంతు 11 బిలియన్ డాలర్లు (రూ.94.8 వేల కోట్లు)గా ఉంది.

**తాత్కాలికంగా తగ్గినా**

తాజా ఆర్‌బీఐ డాటా ప్రకారం సెంట్రల్ బ్యాంక్ లిబరలైజ్ స్కీమ్ (ఎల్ఆర్ఎస్) కింద విదేశీ విద్య కోసం భారతీయులు విదేశాలకు పంపిన డబ్బు ఏప్రిల్‌లో 21 శాతం తగ్గి 164 మిలియన్ డాలర్ల (రూ.1,408 కోట్లు)కు చేరుకుంది. వాస్తవానికి, 2025 మొదటి నాలుగు నెలల్లో విదేశీ అధ్యయనాల కోసం ఎల్ఆర్ఎస్ కింద ఖర్చు 21 శాతం తగ్గి 874 మిలియన్ డాలర్లకు చేరుకుంది. ఈ పథకం కింద అధ్యయనాల కోసం విదేశాలకు పంపిన డబ్బు సంవత్సరానికి తగ్గింది. ఎల్ఆర్ఎస్ కింద భారతీయులు ప్రతి ఆర్థిక సంవత్సరంలో 2,50,000 డాలర్ల (రూ.2.15 కోట్లు)ను విదేశాలకు పంపేందుకు ఆర్‌బీఐ అనుమతి ఇస్తుంది. అయితే ఇటీవలి కాలంలో అమెరికాలో నెలకొన్న అనిశ్చితి కారణంగా విదేశాలకు భారతీయులు పంపే డబ్బు తగ్గుతూ వస్తున్నది. అలాగే భారతీయ విద్యార్థులకు అగ్రరాజ్యం జారీ చేసే వీసాల సంఖ్య కూడా 2024 మొదటి తొమ్మిది నెలల్లో 38 శాతం తగ్గింది. అయితే ఇదంతా తాత్కాలికమేనని భావిస్తున్నారు.

**25 లక్షలకు చేరుకోనున్న విద్యార్థుల సంఖ్య**

వైజ్-రెడ్‌సీర్ అంచనా ప్రకారం 2030 నాటికి విదేశాలలో చదువుతున్న భారతీయ విద్యార్థుల సంఖ్య 25 లక్షలకు చేరుతుంది. గత దశాబ్ద కాలంతో పోలిస్తే ఆకర్షణీయ ఎడ్యుకేషన్ హబ్‌లుగా పేరొందిన అమెరికా, కెనడా, యూకే, ఆస్ట్రేలియాల్లో మన విద్యార్థుల సంఖ్య 11 శాతం పెరిగింది. మొత్తం అంతర్జాతీయ విద్యార్థుల సంఖ్యలో మన వారు మూడో వంతు ఉన్నారు. ఆకర్షణీయమైన హబ్‌లతో పాటు జర్మనీ, ఐర్లాండ్, యూఏఈ, సింగపూర్‌లు కూడా ఇప్పుడు విద్యార్థులను ఆకర్షిస్తున్నాయి. దేశమేదైనా విదేశాలకు వెళ్లేందుకు మనవారు చేసే వ్యయం మాత్రం రానున్న ఐదేండ్లలో రెట్టింపు అవుతుందని వైజ్-రెడ్‌సీర్ అంచనా వేసింది.

# భార్యా బాధితుడి ఆవేదన



**నాగ్‌పూర్-నవభూమి:** చట్టం ఇచ్చిన తీర్పును పాటించేందుకు.. ఓ వ్యక్తి చట్ట వ్యతిరేక పనులకు పాల్పడుతూ.. పోలీసులకు అడ్డంగా దొరికిపోయాడు. విడాకుల సందర్భంగా భార్యకు భరణం చెల్లించాలని కోర్టు తీర్పునివ్వడంతో.. ఆ భరణం డబ్బులు చెల్లించేందుకు ఓ భర్త దొంగగా మారిపోయాడు. ఈ క్రమంలోనే చైన్ స్నాచింగ్ చేస్తూ.. పోలీసులకు పట్టుబడ్డాడు. అసలు దొంగతనం ఎందుకు చేశావంటూ పోలీసులు ప్రశ్నించగా.. ఆ దొంగ చెప్పిన సమాధానం విని.. వాళ్లే అవాక్కయ్యారు. తనకు ఉద్యోగం లేదని, పని కూడా లేదని.. నెల నెలా భరణం డబ్బులు చెల్లించలేని స్థితిలో ఉన్నానంటూ తన గోడు వెళ్లబోసుకున్న ఆ దొంగ.. వాటి నుంచి బయటపడేందుకు ఇలా దొంగతనాలు చేస్తున్నానని చెప్పడం గమనార్హం. ప్రస్తుత సమాజంలో భార్యల వేధింపులు తట్టుకోలేక, వాటిని బయటికి చెప్పుకోలేక భర్తలు.. ఆ బాధలను మింగలేక, కక్కలేక చిత్రవధకు గురవుతున్న సంఘటనలు వెలుగుచూస్తున్న క్రమంలో ఇలాంటి ఘటన జరగడం.. సమాజం ఆలోచించేలా చేస్తోంది.

మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌కు చెందిన కన్నయ్య నారాయణ్ బౌరాషి అనే భార్యా బాధితుడి కథే ఇది. మన్కపూర్‌లోని గణపతి నగర్‌కు చెందిన 42 ఏళ్ల కన్నయ్య నారాయణ్‌కు భార్యతో గొడవల కారణంగా కోర్టు గతంలో విడాకులు మంజూరు చేసింది. అయితే నెలకు రూ.6 వేల భరణం భార్యకు చెల్లించాలని కన్నయ్యను కోర్టు ఆదేశించింది. అయితే నిరుద్యోగి అయిన కన్నయ్య.. భరణం చెల్లించేందుకు సంచలన నిర్ణయం తీసుకున్నాడు. గత కొన్ని నెలలుగా చైన్ స్నాచింగ్‌లు చేస్తూ.. డబ్బులు సంపాదించాడు.

**వృద్ధురాలి ఫిర్యాదుతో అరెస్ట్**

ఈ క్రమంలోనే కొన్ని రోజుల క్రితం మనీష్ నగర్ ప్రాంతంలో రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న 74 ఏళ్ల వృద్ధురాలు జయశ్రీ జయకుమార్ గాడే మెడలో ఉన్న బంగారు గొలుసును బైక్‌పై వచ్చిన ఒక దొంగ లాక్కెళ్లిపోయాడు. దీంతో బాధితురాలు బెల్తరోడి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. దీంతో రంగంలోకి దిగి దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. సీసీటీవీ ఫుటేజీల ఆధారంగా చైన్ స్నాచింగ్ చేసింది కన్నయ్య నారాయణ్ అని గుర్తించి అరెస్ట్ చేశారు.

**వృత్తిగా మారిన చైన్ స్నాచింగ్**

గత కొన్ని నెలలుగా ఇలాగే చైన్ స్నాచింగ్ చేసి డబ్బులు సంపాదించినట్లు విచారణలో వెల్లడైంది. ఇటీవలి కాలంలో 4 చైన్ స్నాచింగ్‌లకు పాల్పడినట్లు కన్నయ్య నారాయణ్ అంగీకరించాడు. దొంగిలించిన బంగారంలో కొంత భాగాన్ని గోధాని రోడ్డులోని శ్రీ సాయి జ్యువెలర్స్‌లో అమ్మినట్లు గుర్తించిన పోలీసులు.. దాని ఓనర్ అమర్‌దీప్ కృష్ణారావు నాఖతేను కూడా అరెస్ట్ చేశారు. బంగారం, నగదు స్వాధీనం

ఈ క్రమంలోనే నిందితుడు కన్నయ్య నారాయణ్ నుంచి రూ. 1.85 లక్షల విలువైన 10.94 గ్రాముల బంగారు ఆభరణాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నేరాలకు ఉపయోగించిన బైక్, అతడి సెల్‌ఫోన్‌ను కూడా సీజ్ చేసి.. కేసులు నమోదు చేశారు. ఇవేకాకుండా మరిన్ని కేసుల్లోనూ కన్నయ్య ప్రమేయం ఉన్నట్లు పోలీసుల విచారణలో తేలింది. భార్య పోరు పడలేక కన్నయ్య ఆమెను వదిలించుకున్నా.. విడాకుల బాధ మాత్రం అతడికి తగ్గలేదు. చట్టం ప్రకారం భరణం చెల్లించాలని కోర్టు ఆదేశించడంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో ఈ దొంగతనాలను ఆశ్రయించినట్లు చెప్పాడు. తనకు వచ్చిన కష్టాన్ని ఎవరికీ చెప్పలేకపోయాడు. ఒకవైపు ఉద్యోగం లేక.. మరోవైపు భరణం చెల్లించడం కోసం విధిలేని పరిస్థితుల్లో దొంగతనమే శరణ్యమని ఆ ఊబిలోకి దూకేశాడు. ఇక రోడ్లపై వెళ్లేవారి మెడలో ఉన్న గొలుసులు కొట్టేసి.. వాటిని ఎంతో కొంతకు అమ్మేసి.. వచ్చిన డబ్బును భార్యకు భరణం రూపంలో నెల నెలా చెల్లిస్తూ వచ్చాడు. అయితే చేసిన తప్పు ఎన్నడో ఒక రోజు బయటపడక తప్పదన్నట్లు.. చైన్ స్నాచింగ్ చేస్తుండగా.. పోలీసులకు చిక్కాడు. నేరం వెనుక ఆలోచించాల్సిన కారణం నేరం చేయడం తప్పే అయినా.. దానికి దారి తీసిన కారణాలు కూడా ఆలోచనలో పడేశాయి. భార్యతో విడాకులై.. ఏ పనీ లేక నిరుద్యోగిగా ఉన్న వ్యక్తి.. నెల నెలా భరణం ఎలా చెల్లిస్తాడు అనేది ఇప్పుడు అందర్నీ ఆలోచింపజేస్తోంది. ఒకవైపు భార్య లేక మానసిక ఒత్తిడిలో ఉన్న ఆ వ్యక్తి.. ఇంకోవైపు ఉద్యోగం లేక ఆర్థికంగా చితికిపోయి ఉంటే.. అలాంటి పరిస్థితుల్లో భార్యకు నెల నెలా భరణం ఇవ్వాలి అనడం ఎంతవరకు సమంజసం అనే వాదనలు వినిపిస్తున్నాయి. నేరం చేయడం తప్పే అయినా.. దానికి దారితీసిన కారణాలు కూడా ఇప్పుడు ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైంది.

# జోక్ నిజమైంది.. ఓ ప్రాణం పోయింది..

**గురుగావ్-నవభూమి:** జోక్ నిజమైంది. ఓ నిండు ప్రాణం బలైంది. భర్త కళ్ల ముందే భార్య ప్రాణాలు కోల్పోయింది. టెర్రస్ గోడ మీద నుంచి ఓ మహిళ పట్టుతప్పి కిందపడి చనిపోయింది. ఈ సంఘటన హర్యానాలో ఆలస్యంగా వెలుగుచూసింది. పోలీసులు తెలిపిన వివరాల్లోకి వెళితే.. ఒడిశాలోని గంజామ్ జిల్లాకు చెందిన పార్వతి, ధుర్యోదన రావ్ భార్యాభర్తలు. వీరికి రెండేళ్ల క్రితం పెళ్లయింది. ఇద్దరూ గురుగావ్ వచ్చి సెటిల్ అయ్యారు. అక్కడి డీఎల్ఎఫ్ ఫేజ్ 3లో నివాసం ఉంటున్నారు. ఇద్దరూ ఎంతో అన్యోన్యంగా కాపురం చేసుకునేవారు.

# దేశం విషయంలో రాజకీయ వైరాలు అడ్డుకారాదు: శశిథరూర్

**న్యూఢిల్లీ-నవభూమి:** పార్టీ ప్రయోజనాల కన్నా దేశం ముఖ్యమనేది తన వ్యక్తిగత అభిప్రాయమని, కొన్ని సార్లు దీన్ని నమ్మకద్రోహంగా భావిస్తుంటారని, అదే పెద్ద సమస్య అని కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ వ్యాఖ్యానించారు. ఏ ప్రజాస్వామ్యంలోనైనా రాజకీయాలు అంటే పోటీ కావడం దురదృష్టకరమని, కొన్ని సందర్భాల్లో క్రాస్-పార్టీ సహకారాన్ని అవిధేయతగా చూస్తుంటారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకత్వంతో ఇటీవల కాలంలో సంబంధాలపై కొచ్చిలో ఓ హైస్కూలు విద్యార్థి అడిగిన ప్రశ్నకు శశిథరూర్ సమాధానమిస్తూ, రాజకీయాలు అంటేనే పోటీ అని, తనలాంటి వాళ్లు తమ పార్టీలను గౌరవిస్తారని, అయితే జాతీయ భద్రత విషయానికి వచ్చేసరికి మనం ఇతర పార్టీలతో కలిసి పనిచేయాల్సిన అవసరం వస్తుందని, అలాంటి సందర్భాల్లో ఒక్కోసారి పార్టీలు దానిని అవిధేయతగా భావిస్తుంటాయని, అదే పెద్ద సమస్య అని నవ్వుతూ సమాధానమిచ్చారు. మన సాయుధ దళాలకు, మన ప్రభుత్వానికి మద్దతు ఇవ్వడం సరైనదేనని తాను నమ్మడం వల్ల అనేక మంది తనను విమర్శించారని, అయితే తన వైఖరి సరైనదేనని తాను నమ్మి నిలబడ్డానని చెప్పారు. జాతీయ భద్రతకు తాను ఎన్నడూ తొలి ప్రాధాన్యమిస్తానని, ఏ రాజకీయ పార్టీ అయినా దేశాన్ని మెరుగుపరచాలనే కోరుకుంటుందని అన్నారు. తనకు దేశమే మొదటి ప్రాధాన్యత అన్నారు. దేశాన్ని మెరుగుపరచడమే పార్టీల ఉద్దేశం కావాలన్నారు. సిద్ధాంతాల పరంగా పార్టీల మధ్య వైరుధ్యాలు ఉండొచ్చనీ, అయితే సురక్షితమైన భారత్‌కు అవన్నీ కట్టుబడి ఉండాలని పేర్కొన్నారు. 'దేశం చనిపోతే ఎవరు జీవిస్తారు' అని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ. దేశం ప్రమాదంలో ఉన్నప్పుడు రాజకీయ పార్టీలన్నీ ఐక్యంగా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. జాతీయ ఐక్యతకు రాజకీయాలు అడ్డుకారాదన్నారు.



## మొక్కలు ఆరోగ్యంగా ఇలా

మనం సాధారణంగా నర్సరీల నుంచి మొక్కలు తెచ్చుకుని కుండీల్లో నాటుకుంటూ ఉంటాం. మొదట బాగానే ఉన్నప్పటికీ క్రమంగా మొక్కలు వాడిపోవడం, ఎండిపోవడం చూస్తూ ఉంటాం. అలా జరగడానికి కారణాలతోపాటు మొక్కలను జాగ్రత్తగా ఎలా కాపాడుకోవాలో తెలుసుకుందాం...వర్షాకాలంలో మొక్కలకు ఎక్కువగా తెగుళ్లు, చీడలు పడుతూ ఉంటాయి. అందుకే తరచూ మొక్కలను గమనిస్తూ ఉండాలి. ఆకుల మీద రంధ్రాలు, గుడ్లు, కొమ్మలపై పురుగులు, గూళ్లు కనిపిస్తే ఆ భాగాలను వెంటనే కత్తిరించాలి. నీళ్లలో వేప నూనె లేదా బేకింగ్ సోడా కలిపి పిచికారీ చేయాలి. మొక్కలకు బాగా ఎండ తగిలేలా చూసుకోవాలి.మొక్క సరిగా ఎదగక పోయినా, ఆకులు వెంట వెంటనే పసుపు రంగులోకి మారిపోతున్నా తగిన పరిమాణంలో నైట్రోజన్ లభించడంలేదని అర్థం. వెంటనే మట్టిలో ఆవుపేడ, కాఫీ గింజలు, సేంద్రీయ ఎరువులు కలిపితే ప్రయోజనం ఉంటుంది. ఒక్కోసారి ఆకులు తెల్లగా మారుతుంటాయి. అలాంటప్పుడు కుండీలను ఎండలో పెడితే సమస్య తీరుతుంది.నీరు సరిపోకపోతే ఆకులు ఎండిపోయి పెళుసుగా మారతాయి. మొక్కల స్వభావాన్ని బట్టి రోజూ కుండీల్లో నీళ్లు పోస్తూ ఉండాలి.ఆకుల మధ్యలో ఉండే ఈనెలు పసుపు రంగులోకి మారితే మొక్కలకు మెగ్నీషియం, ఇతర పోషకాలు అందడంలేదని తెలుసుకోవాలి. అలాంటప్పుడు కుండీలో ఎప్సమ్ సాల్ట్ లేదా ఆలుగడ్డ పొట్టు, తేలికపాటి ఎరువులు కలిపితే సరిపోతుంది.



# వెళ్ళిపోయిన నిన్నటి వెన్నెల
# అందాల తార కాంచనమాల



బాగా పాతకాలం నాటి మాట. తొంభై సంవత్సరాల క్రితం తెలుగు వెండితెర మీద మెరిసిన నటి. పేరు కాంచనమాల. ఊరు తెనాలి. గుంటూరు జిల్లా. 1935 లో తొలి సినిమాలో నటించింది. ఆమె అందమూ, నవ్వూ, ముఖంలో భావాలను పలికించే తీరు అందర్నీ ఆకట్టుకున్నాయి. అప్పట్లో ఒక సినిమాకి ఆమె పారితోషకం పదివేల రూపాయలు. 1973-74 లో తీసిన షోలే సినిమాకి అమితాబ్ రెమ్యునరేషన్ లక్ష రూపాయలు మాత్రమే. కాంచనమాల సినిమాకి పదిపన్నెండు వేలు తీసుకుంటున్న సమయంలో బస్తా బియ్యం మూడు రూపాయలు.

మొదటి సినిమా శ్రీకృష్ణతులాభారం(1935), వీర అభిమన్యు (1937),విప్రనారాయణ (1937), మాలపిల్ల (1938)తో ఆమె తెలుగు సినీ పెద్దల్నీ, ప్రేక్షకుల్నీ వెర్రెత్తించింది. కాంచనమాలని కలలరాణి అని గ్లామర్ క్వీన్ అని కీర్తించారు. ఆమె అప్పటి హేమమాలిని. ఆనాటి శ్రీదేవి,ఆ కాలపు మాధురి దీక్షిత్. శ్రావ్యమైన గొంతుతో పాట పాడేది. కళ్ళ వెలుగుతో, వెన్నెల విరబూసే చిరునవ్వుతో జనాన్ని ఒక మైకంలో ముంచెత్తేది. కుర్రాళ్ళు
ఎవరికీ నిద్రపట్టకుండా చేసిన నిశాచరి కాంచనమాల. సౌందర్య పిశాచరి

1917 మార్చి5 న తెనాలి అయితానగర్ లో పుట్టిన కాంచనమాల తండ్రి దాసరినారాయణ దాసు. తల్లి మాణిక్యమ్మ.

1933 ప్రాంతంలో ఒక విశేషం జరిగింది. మహానుభావుడు చిలకమర్తి లక్ష్మీ నరసింహం పంతులు ఒక నాటక ప్రదర్శనకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఆ రోజుల్లో ఆడది వేదికలెక్కి నాటకం వేయడం ఒక దారుణమైన అపచారం. చిలకమర్తి 'సారంగధర' నాటకంలో చిత్రాంగి పాత్రకి ఒక స్త్రీ కావలెను అని ఆయన పత్రికాప్రకటన యిచ్చారు. నాటకాలకు హార్మోనిస్టు అయిన కాంచనమాల తండ్రి పదహారేళ్ళ కూతుర్ని తీసుకుని తెనాలి నుంచి రాజమండ్రి వెళ్ళారు. నాటకం చూడ్డానికి జనం విరగబడ్డారు. తెలుగు నాటక రంగం మీద స్త్రీ పాత్రని, ఒక స్త్రీయే వేయడం ఇదే మొదటిసారని చిలకమర్తి ప్రకటించారు. "ప్యారిస్ లో మాదిరిగా తెనాలి స్త్రీలకు స్వేచ్ఛ ఎక్కువ. అందుకే స్త్రీ పాత్రలో నటించడానికి తెనాలి నుంచి వచ్చి నటించింది"అన్నారాయన. తెనాలిని ఆంధ్రాప్యారిస్ అనడానికి యిదొక్కటే కారణం అని నాటి పెద్దలు చెబుతుంటారు. జాజితీగలాంటి కాంచనమాల చిత్రాంగిగా మిలమిల మెరిసింది. నాటకం జనాన్ని వూగించింది. ఆమె మద్రాస్ మెయిల్ ఎక్కడానికి అదే తొలి మెట్టు.

నటిగా పేరు తెచ్చుకుంటున్న రోజుల్లో ....

1938లో రెండు అద్భుతాలు జరిగాయి. కాంచనమాల వేశ్య పాత్రలో 'గృహలక్ష్మి' విడుదలైంది. దర్శకుడు హెచ్.ఎం.రెడ్డి .సహాయ దర్శకుడు బి.ఎన్.రెడ్డి. ప్రొడక్షన్ కంట్రోలర్ కేవీరెడ్డి. ఇక సూపర్ స్టార్ డమ్ కి ఒక్క అడుగు దూరంలోనే ఉంది కాంచనమాల. ఆ ఏడాది 1938 లోనే సెప్టెంబర్ 25 న సనాతన చాదస్తాల్ని తుత్తునియలు చేస్తూ 'మాలపిల్ల' బాంబులా పేలింది. ఈ సినిమాకి ఒకటి కాదు వంద ప్రత్యేకతలు వున్నాయి. గుడిపాటి వెంకట చలం రాసిన 'మాల పిల్లలు' అనే కథ ఈ చిత్రానికి ఆయువుపట్టు. గూడవల్లి రామబ్రహ్మం అనే తిరుగుబాటుదారుడు నా సినిమాపేరు 'మాలపిల్ల'అన్నాడు. మహావీరుల్ని యుద్ధరంగంలోకి దింపాడు. కథ,సంభాషణలు:గుడిపాటి వెంకట చలం.

స్క్రీన్ ప్లే,తాపీ ధర్మారావు నాయుడు. పాటలు: బసవరాజు అప్పారావు,తాపీ ధర్మారావు. సంగీతం: తెనాలికి చెందిన భీమవరపు నరసింహారావు. దర్శకత్వం: ది గ్రేట్ గూడవల్లి రామబ్రహ్మం. తెనాలికే చెందిన డాక్టర్ గోవిందరాజుల సుబ్బారావుకి ఇదే తొలి చిత్రం. ఒకేసారి పన్నెండు కేంద్రాల్లో విడుదలైంది ఈ సినిమా. అప్పట్లో అన్ని థియేటర్లలో విడుదల కావడం మాటలు కాదు. మాలపిల్ల తెలుగు జిల్లాల్లోనే కాకుండా దక్షిణాదిన అన్ని భాషా ప్రాంతాల్లోనూ సూపర్ హిట్టయ్యింది. కాంచనమాల స్టార్ హీరోయిన్ గా ఎస్టాబ్లిష్ అయింది. కథలో పల్లెటూరి అమ్మాయి అయిన మాలపిల్ల ఒక బ్రాహ్మణ యువకుణ్ణి పెళ్ళి చేసుకుని కలకత్తా పారిపోతుంది. అక్కడ సిటీ షోకులు నేర్చుకుంటుంది. స్లీవ్ లెస్






జాకెట్, భుజమ్మీదికి వాల్జడ, చెవులకి రింగులు, చేతిలో కాఫీ కప్పు, చురుకైన చూపు, వొంపు పెదవుల కెంపుతో జనం మతిపోగొట్టే గెటప్ లో కాంచనమాల కాంతులీనింది. ఆ ఆధునిక యువతి ఫోటో ముద్రించిన కేలండర్ చాలా ఇళ్ళ గోడల మీద ఉండేది. మాలపిల్ల గొప్ప సినిమాగా గూడవల్లికీ,కాంచనమాలకీ కీర్తిప్రతిష్టలు తెచ్చిపెట్టింది. ఆ ఏడాది 11 సినిమాలు విడుదల అయితే తొమ్మిది పౌరాణికాలు. కాంచనమాల నటించిన గృహలక్ష్మి,మాలపిల్ల సాంఘికాలు. ఈ రెండూ కనీ వినీ ఎరుగని విజయం సాధించాయి. ప్రేక్షకుల గుండెల్లో సౌందర్యరసాధిదేవతగా కాంచనమాలని ప్రతిష్టించాయి.

1939 లోనూ రెండు విజయాలు దక్కించుకుంది. వాహినీ వారి 'వందేమాతరం'(మంగళసూత్రం)25 వారాలు ఆడి రజతోత్సవం జరుపుకుంది. అందులో చిత్తూరు నాగయ్య సరసన కాంచనమాల గొప్పనటి అని నిరూపించుకుంది. 'మళ్ళీ పెళ్ళి 'తో అదే ఏడాదే మరో సూపర్ హిట్ సాధించింది. 1935లో ఒక సినిమా ఖర్చు 30 వేలు వుంటే, 1940 నాటికి అది రెండు లక్షలకు పెరిగింది.

1942 లో ఒక విశేషం జరిగింది. దక్షినాది చిత్రరంగాన్ని గుప్పెట్లో పెట్టుకోవాలని జెమినీ స్టూడియో వ్యవస్థాపకుడు ఎస్.ఎస్.వాసన్ పట్టుదలతో వున్నారు. దాని కోసం నటీనటులు,సాంకేతిక నిపుణులతో నాలుగైదు సంవత్సరాలకి అగ్రిమెంట్ చేసుకున్నారు. జీవిత భాగస్వామి గాలి వెంకయ్య అనారోగ్యంతో కలవరపడిన కాంచనమాల కొన్నేళ్ళ భరోసా కోసం ఒప్పందంపై సంతకం పెట్టింది. వరసగా నాలుగు సినిమాల్లో నటించడానికి ఆమెకి 25 వేలు అడ్వాన్స్ గా యిచ్చారు. సక్సెస్ తలకెక్కిన కాంచనమాల,షూటింగ్ లో టెక్నిషియన్లు, ఇతర నటీనటులపై విసుక్కోవడం,కోప్పడడం చేసేదని కొన్ని పత్రికలు రాశాయి. విషయం తెలిసిన వాసన్ కాంచనమాలని మందలించారు. అప్పుడు ఆమె వాసన్ ని కొట్టిందని పుకార్లు వున్నాయి. అలా 'బాల నాగమ్మ' సినిమా నిర్మాణం కొంతకాలం ఆగిపోయింది. ఆ కోపంతో వాసన్, లక్ష రూపాయల జరిమానా చెల్లించాలని ఆమెకి లీగల్ నోటిసులు పంపించారు. మనస్తాపం చెందిన కాంచనమాల వాసన్ తో రాజీపడి, బాలనాగమ్మ పూర్తి చేసింది. చిత్రం రికార్డులు తిరగరాసింది. వాసన్ కి కుప్పలుగా లాభాలు వచ్చిపడ్డాయి. గాలి వెంకయ్య ఆరోగ్యం క్షీణించడంతో ఆయన్ని తీసుకుని కాంచనమాల తెనాలి వెళ్ళింది. కొన్ని నెలల్లోనే ఆయన మరణించారు. ఈ విషాదం,సినిమా ఫీల్డ్ లో తనకి అన్యాయం జరిగిందనే బాధ ఆమెని కుంగదీశాయి. తెనాలిలో తన యింట్లో ఒంటరిగా మిగిలిపోయింది. తలుపులు వేసుకుని ఏకాంతంగా అయిదేళ్ళు విచారంగా వుండిపోయింది. ఆమెకి మతిస్థిమితం లేదని జనం అనుకున్నారు. మళ్ళీ సినిమాల్లో నటించాలని అనేకమంది వొత్తిడి చేశారు.తెనాలి సత్యనారాయణ టాకీస్ నిర్వాహకుడు శివలింగ ప్రసాద్ తో మద్రాస్ వెళ్ళింది. 'మా యిద్దరికీ పెళ్ళయింది' అని 1948 లో ఒక పత్రికకు యిచ్చిన ఇంటర్వ్యూ లో కాంచనమాల చెప్పింది. వీళ్ళు సినిమా తీద్దాం అనుకున్నారు. పాత గొడవలు మర్చిపోయి కలిసి పనిచేద్దాం అని వాసన్ అడిగినా ఆమె ఒప్పుకోలేదు. 1948 లో శివలింగప్రసాద్ ,నెల్లూరులో మైకా వ్యాపారం చేస్తున్న తెనాలికి చెందిన ధనవంతుడు గోగినేని వెంకట సుబ్బయ్యలు 'అనాథ బాల' అనే చిత్రం తలపెట్టారు. ఎల్.వి.ప్రసాద్ దర్శకుడు. ఆ సినిమా ఆగిపోయింది. తెనాలిలో అభిమానులు అడిగారని 1949 సెప్టెంబర్ 30 న తెనాలి స్వరాజ్ టాకీస్ లో 'సక్కుబాయి' నాటకంలో నటించింది. అదే ఆమె చివరిసారి కనిపించడం. ఇంట్లోనే ఒంటరిగా,దిగులుగా,మౌనంగా వుండిపోయింది. 1963 లో చిన్ననాటి స్నేహితురాలు,రాజ్యం పిక్చర్స్ అధినేత శ్రీధర్ రావు భార్య,నటి లక్ష్మీ రాజ్యం కోరికపై, 'నర్తనశాల' సినిమాలో ఒక చిన్న వేషం వేసింది. అంతే,ఆమె తెర జీవితం సమాప్తమయింది.

1975లో హైదరాబాద్ లో జరిగిన ప్రపంచ తెలుగు మహాసభల్లో కాంచనమాలకి అరుదైన గౌరవం దక్కింది. సినీతార జమున ఆమెని సత్కరించారు. 1977 లో గూడవల్లి రామబ్రహ్మం వర్ధంతి సభలో జైహింద్ స్టూడియో అధినేత మన సత్యం (ముసునూరి వెంకట సత్యనారాయణమూర్తి)కాంచనమాలను ఘనంగా సన్మానించారు.

కాంచనమాల సోదరి కుమార్తె రమా మంజుల,ఆమె భర్త ప్రసాద్ చివరిదాకా ఆమె మంచిచెడ్డలు చూశారు. 1981 లో మద్రాసులో కాంచనమాల మరణించారు. కాంచనమాలకి చదువులేదనీ, కోపిష్టి అనీ, గొడవలు పెట్టుకునేదనీ చెప్పిన పెద్దలే గానీ, మద్రాసు 'మగ' సినీ రంగం ఆ అందాలనటికి ఎలాంటి నరకం చూపిందో చెప్పినవాడు ఒక్కడూ లేడు.

కాంచనమాల జీవితం గురించి తెలుగులో మూడు పుస్తకాలు వచ్చాయి.

1. మెహబూబ్ నగర్ సినీ స్పెషలిస్టు, సీనియర్ జర్నలిస్టు హెచ్.రమేష్ బాబు పదేళ్ళ క్రితం మొదటిపుస్తకం తెచ్చారు.
2. తెనాలికి చెందిన సీనియర్ జర్నలిస్టు, నా మిత్రుడు బి.ఎల్.నారాయణ ఆమె గురించి విశేషాలతో, గుర్తుంచుకోదగిన విషయాలతో 2018 లో ఒక అందమైన పుస్తకం తెచ్చారు.
3. మనసు ఫౌండేషన్ కి చెందిన సినీ ప్రేమికుడు పారా అశోక్ కుమార్ అరుదైన ఫోటోలతో, 'తెలుగు సినిమా డ్రీమ్ గర్ల్ కాంచనమాల' అనే వంద పేజీల పుస్తకం ఈ మధ్యనే ప్రచురించారు.

తొలినాటి తెలుగు సినిమాకి తన అందంతో,అభినయంతో పరిమళం అద్దిన కాంచనమాల అనుపమానమైన ప్రేమాభిమానాలు పొందారు . భారత స్వాతంత్ర్యోద్యమ కాలం నాటి ఒక తరాన్ని ఆమె ప్రభావితం చేశారు. కొన్ని మరపురాని చిత్రాల్ని మనకి కానుకగా యిచ్చి వెళ్ళారు.

**పారా అశోక్ కుమార్ రాసిన ఆమె మోనోగ్రాఫ్ కవర్ పేజి**





# హైదరాబాద్‌కి షాన్ నిలోఫర్

ఇక్కడ పుట్టలేదు.. ఇక్కడ గిట్టనూ లేదు. అయినా ఆమె సంకల్పం ఇక్కడి మహిళలు ఎందరికో మాతృత్వాన్ని ప్రసాదించారు. ఎందరో శిశువులకు ప్రాణదానం చేశారామె. ఆ మహిళ ఎవరో కాదు ప్రిన్సెస్ నీలోఫర్. టర్కీలోని ఒటామన్ రాచకుటుంబంలో పుట్టారామె. హైదరాబాద్ చివరి నిజాం రెండో కోడలిగా భాగ్యనగరంలో అడుగుపెట్టారు. ఇస్తాంబుల్‌లో 1916 జనవరి 4న అదిలే సుల్తాన్, దామాద్ మొరాలిజాదా సలారుద్దీన్ దంపతులకు జన్మించారామె. నీలోఫర్ తల్లి తరపు కుటుంబం ఒటామన్ రాజ్యాన్ని పాలిస్తుండేది. మొదటి ప్రపంచయుద్ధం తర్వాత ఒటామన్ రాజ్యం పతనమైంది. దాంతో నీలోఫర్ కుటుంబం టర్కీని వదిలి ఫ్రాన్స్‌కు వలస వెళ్లిపోయింది.

చివరి నిజాం ఉస్మాన్ అలీఖాన్ రెండో కొడుకు మొజాంజాతో నీలోఫర్‌కు పెళ్లి జరిగింది. అలా పదహారో ఏట హైదరాబాద్‌కు వచ్చారామె. పెళ్లయిన చాలా ఏళ్ల వరకూ ఆమెకు సంతానం కలగలేదు. మెరుగైన చికిత్స కోసం యూరప్ కూడా వెళ్లారామె. అప్పటికి నిజాం రాజ్యంలో నిపుణులైన ఆధునిక వైద్యులెవరూ లేరు. ప్రసవాలు ఇళ్లలోనే జరిగేవి. ప్రసూతి మరణాలు, శిశు మరణాలు ఎక్కువగా ఉండేవి. ఈ పరిస్థితికి కలత చెందిన నీలోఫర్.. మాతాశిశు సంరక్షణ కోసం హైదరాబాద్‌లో అధునాతన వసతులతో ఓ ఆస్పత్రి నిర్మించాల్సిందిగా మామను కోరారు. కోడలి కోరికను మన్నించిన నిజాం రెడ్‌హిల్స్ ప్రాంతంలో 100 పడకలతో ఓ ఆస్పత్రిని నిర్మింపజేశారు. దానికి నీలోఫర్ పేరునే పెట్టారు. అప్పటి నుంచి ఇప్పటివరకు నగరంలో శిశు వైద్యానికి నీలోఫర్ ఆస్పత్రి కేరాఫ్ అడ్రసగా మారింది.

నిజాం రాజ్యంలో రాచకుటుంబానికి చెందిన మహిళలంతా సాధారణంగా అంతఃపురాలకే పరిమితమయ్యేవారు. ప్రిన్సెస్ నీలోఫర్ మాత్రం భిన్నం. ఆమె తరచుగా నగరమంతా కలియ తిరిగేవారు. ధార్మిక, సేవా కార్యక్రమాల్లో విరివిగా పాల్గొనేవారు. నగర వీధుల్లో నీలోఫర్ పర్యటిస్తున్నప్పుడు ప్రజలంతా ఆమె సౌందర్యాన్ని చూసి ముగ్ధులయ్యేవారట. అప్పట్లో ప్రపంచంలోనే తొలి పదిమంది అందగత్తెల్లో ఒకరిగా నీలోఫర్‌కు గుర్తింపు ఉండేదట. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో నర్సింగ్‌లో శిక్షణ తీసుకున్నారామె. నగరంలోని సహాయక శిబిరాల్లో వలంటీర్‌గా సేవలు అందించారు. ఆ తర్వాత భర్తతో పొరపొచ్చాలు రావడంతో విడాకులు తీసుకుని ఫ్రాన్స్‌కు వెళ్లిపోయారు. అక్కడ ఆమె బ్రిటిష్ మాజీ దౌత్యవేత్త ఎడ్వర్డ్ జూలియస్ పోప్‌ను 1963లో వివాహమాడారు. 1989లో అనారోగ్యంతో ప్యారిసలో నీలోఫర్

# నేచర్ లివర్



ఇల్లు ఓ కల. దాన్ని ఎంత చక్కగా అలంకరించుకుంటే, అంత అందమైన కలలా మారుతుంది. గృహాలంకరణ కోసం వైవిధ్యమైన వస్తువులు అందుబాటులోకి వస్తున్నాయి. వాటిలో చెప్పుకోవాల్సింది 'నేచర్ రివేర్' గురించి. లోహంతో రూపొందించే ఈ ఫ్రేమ్స్‌లో సీతాకోకచిలుకల నుంచి పూలరెమ్మల వరకు రకరకాల ఆకృతులను రూపొందిస్తున్నారు. వాటికి అనువైన రంగులద్ది, సహజమైన రూపాన్ని తీసుకొస్తారు.అడవులు, సముద్రాలు, నదీనదాలు, ఆకాశం ఎంత పెద్ద దృశ్యమైనా, ఈ చిన్నపాటి ఫ్రేమ్‌లో ఇమిడిపోవాల్సిందే. వేదాస్ ఎక్స్‌పోర్ట్స్ అందిస్తున్న ఈ ఫ్రేమ్స్‌ను చేయితిరిగిన కళాకారులు డిజైన్ చేస్తున్నారు. ఫ్రేమ్స్ మాత్రమే కాకుండా ప్రకృతిని పోలిన టేబుల్ టాప్స్, వాల్ హ్యాంగింగ్స్ లాంటివీ తయారు చేస్తున్నారు. రెండున్నర వేల నుంచి పదివేల వరకు ధర పలికే ఈ ఆకృతులుఆన్‌లైన్‌లో అందుబాటులో ఉన్నాయి.







## ఎస్‌బీఐకి వరల్డ్ బెస్ట్ కన్స్యూమర్ బ్యాంక్ అవార్డు

**న్యూఢిల్లీ-నవభూమి:** దేశీయ బ్యాంకింగ్ దిగ్గజం భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్‌బీఐ).. 2025 సంవత్సరానికి గాను గ్లోబల్ ఫైనాన్స్ మ్యాగజైన్ నుంచి ప్రపంచంలోనే అత్యుత్తమ కన్స్యూమర్ బ్యాంక్ అవార్డును గెలుచుకుంది. ప్రపంచవ్యాప్తంగా కార్పొరేట్ ఫైనాన్స్ ఎగ్జిక్యూటివ్స్, బ్యాంకర్స్, విశ్లేషకుల నుంచి సేకరించిన వివరాలను మదింపు చేయటంతో పాటు సమగ్ర పరిశోధన, విశ్లేషణ ఆధారంగా ఎస్‌బీఐని ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు గ్లోబల్ ఫైనాన్స్ వెల్లడించింది. కాగా బ్యాంక్ అభివృద్ధి వ్యూహానికి ఖాతాదారుల




అనుభూతి మూలస్తంభమని ఎస్‌బీఐ చైర్మన్ సీ. శ్రీనివాసులు శెట్టి ఈ సందర్భంగా అన్నారు. ఖాతాదారులకు మరింత చేరువయ్యేందుకు ఎప్పటికప్పుడు కొత్త చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన వివరించారు. ఈ అవార్డు ఖాతాదారుల సేవలకు తమను మరింత కట్టుబడి ఉండేలా చేస్తుందన్నారు. ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంక్ వార్షిక సమావేశాల సందర్భంగా ఈ ఏడాది అక్టోబరు 18న అమెరికాలోని వాషింగ్టన్‌లో జరిగే కార్యక్రమంలో ఎస్‌బీఐ చైర్మన్ శెట్టి ఈ అవార్డును అందుకోనున్నారు.

## స్టాక్ మార్కెట్‌లో పంప్ అండ్ డంప్ స్కామ్..భారీగా నష్టపోయిన ఇన్వెస్టర్లు



**ముంబై-నవభూమి:**స్టాక్ మార్కెట్‌లో ఇటీవల కాలంలో పెట్టుబడులు చేసే వారి సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ఇదే సమయంలో స్టాక్ మార్కెట్ మోసాలు కూడా వెలుగులోకి వస్తున్నాయి. ఈ క్రమంలోనే తాజాగా జరిగిన ఓ స్కాం గురించి ఇక్కడ చూద్దాం. ఇటీవల అమెరికాకు చెందిన ప్రముఖ గ్లోబల్ ఆల్గో ట్రేడింగ్ కంపెనీ జేన్ స్ట్రీట్ కేసు వార్తల్లో నిలిచింది. ఈ సంస్థ ఫ్యూచర్స్, ఆప్షన్స్ ముసుగులో వేల కోట్ల రూపాయలను పెట్టుబడిదారుల నుంచి మోసం చేసిందనే ఆరోపణలు వచ్చాయి. స్టాక్ మార్కెట్‌లో పంప్ అండ్ డంప్ అనే మోసపూరిత స్కాం ద్వారా పెద్ద ఇన్వెస్టర్లు, చిన్న ఇన్వెస్టర్ల కష్టార్జిత డబ్బును కూడా దోచుకుంది.

పంప్ అండ్ డంప్ అనేది స్టాక్ మార్కెట్‌లో చాలా కాలంగా కొనసాగుతున్న ఆర్థిక మోసం. ఈ స్కాంలో భాగంగా స్కామర్లు మొదట తక్కువ ధర కలిగిన స్టాక్‌లను (పెన్నీ స్టాక్స్) లేదా చిన్న కంపెనీల షేర్లను ఎంచుకుంటారు. ఈ షేర్లను భారీ మొత్తంలో కొనుగోలు చేసి, వాటి ధరను కృత్రిమంగా పెంచుతారు. ఆ తర్వాత, సోషల్ మీడియా వేదికలైన ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, టెలిగ్రామ్ లేదా వాట్సాప్ గ్రూపుల ద్వారా ఈ స్టాక్‌ల గురించి తప్పుడు ప్రచారం చేస్తారు.

ఈ ప్రచారం ద్వారా సామాన్య పెట్టుబడిదారులు ఆ స్టాక్‌లపై ఆసక్తి చూపి, పెట్టుబడి పెట్టడం ప్రారంభిస్తారు. ఆ తర్వాత స్టాక్ ధర విపరీతంగా పెరుగుతుంది. ధర గరిష్ట స్థాయికి చేరిన వెంటనే, స్కామర్లు ఆ షేర్లను విక్రయించి, లాభాలతో నిష్క్రమిస్తారు. దీంతో ఆ స్టాక్ ధర అకస్మాత్తుగా పడిపోతుంది. ఆ క్రమంలో ఆ స్టాక్ పై ఇన్వెస్ట్ చేసిన పెట్టుబడిదారులు వారి డబ్బును కోల్పోతారు.

ఉదాహరణకు ఒక కంపెనీ షేరు ధర రూ. 2గా ఉంటే, స్కామర్లు ఈ కంపెనీవి లక్షల షేర్లను కొనుగోలు చేస్తారు. ఆ తర్వాత వారు సోషల్ మీడియా, ఆన్‌లైన్ ఫోరమ్ లేదా స్టాక్ టిప్స్ పేరుతో గ్రూపుల ద్వారా ఈ స్టాక్ ధర గురించి హైప్ క్రియేట్ చేస్తారు. ఈ కంపెనీ షేర్లు త్వరలో రూ. 20కి చేరుకుంటాయని తప్పుడు సమాచారం ప్రచారం చేస్తారు.

ఈ ప్రచారం చూసిన పెట్టుబడిదారులు ఆ స్టాక్‌లో పెట్టుబడి పెట్టడం ప్రారంభిస్తారు. దీంతో షేరు ధర రూ. 5 నుండి రూ. 10 లేదా రూ. 20కి చేరుకుంటుంది. ఆ సమయంలో, స్కామర్లు తమ షేర్లను విక్రయించి, భారీ లాభాలతో నిష్క్రమిస్తారు. వారి విక్రయం కారణంగా స్టాక్ ధర తిరిగి రూ. 2కు పడిపోతుంది. ఫలితంగా, చిన్న పెట్టుబడిదారులు తమ కష్టార్జిత డబ్బును కోల్పోతారు.

ఈ మోసం నుంచి ఎలా రక్షించుకోవాలి

పరిశోధన చేయండి: ఏ స్టాక్‌లోనైనా పెట్టుబడి పెట్టే ముందు కంపెనీ ఆర్థిక పరిస్థితి, నిర్వహణ, మార్కెట్ స్థానాన్ని పరిశీలించండి.

సోషల్ మీడియా ప్రచారాన్ని నమ్మవద్దు: ఆన్‌లైన్‌లో వచ్చే స్టాక్ టిప్స్ లేదా గ్యారంటీ లాభాలు గురించి నమ్మవద్దు.

సెబీ రిజిస్టర్డ్ సలహాదారులను సంప్రదించండి: ఆర్థిక సలహాదారులు లేదా సెబీ ఆమోదిత బ్రోకర్ల సహాయం తీసుకోండి

వివిధ రంగాల్లో: అన్ని డబ్బులను ఒకే స్టాక్‌లో పెట్టకుండా, వివిధ రంగాలలో పెట్టుబడి పెట్టండి.

## యూపీఐ క్రెడిట్ లైన్ గురించి విన్నారా.. దీనికి ఎలా దరఖాస్తు చేసుకోవాలంటే..

**న్యూఢిల్లీ-నవభూమి:** యూపీఐ రాకతో చెల్లింపులు సులభతరం అయ్యాయి. అయితే, యూపీఐ క్రెడిట్ లైన్‌తో సులభంగా రుణం పొందే అవకాశం కూడా ఉంది. యూజర్లు తమ ఫోన్ పే, గూగుల్ పే, పేటీఎం యాప్‌ల నుంచి ఈ క్రెడిట్ లైన్ ద్వారా రుణాన్ని తీసుకోవచ్చు. అచ్చు బ్యాంక్ అకౌంట్ నుంచి డబ్బు తీసుకున్నట్టు ఉండే ఈ ఫీచర్ ప్రత్యేకతలు ఏంటో ఈ కథనంలో తెలుసుకుందాం

యూపీఐ క్రెడిట్ లైన్‌ను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లాంచ్ చేసింది. క్రెడిట్ కార్డులు, ఇతర సంప్రదాయక రుణాలు అందుబాటులో లేని వారి కోసం దీన్ని ప్రారంభించింది. యూపీఐ క్రెడిట్ లైన్ అంటే యూపీఐ యూజర్లకు బ్యాంకులు ఇచ్చే ప్రీ అప్రూవ్డ్ లోన్. అయితే, ఈ లోన్ మొత్తం ఒక్కసారిగా కాకుండా అవసరమైన మేరకు యూజర్లు వినియోగించుకునేలా ఈ సేవను అందుబాటులోకి తెచ్చారు. ఒక రకంగా చెప్పాలంటే ఇదీ క్రెడిట్ కార్డు లాంటిదే. కాకపోతే ఇందులో ప్లాస్టిక్ కార్డుల వంటివేవీ ఉండవు. యూజర్ల యూపీఐ ఐడీతో ఈ క్రెడిట్ లైన్ అకౌంట్ నేరుగా అనుసంధానం అయ్యి ఉంటుంది. ఫిన్‌టెక్ సంస్థలు అందించే బై నౌ, పే లేటర్ కంటే యూపీఐ క్రెడిట్ లైన్ భిన్నమైనదని నిపుణులు చెబుతున్నారు.ప్రస్తుతం హెడ్‌డీఎఫ్‌సీ, ఐసీఐసీఐ, యాక్సిస్ బ్యాంకు లాంటి కొన్ని సంస్థలే ఈ ఫీచర్‌ను ఎంపిక చేసిన యూజర్లకు అందుబాటులోకి తెచ్చాయి. ఈ ఫీచర్ కావాలనుకునేవారికి మంచి క్రెడిట్ స్కోరు అవసరం. ఇందుకు సంబంధించిన మరిన్ని వివరాల కోసం ఆయా బ్యాంక్‌ల యాప్‌లు లేదా యూపీఐ యాప్‌లో తెలుసుకోవచ్చు. ఈ క్రెడిట్ లైన్‌కు మీకు అర్హత ఉన్నట్టైతే లోన్ జారీ కోసం ఓ డిజిటల్ ఫార్మ్ నింపాల్సి ఉంటుంది. బ్యాంకు అమోదం పొందాక యూపీఐ క్రెడిట్ లైన్ ఇతర బ్యాంక్ అకౌంట్స్ లాగా యూపీఐ యాప్‌లో కనిపిస్తుంది. ఇందులోంచి అవసరమైన మేరకు డబ్బును వినియోగించుకోవచ్చు.ఇక ఈ అకౌంట్ నుంచి వాడుకున్న మొత్తానికే వడ్డీ చెల్లించాల్సి ఉంటుంది. రుణంపై విధించే వడ్డీ మాత్రం ఆయా బ్యాంకుల రీపేమెంట్ వ్యవధిని బట్టి ఉంటుంది. స్వల్ప వ్యవధిపై తీసుకునే రుణాలకు కొన్ని బ్యాంకులు ఎలాంటి వడ్డీ వసూలు చేయవని నిపుణులు చెబుతున్నారు. చిన్న పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న వారికి యూపీఐ క్రెడిట్ లైన్ అద్భుతంగా ఉపయోగపడుతుందని పరిశీలకులు అంచనా వేస్తున్నారు. యూపీఐ క్రెడిట్ లైన్ అంటే అత్యవసర సందర్భాల్లో అందుబాటులో ఉండే రుణమని వ్యాఖ్యానిస్తున్నారు.ఆర్‌బీఐ ఇటీవల జారీ చేసిన నూతన మార్గదర్శకాల ప్రకారం, ఇకపై ఎఫ్‌డీ, బంగారం, ప్రాపర్టీ, షేర్స్ బాండ్స్, కిసాన్ క్రెడిట్ కార్డు ఆధారిత లోన్ అకౌంట్‌లను యూజర్లు నేరుగా యూపీఐకి లింక్ చేసుకోవచ్చు. ఆ తరువాత ఈ అకౌంట్స్‌ను నగదు ఉపసంహరణ (రోజుకు రూ.10 వేలు వరకూ) నగదు బదిలీ, ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ కొనుగోళ్లకు వినియోగించుకోవచ్చు. ఆగస్టు 31 నుంచి యూజర్లు తమ రుణ అకౌంట్‌లను యూపీఐకి లింక్ చేయొచ్చు. అయితే, సంబంధిత బ్యాంకు కూడా ఇందుకు అంగీకరించాల్సి ఉంటుంది.

## పెట్టుబడి కొనసాగిస్తూనే డబ్బు పొందొచ్చు.. మ్యూచువల్ ఫండ్లపై లోన్ గురించి తెలుసా?



**న్యూఢిల్లీ-నవభూమి:** మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడులు పెట్టిన వారికి అత్యవసర పరిస్థితుల్లో డబ్బు అవసరమైతే, వాటిని అమ్మకుండానే లోన్ పొందే అవకాశం ఉంది. మ్యూచువల్ ఫండ్స్‌ను తనఖా పెట్టి రుణం తీసుకోవడం ద్వారా పెట్టుబడులను కొనసాగిస్తూనే డబ్బు పొందవచ్చు. వడ్డీ కూడా చాలా తక్కువగా ఉంటుంది. మరి ఈ రుణం ఎలా తీసుకోవాలి, దీని వల్ల ఉపయోగాలు ఏమిటి, తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏమిటి? అనే విషయాలను ఈ కథనం ద్వారా తెలుసుకుందాం.మ్యూచువల్ ఫండ్స్‌ను తనఖా పెట్టి రుణం తీసుకోవడాన్ని మ్యూచువల్ ఫండ్లపై లోన్ అంటారు. ఇది పెట్టుబడిదారులకు ఒక తెలివైన మార్గం. ఇది పెట్టుబడులను విక్రయించకుండానే తక్షణ ఆర్థిక అవసరాలను తీర్చడానికి ఒక స్మార్ట్ మార్గం, తద్వారా వృద్ధికి వాటి సామర్థ్యాన్ని కాపాడుతుంది.మ్యూచువల్ ఫండ్స్‌పై రుణం తీసుకోవడానికి బ్యాంకులు, ఫిన్‌టెక్ ప్లాట్‌ఫారమ్‌లు అందుబాటులో ఉన్నాయి. మీ దగ్గర ఉన్న మ్యూచువల్ ఫండ్స్‌ను ఏ సంస్థ తనఖాగా అంగీకరిస్తుందో తెలుసుకోవడం ముఖ్యం.రుణం కోసం అప్లై చేసేటప్పుడు మ్యూచువల్ ఫండ్ పెట్టుబడుల వివరాలు, ఫోలియో నంబర్లు, స్కీమ్ పేర్లు బ్యాంకుకు ఇవ్వాలి. రుణదాతకు తనఖా పెట్టిన యూనిట్లపై హక్కు కల్పిస్తూ ఒక ఒప్పందంపై సంతకం చేయాలి. దీనినే 'లీన్ అగ్రిమెంట్' అంటారు. రుణం చెల్లించడంలో విఫలమైతే, తనఖా పెట్టిన యూనిట్లను అమ్మే హక్కు బ్యాంకుకు ఉంటుంది. ఈ రుణం ఒక ఓవర్‌డ్రాఫ్ట్ సౌకర్యంలా పనిచేస్తుంది. క్రెడిట్‌గా పొందిన మొత్తంపై మాత్రమే వడ్డీ వసూలు చేస్తారు. మీరు ఎంత డబ్బు వాడుకుంటే దానిపైనే వడ్డీ చెల్లించాలి.ఈ రుణం ప్రధాన ప్రయోజనం ఏమిటంటే, పెట్టుబడులను అమ్మకుండానే డబ్బు పొందవచ్చు. మార్కెట్ పరిస్థితులు అనుకూలంగా లేనప్పుడు ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది. వ్యక్తిగత రుణాలు లేదా క్రెడిట్ కార్డుల కంటే దీనిపై వడ్డీ రేటు తక్కువగా ఉంటుంది. ఇది ఒక సురక్షితమైన రుణం కాబట్టి వడ్డీ రేట్లు తక్కువగా ఉంటాయి.రుణాన్ని తిరిగి చెల్లించే కాలవ్యవధి కొన్ని నెలల నుంచి కొన్ని సంవత్సరాల వరకు ఉంటుంది.పెట్టుబడిదారులు తమ మ్యూచువల్ ఫండ్స్‌పై డివిడెండ్లు లేదా వడ్డీని పొందవచ్చు.

అయితే ఈ రుణంతో కొన్ని నష్టాలు కూడా ఉన్నాయి. మార్కెట్ ఒడిదుడుకుల కారణంగా తనఖా పెట్టిన మ్యూచువల్ ఫండ్స్ విలువ తగ్గితే, మార్జిన్ కాల్ వచ్చే అవకాశం ఉంది. అప్పుడు పెట్టుబడిదారులు అదనంగా డబ్బు చెల్లించాల్సి ఉంటుంది లేదా కొంత రుణం తిరిగి చెల్లించాలి. తనఖా ఉన్నంత కాలం మ్యూచువల్ ఫండ్ యూనిట్లను అమ్మలేరు లేదా స్విచ్ చేయలేరు. ఒకవేళ రుణం చెల్లించడంలో విఫలమైతే, రుణదాత తనఖా పెట్టిన యూనిట్లను అమ్మేస్తాడు. మ్యూచువల్ ఫండ్స్‌పై తీసుకునే రుణాలపై సాధారణంగా 8 శాతం నుంచి 12 శాతం వరకు వడ్డీ ఉంటుంది. కొన్ని సంస్థలు రోలింగ్ ఓవర్‌డ్రాఫ్ట్ సౌకర్యాన్ని కూడా అందిస్తాయి.

## ఈ వారం 9 ఐపీఓలు.. ఇన్వెస్టర్లకు పండగే




**న్యూఢిల్లీ-నవభూమి:** స్టాక్ మార్కెట్లో ఈవారం ఏకంగా 9 కంపెనీలు ఐపీఓకు వస్తున్నాయి. మెయిన్ బోర్డ్ సహా, స్మాల్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ పబ్లిక్ ఇష్యూలు ఈవారం ఇన్వెస్టర్లకు అందుబాటులోకి రానున్నాయి. గత రెండేళ్లతో పోలిస్తే ఐపీఓల సంఖ్య ఈ ఏడాది గణనీయంగా పెరుగుతున్న క్రమంలో ఇన్వెస్టర్లు జాగ్రత్తగా నిర్ణయాలు తీసుకోవాలని మార్కెట్ నిపుణులు సూచిస్తున్నారు. గ్రే మార్కెట్ ప్రీమియం చూసి మోసపోకుండా, కంపెనీ పనితీరుపై దృష్టి సారించాలంటున్నారు. ఆర్థికంగా బలంగా ఉండి, వృద్ధికి అవకాశాలు ఉన్న రంగాలను పరిగణనలోకి తీసుకోవాలని సూచిస్తున్నారు. ఈవారం వచ్చే ఐపీఓల గురించి తెలుసుకుందాం.

మెయిన్‌బోర్డ్ ఐపీఓలు

ఇండిక్యూబ్ స్పేసెస్ ఐపీఓ : ఈ ఐపీఓ జూలై 23వ తేదీన ప్రారంభం అవుతుంది. రూ. 700 కోట్లు సమీకరించే లక్ష్యంతో వస్తోంది. రూ. 650 కోట్ల ఫ్రెష్ షేర్ల జారీ సహా రూ. 50 కోట్ల షేర్లు ఆఫర్ ఫర్ సేల్ ద్వారా విక్రయిస్తున్నారు. ఐపీఓ ప్రైస్ బ్యాండ్ ఒక్కో షేరుకు రూ. 225-237గా నిర్ణయించారు.జీఎన్‌జీ ఎలక్ట్రానిక్స్ ఐపీఓ: ఈ పబ్లిక్ ఇష్యూ సైతం జూలై 23వ తేదీన ఓపెన్ అవుతుంది. రూ. 460 కోట్లు సమీకరించే లక్ష్యంగా వస్తుండగా.. రూ. 400 కోట్లు విలువైన ఫ్రెష్ షేర్లు, రూ. 60 కోట్లు విలువైన షేర్లు ఆఫర్ ఫర్ సేల్ ద్వారా విక్రయిస్తున్నారు. ఒక్కో షేరుకు రూ. 225-237గా నిర్ణయించారు. ఈ సంస్థ ల్యాప్‌టాప్, డెస్క్‌టాప్ రీఫర్బిషర్‌గా ఉంది.

బ్రిగేడ్ హోటల్ వెంచర్స్ ఐపీఓ: ఈ పబ్లిక్ ఇష్యూ సబ్‌స్క్రిప్షన్ జూలై 24వ తేదీన అందుబాటులోకి వస్తుంది. రూ. 759.60 కోట్లు లక్ష్యంగా వస్తుండగా పూర్తిగా ఫ్రెష్ షేర్లు జారీ చేస్తున్నారు. షేరు ధరలు త్వరలోనే ప్రకటించనున్నారు.

శాంతి గోల్డ్ ఇంటర్నేషనల్ ఐపీఓ: ఈ ఐపీఓ జూలై 25వ తేదీన ప్రారంభమవుతోంది. 1,80,96,000 ఈక్విటీ షేర్లను ఫ్రెష్ ఇష్యూ ద్వారా జారీ చేస్తున్నారు. ప్రైస్ బ్యాండ్ త్వరలోనే ప్రకటించనుంది.

ఎస్ఎంఈ ఐపీఓలు

సవీ ఇన్‌ఫ్రా అండ్ లాజిస్టిక్స్ ఐపీఓ: ఈ ఐపీఓ జూలై 21వ తేదీన మొదలై జూలై 23తో ముగుస్తుంది. రూ. 69.98 కోట్లు సమీకరించే లక్ష్యంతో వస్తోంది. ఒక్కో షేరు ధర రూ. 114-120 గా నిర్ణయించారు. రియల్ ఎస్టేట్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రంగాల్లో సేవలందిస్తోంది.

స్వస్తిక కాస్టల్ ఐపీఓ: ఈ ఐపీఓ జూలై 21నే మొదలవుతోంది. రూ. 14.07 కోట్లు సమీకరించే లక్ష్యంతో వస్తుండగా షేరు ధర రూ. 54గా నిర్ణయించారు. అల్యూమినియం కాస్టింగ్ రంగంలో సేవలు అందిస్తుంది.

మోనార్క్ సర్వేయర్స్ అండ్ ఇంజనీరింగ్ కన్సల్టెంట్స్ ఐపీఓ: ఈ ఐపీఓ జూలై 22వ తేదీన ప్రారంభమవుతోంది. రూ. 93.75 కోట్లు సమీకరించే లక్ష్యంగా వస్తుండగా ప్రైస్ బ్యాండ్ ఒక్కో షేరుకు రూ. 237- 250గా నిర్ణయించారు. ఈ కంపెనీ టోపోగ్రాఫిక్ సర్వేలు, ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్, జియోటెక్నికల్ ఇన్వెస్టిగేషన్స్ సేవలు అందిస్తుంది.

టీఎస్‌సీ ఇండియా ఐపీఓ: జూలై 23వ తేదీన సబ్ స్క్రిప్షన్ మొదలవుతోంది. రూ. 25.89 కోట్లు సమీకరించనుంది. ప్రైస్ బ్యాండ్ రూ. 68-70గా నిర్ణయించారు. ట్రావెల్ మేనేజ్‌మెంట్ సేవలు, ప్రధానంగా %దీ2దీ%, కార్పొరేట్ సెక్టార్లకు ఎయిర్ టికెటింగ్ సర్వీసులు అందిస్తుంది.

పటేల్ కెమ్ స్పెషాలిటీస్ ఐపీఓ: ఈ పబ్లిక్ ఇష్యూ జూలై 25వ తేదీన మొదలై 29వ తేదీతో ముగుస్తుంది. రూ. 58.80 కోట్లు సమీకరించనుంది. ధరల శ్రేణి రూ. 82-84గా నిర్ణయించారు. ఈ కంపెనీ ఫార్మాస్యూటికల్ ఎక్సిపియెంట్స్, స్పెషాలిటీ కెమికల్స్ తయారీ, ఎగుమతి సర్వీసులు అందిస్తోంది.

మరోవైపు.. ఆంథెమ్ బయో సైన్సెస్ పబ్లిక్ ఇష్యూ, స్పన్ వెబ్ నాన్ వోవెన్ ఐపీఓ షేర్లు జూలై 21వ తేదీన సోమవారం, మోనికా అల్కోబెవ్ షేర్లు జూలై 23వ తేదీన బుధవారం స్టాక్ మార్కెట్లో లిస్టింగ్ కానున్నాయి.

## పొదుపు, మదుపు గురించి వారెన్ బఫెట్ చెప్పిన ఆర్థిక సూత్రాలివే..



డబ్బు సంపాదించడం ఒకెత్తయితే.. దాన్ని తెలివిగా ఖర్చు చేయడం మరో ఎత్తు. ప్రస్తుత యువతలో చాలామందికి ఆర్థిక క్రమశిక్షణ కొరవడుతోందని పెద్దలు తరచూ చెబుతుంటారు. లక్షల్లో జీతం వస్తోంది కదా అని ఖరీదైన కార్లు, బైకులు కొనేస్తుంటారు. సోషల్ మీడియాలో తమ ఆడంబరాల్ని ప్రదర్శిస్తుంటారు. వచ్చే జీతంతో సంబంధం లేకుండా క్రెడిట్ కార్డుతో ఇష్టానుసారం ఖర్చు చేసేస్తుంటారు. అలాంటి వారికి ప్రపంచ దిగ్గజ పెట్టుబడిదారుడు.. వారెన్ బఫెట్ మాటలు కచ్చితంగా కనువిప్పు కలిగిస్తాయని చెప్పొచ్చు. పొదుపు, పెట్టుబడులపై ఆయన చెప్పిన సూత్రాలు ఆచరణీయం. డబ్బు ఎక్కడ వృథా చేయకూడదో తెలిసిన వాడే దాన్ని కాపాడగలడని ఆయన బలంగా నమ్ముతారు. మరి, డబ్బు ఖర్చు గురించి, అలాగే ఆయన చెప్పిన 5 మదుపు సూత్రాలేంటో ఒకసారి చూద్దాం.

**బఫెట్ చెప్పిన ఆ 5 కీలక సూత్రాలివే..**

**అవసరానికే ఇల్లు.. షోఆఫ్ వద్దు..**

ప్రతిఒక్కరికీ సొంతిల్లు ఒక ఎమోషన్. సొంతింట్లో నివసించడంలో ఉండే సంతృప్తే వేరు. డబ్బులున్నాయి కదా అని 2 %దీఎఖ% కొనుగోలు చేయాల్సినచోట 4 బీహెచ్‌కే తీసుకోవడం అర్థం లేనిదంటారు బఫెట్. ఆయన స్వయంగా 1958లో కొనుగోలు చేసిన సాధారణ ఇంట్లోనే ఇప్పటికీ నివసిస్తున్నారు. మన అవసరానికి మించి ఇంటిని కొనుగోలు చేస్తే.. దానికి మెయింటెనెన్స్, ట్యాక్సులు, ఈఎంఐ ఇలా పెద్ద మొత్తంలో ఖర్చు తడిసి మోపెడవుతుంది. ఇల్లు మనం ఉండడానికే తప్ప.. షోఆఫ్ కోసం కాదనేది ఆయన సూచన. క్రెడిట్ కార్డు రెండువైపులా పదును కలిగిన కత్తి లాంటిది. దీన్ని ఎంత తెలివిగా వాడుకుంటే అంత మేలు. లేదంటే అప్పుల ఊబిలో కూరుకుపోవడానికి దారి తీస్తుందని వారెన్ బఫెట్ హెచ్చరిస్తారు. సౌలభ్యం కోసం క్రెడిట్ కార్డు వాడడం వరకు ఓకే గానీ, దాని ద్వారా అధికంగా ఖర్చు చేయడాన్ని అలవాటుగా మార్చుకోవద్దంటారు. ఒకవేళ మీరు కేవలం మినిమమ్ బ్యాలెన్స్ మాత్రమే చెల్లిస్తూ వెళ్తే వడ్డీల భారంతో అప్పుల ఊబిలో చిక్కుకుపోతారని, బయటకు రావడం చాలా కష్టమవుతుందని బఫెట్ స్పష్టం చేస్తారు.

**కారు- విలువ తగ్గే ఆస్తి..**

రయ్ రయ్మంటూ సొంత కారులో దూసుకెళ్లాలని చాలామందికి ఉంటుంది. జీతం పెరిగిందనో, స్థోమత ఉందనో.. వెంటనే కారు కొనుగోలు చేస్తుంటారు. చేతిలో తగిన మొత్తం లేకపోయినా కట్టడానికి సిద్ధమవుతుంటారు. చాలామంది చేసే పెద్ద తప్పు ఇదేనంటారు బఫెట్. షోరూమ్ నుంచి కారు బయటకు రాగానే దాని విలువ తగ్గిపోతుందని, కేవలం ఐదేళ్లలోనే దాని విలువ సుమారు 60 శాతం మేర పడిపోతుందని చెబుతారు. మన పెట్టుబడులు ఎప్పుడూ వాటి విలువ పెంచే వాటిలో ఉండాలే తప్ప.. తగ్గించే వాటిలో కాదంటారు. మరి బఫెట్ అసలు కారే వాడరా? అన్న ప్రశ్న వస్తుంది. ఆయన కారు వాడుతుంటారు. అయితే, 2014లో కొనుగోలు చేసిన క్యాడిలాక్ ఎక్స్‌టీఎస్‌ని వినియోగిస్తున్నారు. అదీ జనరల్ మోటార్ నుంచి డిస్కౌంట్ ధరకు కొనుగోలు చేయడం విశేషం.

**లాటరీ వద్దే వద్దు..**

లాటరీలో అంత గెలిచారు.. ఆన్‌లైన్‌లో జూదమాడి ఇంత గెలిచారని వినడానికి బానే ఉన్నా.. లక్ ఆధారంగా నడిచే ఇలాంటి వాటి జోలికి వెళ్లకపోవడమే మంచిదంటారు బఫెట్. జాక్‌పాట్ తగిలితే ఒక్క దెబ్బకు లక్షాధికారి అయిపోవచ్చని చాలా మంది భావిస్తుంటారు. వాస్తవానికి ఆ అదృష్టం దక్కేది కేవలం 10 లక్షల మందిలో ఒక్కరికి మాత్రమేనన్నది ఎవరూ గమనించరని చెప్తారు. కొన్నిసార్లు జూదంలో డబ్బులు వచ్చినట్లు అనిపించినా ఒకసారి ఆ చట్రంలో ఇరుక్కుంటే పోగొట్టుకోవడం తప్ప వచ్చేది ఉండదనేది ఆయన మాట.

**తెలియని వాటిలో పెట్టుబడులు వద్దు!**

బంధువులు చెప్పారనో, స్నేహితుడు సూచించాడనో తెలియని పథకాల్లో పెట్టుబడులు పెడుతుంటారు కొందరు. ఆ పథకం గురించి సొంతంగా అధ్యయనం చేయరు. మీరు పెట్టుబడి చేస్తున్న పథకం అసలు మీకు అర్థమే కాకపోతే మీ డబ్బును రిస్క్‌లో పెడుతున్నట్లు అర్థం అంటారు బఫెట్. మరీ ముఖ్యంగా అధిక ప్రతిఫలం, ఎక్కువ లాభం వంటి పదాలు వినడానికి బాగానే ఉన్నా.. వాటిలో అంతే స్థాయిలో రిస్క్ దాగి ఉందనేది గమనించండి. కాబట్టి అలాంటి వాటి జోలికెళ్లొద్దంటారు బఫెట్.

## విద్యార్థులకు యాపిల్ కంపెనీ బంపర్ ఆఫర్



**ముంబై-నవభూమి:**యాపిల్ కంపెనీ విద్యార్థుల కోసం బంపర్ ఆఫర్ ప్రకటించింది. ఒక యాపిల్ ప్రాడెక్ట్ కొంటే మరో ప్రాడెక్ట్ ఫ్రీగా ఇస్తోంది. మీరు మ్యాక్ లేదా ఐపాడ్ కొంటే ప్రీమియమ్ యాక్సరీస్ ఎయిర్‌పోడ్స్, యాపిల్ పెన్సిల్, మ్యాజిక్ కీబోర్డ్, మ్యాజిక్ మౌస్ గెలుచుకునే అవకాశం ఉంది.ఈ ఆఫర్ స్టార్ట్ అయి చాలా రోజులు అయింది. జూన్ 17వ తేదీన ప్రారంభమైంది. సెప్టెంబర్ 30వ తేదీన ముగియనుంది. ఈ ఆఫర్ కేవలం ఇండియాలో మాత్రమే అందుబాటులో ఉంది. అది కూడా యాపిల్ అఫిషియల్ వెబ్‌సైట్లలో మాత్రమే ఆఫర్ ఉంటుంది. లేదా 000800 040 1966 కాల్ చేసి కావాల్సిన వస్తువుల్ని కొనుక్కోవచ్చు.

**ఏది కొంటే.. ఏది ఫ్రీ..**

మీరు గనుక మ్యాక్ బుక్ ఎయిర్, మ్యాక్ బుక్ ఎయిర్, ఐమ్యాక్ కొంటే గనుక మీరు ఎయిర్‌పాడ్స్, ఎయిర్‌పాడ్స్ ప్రో 2, మ్యాజిక్ మౌస్, ట్రాక్‌పాడ్, మ్యాజిక్ కీబోర్డులలో ఏదో ఒక దాన్ని తీసుకోవచ్చు. వీటి విలువ దాదాపు 20 వేల రూపాయలు ఉంటుంది. బిల్ చేసేటప్పుడే మీకు డిస్కౌంట్ రూపంలో వీటిలో ఏదో ఒక దాని ధర మైనస్ అవుతుంది. కూపన్ కోడ్ చెప్పాల్సిన అవసరం ఏమీ లేదు.

ఈ ఆఫర్‌కు ఎవరు అర్హులు..

యూనివర్శిటీలో లేదా కాలేజీలో చదువుతున్న విద్యార్థులై ఉండాలి. అది కూడా ఇండియాకు చెందిన వారై ఉండాలి. ఇప్పుడే కాలేజీలో అడ్మిషన్ తీసుకున్న వారైనా ఆఫర్ వర్తిస్తుంది.

కాలేజీలో చదువుతున్న విద్యార్థులు లేదా కాలేజీలో అడ్మిషన్ తీసుకున్న విద్యార్థుల తరపున వారి తల్లిదండ్రులు కొనాలి.

పబ్లిక్ లేదా ప్రైవేట్ యూనివర్శిటీ లేదా స్కూల్‌లో చదువు చెబుతున్న స్టాఫ్ లేదా టీచర్స్‌కు కూడా ఈ ఆఫర్ వర్తిస్తుంది.

యాపిల్ ఎడ్యుకేషన్ వెరిఫికేషన్ ప్రాసెస్‌లో స్టూడెంట్ ఐడీ ద్వారా వెరిఫికేషన్ చేయించాలి.

## మళ్లీ లక్ష దాటేసిన బంగారం ధర..

### ఈ రోజు బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే..



**ముంబై-నవభూమి:**బంగారం ధర మళ్లీ లక్ష రూపాయలను దాటేసింది. గత వారంలో 98 వేలకు దగ్గర్లో ఉన్న పది గ్రాముల బంగారం ప్రస్తుతం తిరిగి లక్ష రూపాయలను దాటేసింది. ఈ నేపథ్యంలో ఈ రోజు (జులై 20న) ఉదయం 6.30 గంటల సమయానికి 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. రూ. 1, 00, 040కి చేరింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. రూ. 91, 700కి చేరింది. ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాములకు రూ. 1, 00, 190కి చేరుకోగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ. 91, 850కి చేరుకుంది. ఇక హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1, 00, 040కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 91, 700కి చేరింది. వెండి ధరల్లో కూడా భారీగా పెరుగుదల నమోదైంది. ఈ క్రమంలో దేశంలోని ప్రధాన నగరాల్లో ఉన్న బంగారం, వెండి రేట్లను ఇప్పుడు తెలుసుకుందాం.

దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం రేట్లు (10 గ్రాములకు) (24 క్యారెట్, 22 క్యారెట్)

హైదరాబాద్‌లో రూ. 1, 00, 040, రూ. 91, 700
విజయవాడలో రూ. 1, 00, 040, రూ. 91, 700
ఢిల్లీలో రూ. 1, 00, 190, రూ. 91, 850
ముంబైలో రూ. 1, 00, 040, రూ. 91, 700
వడోదరలో రూ. 1, 00, 090, రూ. 91, 750
కోల్‌కతాలో రూ. 99, 390, రూ. 91, 110
చెన్నైలో రూ. 1, 00, 040, రూ. 91, 700
బెంగళూరులో రూ. 1, 00, 040, రూ. 91, 700
కేరళలో రూ. 1, 00, 040, రూ. 91, 700
పుణెలో రూ. 1, 00, 040, రూ. 91, 700

## ఐటీ రిటర్న్‌లు ఎవరికి ఏ ఫారం

**ముంబై-నవభూమి:**ఐటీ రిటర్న్‌ల ఫైలింగ్ సమయం దగ్గర పడుతోంది. అందరికీ ఒకే రిటర్న్ ఫారం వర్తించదు. ఆయా వ్యక్తుల ఆదాయాల్ని బట్టి ఇది మారుతుంది. దీనికి సంబంధించి ఆదాయ పన్ను (ఐటీ) శాఖ ఇప్పటికే స్పష్టత ఇచ్చింది. అయినా చాలా మందికి ఇప్పటికీ తమ ఆదాయానికి తగ్గట్టు తమ రిటర్న్‌ను ఏ ఫారమ్‌లో దాఖలు చేయాలనే దానిపై స్పష్టత లేదు.ఆదాయాన్ని బట్టి వ్యక్తిగత పన్ను చెల్లింపుదారులు ఫైల్ చేయాల్సిన ఐటీ రిటర్న్ ఫారాలు మారిపోతుంటాయి. గత ఆర్థిక సంవత్సరాని (2024-25)కి సంబంధించి (2025-26 అసెస్‌మెంట్ ఇయర్) ఎవరు ఏ ఐటీఆర్ దాఖలు చేయాలనే దానిపై ఐటీ శాఖ ఇప్పటికే స్పష్టత ఇచ్చింది. ఇందుకోసం వ్యక్తిగత పన్ను చెల్లింపుదారుల కోసం ఐటీఆర్-1, ఐటీఆర్-2, ఐటీఆర్-3, ఐటీఆర్-4 పేరుతో నాలుగు ఫారాలు విడుదల చేసింది. గత ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌లో ప్రకటించిన మార్పులకు అనుగుణంగా ఈ ఐటీఆర్ ఫారాల్లో అనేక మార్పులూ చోటు చేసుకున్నాయి. ఇప్పుడు ఎవరు ఏ ఐటీఆర్ ఫారం ఫైల్ చేయాలో తెలుసుకుందాం.ఆదాయం ఆదాయ పన్ను పరిమితి కంటే తక్కువగా ఉన్నా ఈ కింది వ్యక్తులు తప్పనిసరిగా రిటర్న్‌లు దాఖలు చేయాలి.విదేశీ పర్యటనల్లో ఖర్చులు రూ.2 లక్షలకు మించి ఖర్చు చేసే వ్యక్తులు

వార్షిక కరెంటు బిల్లు రూ.లక్ష మించిన వ్యక్తులు

కరెంట్ ఖాతాలో రూ.కోటికి మించి డిపాజిట్ ఉన్న వ్యక్తులు

విదేశాల్లో ఆస్తులు ఉన్న వ్యక్తులు

తన పేరు మీద విదేశీ బ్యాంకు ఖాతాలు ఉన్న వ్యక్తులు లేదా లేదా ఎవరి విదేశీ బ్యాంకు ఖాతాకైనా లబ్దిదారుగా ఉన్న వ్యక్తులు

సెక్షన్ 54, 54బీ, 54ఈసీ, 54ఎఫ్ కింద మూలధన లాభాలకు పన్ను మినహాయింపులు కోరే వ్యక్తులు

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
12 | హైదరాబాద్ | సోమవారం | 21 । జులై । 2025

## నేను దళితుడినని తెలిసిన తర్వాతే తెలుగులో సినిమా ఆఫర్లు తగ్గాయి : బాబు మోహన్



దిగ్గజ నటుడు, మాజీ మంత్రి బాబు మోహన్ సినీ పరిశ్రమలో తన అనుభవాలపై సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను దళితుడినని తెలిసిన తర్వాతే తనకు సినిమా అవకాశాలు గణనీయంగా తగ్గిపోయాయని ఆయన వెల్లడించారు. ఈ వ్యాఖ్యలు సినీ వర్గాల్లో, సామాజిక వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.దిగ్గజ నటుడు, మాజీ మంత్రి బాబు మోహన్ గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. నటుడిగా, హాస్య నటుడిగా, విలన్‌గా, సహాయ నటుడిగా ఇలా వందల సినిమాల్లో నటించి ప్రేక్షకుల మన్ననలు పొందాడు. ఈ తర్వాత రాజకీయల్లో ప్రవేశించి శాసనసభ సభ్యుడిగా, మంత్రిగా తనదైన ముద్ర వేశారు. అయితే ఇటీవల ఒక ఇంటర్వ్యూలో పాల్గోన్న బాబు మోహన్ సినీ పరిశ్రమలో కుల వివక్ష ఉందని సంచలన వ్యాఖ్యలు చేశాడు.నేను దళితుడినని చాలా మందికి తెలియదు. ఈ విషయం నేను కూడా ఎప్పుడు బయటపెట్టలేదు. కానీ ఎప్పుడైతే నేను రాజకీయల్లోకి ప్రవేశించిన తర్వాత నా కులం బయటపడిందో అప్పటినుంచి బాబు మోహన్ దళితుడా అంటూ కామెంట్లు వినిపించేవి. ఇదే కారణంతో నాకు వచ్చే సినిమా ఆఫర్లు తగ్గిపోయాయి. నన్ను దూరం పెట్టడం మొదలుపెట్టారు. సినీ పరిశ్రమలో ప్రతిభకు బదులు కులానికే ప్రాధాన్యత ఉంటుందని బాబు మోహన్ ఆవేదన వ్యక్తం చేశాడు.



## కబీర్ సింగ్‌ను గుర్తుచేస్తున్న సైయారా బాలీవుడ్ రొమాంటిక్ డ్రామా




**బా**లీవుడ్ రొమాంటిక్ డ్రామా 'సైయారా' బాక్సాఫీస్ వద్ద భారీ విజయం వైపునకు దూసుకెళ్లే సూచనలు కనిపిస్తున్నాయి. జూలై 18న రిలీజైన ఈ సినిమా, ఓపెనింగ్ రోజు పెద్దగా వసూళ్లు సాధించలేదు. అయితే మౌత్ టాక్ వల్ల వీకెండ్ అయిన శనివారం పుంజుకుంది. రెండో రోజు ఆక్యుపెన్సీ పెరిగింది. దీంతో మల్టీప్లెక్స్ లు ఫుల్ అవుకున్నాయి. తొలి రోజుతో పోలిస్తే, రెండో రోజు కలెక్షన్లు 15- 20 శాతం పెరిగిటన్లు తెలుస్తోంది. దీంతో శనివారం రోజే రూ.24 కోట్ల నెట్ వసూళ్లు చేసినట్లు ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఓపెనింగ్ డే కు రెండో రోజుకు స్పందన పెరిగిందనడానికి ఇదే ఉదాహరణ. దీంతో ఓవరాల్ గా సినిమాకు స్పందన పెరగడంతో థియేటర్ల సంఖ్య కూడా పెంచాలని డిమాండ్లు వినిపిస్తున్నాయి. బాలీవుడ్ తోపాటు నార్త్ లో యూపీ, బీహార్, హర్యానా, రాజస్థాన్ రాష్ట్రాల్లో అయిత ఓపెనింగ్ రోజు కూడా డీసెంట్ కలెక్షన్లు వచ్చాయి. వంరీ ముఖ్యంగా ఢిల్లీ, యూపీ సర్క్యూట్ లలో సైయారా కు విశేష ఆదరణ దక్కుతోంది. అక్కడ ఇది బ్లాక్ బస్టర్ సినిమాలు ఛావా, సికిందర్, హౌస్ ఫుల్ 3 చిత్రాలను దాటేసింది. దీంతో నార్త్ లో ఈ సినిమా నిలకడగా వసూళ్లు సాధిస్తుందని ట్రేడ్ వర్గాల అంచనా. అయితే ఇదంతా చూస్తుంటే గతంలో బాలీవుడ్ బ్లాక్ బస్టర్ కబీర్ సింగ్ ట్రెండ్ ను సైయారా ఫాలో అవుతున్నట్లు అనిపిస్తోంది. కబీర్ సింగ్ ఏ సర్టిఫికేట్ సినిమా కావడంతో కొన్ని పరిమితులతోనే రిలీజ్ అయ్యింది. ఆ తర్వాత హిట్ టాక్ తో మెల్లిగా పికప్ అయ్యింది. అలా కబీర్ సింగ్ భారీ విజయం దక్కించుకుంది. ఇప్పుడు సైయారా విషయంలోనూ ఇదే జరిగేలా కనిపిస్తుంది. ఓపెనింగ్ డే అంతంత మాత్రం ఉన్న కలెక్షన్లు, రెండో రోజు పెరిగాయి. ఇక మూడోరోజు ఆదివారం కావడంతో వసూళ్లు ఇంకా పెరిగే ఛాన్స్ ఉంది. పైగా కబీర్ సింగ్ ఏ సర్టిఫికెట్, కానీ సైయారా ముఖ్యంగా ఫ్యామిలీ ఆడియెన్స్ ను కూడా ఆకర్షిస్తుంది. ఒకవేళ బాక్సాఫీస్ వద్ద ఇదే జోరు కొనసాగితే సైయారా 2025లో బాలీవుడ్ లో సూపర్ హిట్ సినిమాల్లో ఒకటిగా నిలుస్తుందని ట్రేడ్ పండింతులు చెబుతున్న మాట!

## ఓవర్ నైట్ స్టార్‌డం..



**ఒ**కప్పుడు సినిమాలు హిట్ అయితే హీరోయిన్స్ కి సోషల్ మీడియాలో పాపులారిటీ దక్కేది. కానీ ఇప్పుడు సోషల్ మీడియాలో పాపులారిటీ దక్కించుకున్న తర్వాత హీరోయిన్స్ అవుతున్నారు. సినిమాలు హిట్ అయ్యి ఓవర్ నైట్‌లో స్టార్స్ అయిన హీరోలు, హీరోయిన్స్ చాలా తక్కువ మంది ఈమధ్య కనిపిస్తున్నారు. హీరోలు, హీరోయిన్స్ స్టార్‌డం దక్కించుకోవడంకు చాలా కష్టపడాల్సి వస్తుంది. కానీ తాజాగా అహన్ పాండే, అనీత్ పడా లు ఓవర్ నైట్‌లో స్టార్‌డం దక్కించుకున్నారు. వీరు నటించిన 'సయ్యారా' సినిమా గత శుక్రవారం విడుదల అయింది. ఒక్క శుక్రవారం వీరి జాతకాన్ని మార్చేసింది. మొన్న శుక్రవారం నుంచి వీరి గురించి జాతీయ స్థాయిలో చర్చ జరుగుతోంది. ఫ్యామిలీ హీరో అయిన అహాన్ పాండే నటుడిగా భలే ఎంట్రీ దక్కించుకున్నాడు. ఇకపై అతడు బాలీవుడ్‌లో మోస్ట్ వాంటెడ్ లవ్ ఫిల్మ్స్ యంగ్ హీరో కావడం ఖాయం. లవ్ సినిమాలు అంటే ఇక మీదట అహాన్ పాండే గుర్తుకు రావాల్సిందే. సినిమాలో అతడి లుక్‌తో పాటు, నటన కూడా బాగుంది. అందుకే అతడు ఓవర్ నైట్ స్టార్ అయ్యాడు. ఇక హీరోయిన్ అనీత్ పడా సైతం ఓవర్ నైట్ స్టార్ అయింది. ప్రస్తుతం హిందీ ప్రేక్షకులు మాత్రమే కాకుండా అన్ని భాషల సినీ ప్రేక్షకులు, ఫిల్మ్ మేకర్స్ అనీత్ గురించి మాట్లాడుకుంటున్నారు. దాంతో ఈమె ఓవర్ నైట్‌లో స్టార్‌డం దక్కించుకోవడం మాత్రమే కాకుండా కొత్త నేషనల్ క్రష్‌గానూ మారింది. 22 ఏళ్ల అనీత్ పడ్డా ఇండస్ట్రీలో సయ్యారా సినిమాతో అడుగు పెట్టిందని చాలా మంది అనుకుంటున్నారు. కానీ సయ్యారా కంటే ముందు అనీత్ పడ్డా సలాం వెంకీ సినిమాలో నటించింది. ఆ సినిమాలో పెద్దగా ఆకట్టుకోలేక పోయింది. అంతే కాకుండా బిగ్ గర్ల్స్ డోంట్ క్రై అనే వెబ్ సిరీస్‌లో నటించింది. అది కూడా అనీత్ కి నటిగా గుర్తింపు తెచ్చి పెట్టలేదు. దాంతో ఆఫర్లు పెద్దగా రాలేదు. లక్కీగా వచ్చిన సయ్యారా సినిమాలో ఆమె తనను తాను నిరూపించుకుంది. వచ్చిన అవకాశంను సద్వినియోగం చేసుకున్న అనీత్ పడ్డా ఇండస్ట్రీలో హీరోయిన్‌గా నిలదొక్కుకున్నట్లే అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. సయ్యారా సినిమా ప్రస్తుతం బాలీవుడ్ బాక్సాఫీస్‌ను షేక్ చేస్తూ వసూళ్లను రాబడుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. సయ్యారా విడుదలకు ముందు నుంచే పాజిటివ్ బజ్ ను క్రియేట్ చేసింది. ఈమధ్య కాలంలో ఏ కొత్త హీరో హీరోయిన్ సినిమాలు దక్కించుకోని భారీ ఓపెనింగ్స్‌ను దక్కించుకుంది. అంతే కాకుండా విడుదల తర్వాత వచ్చిన పాజిటివ్ రెస్పాన్స్‌తో మొదటి రోజు ఏకంగా 20 కోట్లకు పైగా వసూళ్లు సాధించినట్లు సమాచారం అందుతోంది. ఇప్పటికే సినిమా రూ.50 కోట్ల వసూళ్లు పూర్తి చేసింది. వీకెండ్ పూర్తి అయ్యేప్పటికి ఈ వసూళ్ల నెంబర్ ఎంత వరకు చేరుతుందా అని అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. సినిమాకు వచ్చిన పాజిటివ్ రెస్పాన్స్ నేపథ్యంలో మొదటి వారం రోజుల్లో దాదాపుగా రూ.100 కోట్ల వసూళ్లు సాధించినా ఆశ్చర్యం లేదని అంటున్నారు. దాంతో అనీత్ పడ్డా బాలీవుడ్‌లోనే కాకుండా ఇతర భాషల సినిమాల్లోనూ వరుస ఆఫర్లను సొంతం చేసుకునే అవకాశాలు ఉన్నాయి. మరి అనీత్ పడ్డా ఈ క్రేజ్‌ను, స్టార్‌డంను ఎలా కాపాడుకుంటూ సినిమాలు చేస్తుందో చూడాలి.

## అందాల బేబమ్మ రొమాంటిక్ ఫోజ్



**'ఉ**ప్పెన' సినిమాతో చిన్న వయసులోనే హీరోయిన్‌గా తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ కృతి శెట్టి. హీరోయిన్‌గా మొదటి సినిమాతోనే సూపర్ హిట్ దక్కడంతో ఇండస్ట్రీలో ఈమె పేరు మారుమ్రోగింది. అంతకు ముందు బాల నటిగా చేసినా, కమర్షియల్ యాడ్స్‌లో చేసినా కూడా రాని గుర్తింపు ఉప్పెన సినిమాతో కృతి శెట్టి దక్కించుకుంది. ఆకట్టుకునే అందంతో పాటు, మంచి ఫిజిక్ కృతి శెట్టి సొంతం అంటూ చాలా మంది నెటిజన్స్ కామెంట్స్ చేస్తూ ఉండేవారు. మొదటి సినిమాలో పద్దతైన లంగా ఓనీ, చుడీదార్‌లో కనిపించిన కృతి శెట్టి ఆ తర్వాత కూడా అదే తరహా పాత్రలను దక్కించుకుంది. మెల్ల మెల్లగా స్కిన్ షో చేస్తూ అందాల ఆరబోత చేస్తూ వచ్చింది. కృతి శెట్టి ఇండస్ట్రీలో వరుసగా ఆఫర్లు దక్కించుకుంది. ఉప్పెన హిట్ కారణంగా కృతికి అర డజను సినిమాల్లో ఆఫర్లు దక్కాయి. మొదట్లో వరుసగా సినిమాలు హిట్ అయ్యాయి. కానీ తెలుగులో మాచర్ల నియోజకవర్గం నుంచి మొదలుకుని వరుసగా ఫ్లాప్స్ చవిచూస్తూ వచ్చింది. దాంతో కృతి శెట్టికి తెలుగులో ఆఫర్లు తగ్గాయి. ఆమెకు ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు ఉంది, అంతే కాకుండా ఆమెకు సోషల్ మీడియాలో తెలుగు వారి నుంచి మంచి ఫాలోయింగ్ ఉంది. కానీ అందాల బేబమ్మకు టాలీవుడ్ ఫిల్మ్ మేకర్స్ నుంచి ఆఫర్లు కనుమరుగు అయ్యాయి. కస్టడీ తర్వాత కృతి శెట్టి ఆఫర్లు తగ్గాయి. గత ఏడాది మనమే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమా కూడా బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్‌గా నిలిచింది. థియేటర్ లో స్నాక్స్ రేట్లపై తెలుగు హీరో గరం.. పట్టించుకుంటారా? టాలీవుడ్ లో ఆఫర్లు తక్కువ కావడంతో కృతి శెట్టి లక్కీగా తమిళ్, మలయాళ సినిమాల నుంచి ఆఫర్లు దక్కించుకుంటూ ఉంది. ఆ మధ్య వచ్చిన మలయాళ మూవీ ఏఆర్ఎం తో మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. ప్రస్తుతం ఈమె చేతిలో ఏకంగా మూడు తమిళ సినిమాలు ఉన్నాయి. వాటిల్లో ఖచ్చితంగా రెండు మంచి విజయాన్ని సొంతం చేసుకుంటాయి అనే విశ్వాసంను వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియాలో కృతి శెట్టి రెగ్యులర్‌గా అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. తాజాగా ఈమె షేర్ చేసిన రెడ్ టాప్, బ్లూ జీన్స్ ఔట్ ఫిట్ కృతి శెట్టి మరింతగా మెరిసేలా చేస్తుంది అనడంలో సందేహం లేదు. క్యూట్ బ్యూటీ కాస్త ఈ రొమాంటిక్ ఫోజ్‌లో చూపు తిప్పనివ్వడం లేదని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.


## నాన్న కూచీ సితార స్పెషల్ డే సితార



సితార ఘట్టమనేని పరిచయం అవసరం లేదు. భవిష్యత్‌లో టాలీవుడ్ ని ఏలే సత్తా ఉన్న నటవారసురాలు. ఘట్టమనేని మహేష్ బాబు- నమ్రత దంపతుల గారాలపట్టీ. సితార చిన్నప్పటి నుంచీ తల్లిదండ్రుల బాటలోనే కళలపై ఆసక్తిని కలిగి ఉంది. సితార అద్భుతమైన నృత్యం, అభినయానికి సంబంధించిన ప్రతి వీడియోను నమ్రత ఇంతకుముందు సోషల్ మీడియాల్లో షేర్ చేసారు. తన తండ్రితో కలిసి వాణిజ్య ప్రకటనల్లోను సితార నటించింది. ఘట్టమనేని నటవారసురాలు సితారకు సోషల్ మీడియాల్లో ఉన్న ఫాలోయింగ్ గురించి చెప్పాల్సిన పని లేదు. ఇక సితారను నాన్న కూచీ అంటే తప్పేమీ కాదు. తన తండ్రితో సితార అనుబంధం అలాంటిది. ఈరోజు (20 జూలై) సితార పుట్టినరోజు. నేటికి 12 ఏళ్లు. టీనేజీలో ఉన్న తన కుమార్తెకు సూపర్ స్టార్ మహేష్ బర్త్ డే విషెస్ చెబుతూ ఈ స్పెషల్ ఫోటోగ్రాఫ్ ని ఎక్స్ ఖాతాలో షేర్ చేసారు. %--%సితార ఒక టీనేజర్! పుట్టినరోజు శుభాకాంక్షలు.. ఎల్లప్పుడూ నా జీవితాన్ని లైట్నింగ్ చేస్తుంది. నిన్ను చాలా ప్రేమిస్తున్నాను అంటూ లవ్ హార్ట్ ఈమోజీలను మహేష్ షేర్ చేసారు. నమ్రత కూడా సోషల్ మీడియాల్లో కుమార్తె సితారకు బర్త్ డే విషెస్ తెలిపారు. సితార హైదరాబాద్ లోని ఒక కార్పొరెట్ స్కూల్ లో విద్యాభ్యాసం కొనసాగిస్తోంది. చిన్నప్పటి నుంచీ సితారకు నృత్యం, నటన అంటే మక్కువ ఉంది. కళలపై చాలా ఆసక్తిగా ఉంటుంది. తండ్రితో కలిసి మ్యాక్స్ వాణిజ్య ప్రకటనలో సితార క్యూట్ లుక్స్ ఎంతగానో ఆకట్టుకున్నాయి. అందువల్ల తను స్టార్ అవుతుందని అభిమానులు ఊహిస్తున్నారు. అయితే సితార భవిష్యత్ విషయంలో తల్లిదండ్రుల నుంచి ఎలాంటి ఒత్తిడి ఉండదు. నటి అవ్వాలనే నియమం కూడా ఏమీ లేదు. కొన్నిటికి కాలమే సమాధానం చెప్పాల్సి ఉంటుంది.

**సో**షల్ మీడియా యుగంలో నెటిజనుల అనైతిక ప్రవర్తన గురించి ఎంత చెప్పినా తక్కువే. అయినదానికి కానిదానికి ట్రోలింగ్ చేయడం రెగ్యులర్ వ్యాపకంగా మారింది. ఇక సెలబ్రిటీలకు ఇది తీవ్ర ఇబ్బందికర పరిణామంగా మారుతోంది. సోషల్ మీడియాల్లో దిగజారి కామెంట్లు చేసే అపరిపక్వ సమాజం, అందులో వ్యక్తుల గురించి ఏమని చెప్పాలి. విలువలకు తిలోదకాలిచ్చి తీవ్రమైన పదజాలంలో దూషించే లేదా ద్వేషించే మనుషులు సామాజిక మాధ్యమాల్లో పరిచయమవుతారు. కథానాయికలు లేదా నటీమణులను బూతు పదాలతో తిట్టే అలవాటు, సామాజిక మాధ్యమాల్లో చూస్తూనే ఉన్నాం. ఇలాంటి అనైతిక వ్యక్తులను నియంత్రించే వ్యవస్థ లేకపోవడం కూడా పెను సమస్య. ఇటీవలి కాలంలో అందాల

## శ్రీలీలనే ఎందుకు టార్గెట్ చేస్తున్నారు?



కథానాయిక, డ్యాన్సింగ్ క్వీన్ శ్రీలీలను విమర్శించే లేదా తీవ్ర పదజాలంతో దూషించే, అసభ్యకరంగా తిట్టే ఒక వర్గం రెడీగా ఉంటోంది. సదరు నటీమణి గురించి అగౌరవంగా, అవమాన కరంగా మాట్లాడే వ్యక్తులు సోషల్ మీడియాల్లో ఉన్నారు. వారు ఉపయోగించే భాష అత్యంత నీచమైనది. జూనియర్ సినిమాలోని కిరీటితో శ్రీలీల వైరల్ సాంగ నుండి స్క్రీన్‌షాట్‌లు, క్లిప్‌లను వైరల్ చేస్తూ పలువురు అసభ్యకర కామెంట్లను పోస్ట్ చేస్తున్నారు. శ్రీలీల డబ్బు కోసం అందాల్ని ఆరబోసేందుకు సిద్ధంగా ఉంటుందని ఒక నెటిజన్ కామెంట్ చేసాడు. చాలామంది అసభ్యకరమైన, అభ్యంతరకరమైన భాషను కూడా ఉపయోగించారు. నిజానికి ఐటమ్ పాటల్లో చాలా మంది అగ్ర నాయికలు అందాల్ని ఆరబోసారు. కత్రిన కైఫ్, సమంత, తమన్నా, త్రిష లాంటి అగ్ర నాయికలు అందాల ఆరబోతలో ఎక్కడా తగ్గలేదు. కానీ ఇప్పుడిలా శ్రీలీలను మాత్రమే టార్గెట్ చేయడం తగునా? అని అభిమానులు ప్రశ్నిస్తున్నారు.

## శుభ్‌మన్ గిల్‌కు ఇప్పుడు అసలైన 'టెస్ట్' మొదలైంది..!



**న్యూఢిల్లీ-నవభూమి:** ఇంగ్లండ్‌తో జరిగిన టెస్టు మ్యాచుల్లో శుభ్‌మాన్ గిల్ అద్భుతంగా బ్యాటింగ్ చేశాడని, యువ కెప్టెన్ తన సామర్థ్యాన్ని చూపించాడని ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్, టీమిండియా మాజీ హెడ్‌కోచ్ గ్రెగ్ చాపెల్ పేర్కొన్నారు. అయితే, మ్యాచుల టెస్ట్ సిరీస్‌లో భారత్ 1-2 తేడాతో వెనుకపడింది. ఇప్పుడు కెప్టెన్ గిల్‌కు అసలైన పరీక్ష మొదలైందని చాపెల్ అభిప్రాయం వ్యక్తం చేసింది. లార్డ్స్ వేదికగా జరిగిన మూడో టెస్టులో టీమిండియా 22 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. దాంతో సిరీస్‌లో 1-2 తేడాతో వెనుకపడింది. ఈ నెల 23 నుంచి మాంచెస్టర్‌లో జరిగే నాలుగో టెస్టు జరుగనున్నది.ఓ స్పోర్ట్స్ వెబ్‌సైట్‌కు రాసిన కాలమ్‌లో చాపెల్.. 'భారత జట్టు ఇప్పుడు ఇగ్లండ్‌తో చివరి రెండు టెస్టులకు సిద్ధమవుతున్నది. ఈ పరిస్థితుల్లో ఇప్పుడు అందరి దృష్టి 25 ఏళ్ల కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌పై ఉంది. ప్రతిభావంతుడైన యువ ఆటగాడిగా బ్యాటింగ్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచాడు. నాయకత్వ సామర్థ్యాన్ని సైతం చూపించాడు. కానీ, అతనికి నిజమైన పరీక్ష ఇప్పుడు మొదలవుతుంది. టెస్ట్ కెప్టెన్‌గా అతని దిశను నిర్ణయించే అవకాశం ఇదే'నని రాసుకొచ్చారు. గిల్ తన ప్రదర్శనతో జట్టుకు బెంచ్‌మార్క్‌ను సెట్ చేయాలని చాపెల్ ఆకాంక్షంచారు. 'గిల్ భారతదేశం ఎలాంటి జట్టుగా ఉండాలని కోరుకుంటున్నాడో చూపించాలి.కెప్టెన్ తన మాటల ద్వారానే కాకుండా తన ప్రదర్శన, స్పష్టమైన బెంచ్‌మార్క్‌తో జట్టులో స్వరాన్ని నిర్దేశిస్తాడు. దీని అర్థం జట్టును మైదానంలో క్రమశిక్షణతో ఉంచడం. భారతదేశం మళ్లీ పేలవమైన ఫీల్డింగ్ ఉన్న జట్టుగా చూడలేం. ఉత్తమ జట్లు మైదానంలో అద్భుతంగా ఉంటాయి. వారు సులభంగా పరుగులు ఇవ్వరు. వారు వచ్చిన అవకాశాలను వదులుకోరు' అని పేర్కొన్నారు. మ్యాచ్‌ను గెలిపించగలరని భావించే జట్టును ఎంపిక చేసుకునే విషయంలో దృఢంగా ఉండాలని చాపెల్ సూచించారు. సెలెక్టర్లు, గిల్ వారు ఎంపిక చేసే ఆటగాళ్లపై విశ్వాసం ఉంచాలని.. వారు అప్పుడే బాగా రాణించగలుగుతారన్నారు.

## నేటి భారత్-పాకిస్తాన్ మ్యాచ్ రద్దు..!



**న్యూఢిల్లీ-నవభూమి:** భారత్-పాకిస్తాన్ మధ్య ఆదివారం జరగాల్సిన వరల్డ్ చాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ మ్యాచ్ రద్దయ్యింది. భారత ఆటగాళ్లు తాము టోర్నీ నుంచి ఆడబోమని ప్రకటించిన నేపథ్యంలో నిర్వాహకులు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు వరల్డ్ చాంపియన్‌షిప్ మేనేజ్‌మెంట్ ఓ ప్రకటన విడుదల చేసింది. భారత బ్యాట్స్‌మన్ శిఖర్ ధవన్ ఇన్‌స్టాగ్రామ్‌లో పాక్‌తో మ్యాచ్‌పై ఆగ్రహం వ్యక్తం చేశాడు. మే 11న తాను తీసుకున్న స్టాండ్‌కు ఇప్పటికీ కట్టుబడి ఉన్నానని తెలిపాడు. నా దేశమే తనకు సర్వస్వమని.. తన దేశం కంటే ఏదీ గొప్పకాదు అని పేర్కొన్నాడు. అయితే, పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్-పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు మరింత పెరిగిన విషయం తెలిసిందే.

## దేశం కంటే ఏదీ ఎక్కువ కాదు.. పాక్‌తో మ్యాచ్ ఆడనని ఆ రోజే చెప్పా : శిఖర్ ధావన్



**న్యూఢిల్లీ-నవభూమి:** వరల్డ్ చాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ భారత్-పాకిస్తాన్ మధ్య ఆదివారం జరిగాల్సిన మ్యాచ్ రద్దయ్యింది. ఈ మ్యాచ్‌లో ఆడేందుకు టీమిండియా మాజీ ప్లేయర్స్ ఆసక్తి చూపకపో వడం, టోర్నీ నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించిన నేపథ్యంలో టోర్నీ నిర్వాహకులు ఈ నిర్ణయం తీసుకున్నారు. అయితే, పాక్‌తో మ్యాచ్ ఆడేది లేదని, తాను మే 11నే నిర్ణయం తీసుకున్నానని శిఖర్ ధావన్ సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. యువరాజ్ సింగ్ నేతృత్వంలోని టీమిండియాకు ఈ టోర్నీలో ఇదే తొలి మ్యాచ్.

Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: SHAIK SHAHANAZ, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com RNI No: TEL TEL: 82083